అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సోమవారం 6-03-2023

www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 64 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50



వివరాలు ఆటలులో..

భావోద్వేగ..బైబై!

ప్రజాస్వామ్య విలువలకు తూట్లు

దర్యాప్తు సంస్థల దుర్వినియోగం

- రాజకీయాలకు అస్త్రంలా గవర్నర్ వ్యవస్థ
- దేశం ప్రజాస్వామ్యం నుంచి నిరంకుశత్వం వైపు పయనం.. : ప్రధాని మోడీకి ప్రతిపక్షాల లేఖ



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువల్ని కాలరాస్తోందని ప్రతిపక్షాలు విమర్శించాయి. ఈ మేరకు ప్రధాని మోడీకి ప్రతిపక్షాలు లేఖ రాశాయి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (బీఆర్ఎస్), పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ(టీఎంసీ), ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్(ఆప్), బీహార్ మంత్రి తేజస్వి యాదవ్(ఆర్జేడీ), జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా (ఎన్సీ),కేంద్ర మాజీ మంత్రి శరద్ పవార్ (ఎన్సీపీ), మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే (శివసేన), ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ (ఎస్పీ)లు ప్రధాని మోడీకి సంయుక్తంగా లేఖ రాశారు.

కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. గవర్నర్ వ్యవస్థను రాజకీయాలకు వాడుకుంటున్నారని లేఖలో పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు..దేశం ప్రజాస్వామ్యం నుంచి నిరంకుశత్వం వైపు పయనిస్తోందనీ, ప్రతిపక్షాలపై ఇలాంటి చర్యలు నిరంకుశత్వమేనని విమర్శించారు. భారత్ ఇంకా ప్రజాస్వామ్య దేశమేనని నమ్ముతున్నామనీ, ప్రజాతీర్పును గౌరవించాలని ప్రతిపక్ష నేతలు లేఖలో పేర్కొన్నారు. "భారతదేశం ఇప్పటికీ ప్రజాస్వామ్య దేశమని మీరు అంగీకరిస్తారని మేం ఆశిస్తున్నాం. ప్రతిపక్ష నేతలపై కేంద్ర సంస్థల దుర్వినియోగం మనం ప్రజాస్వామ్యం నుంచి నిరంకుశ పాలనకు మారినట్లు సూచిస్తోంది. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను సీబీఐ ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా అక్రమాలకు సంబంధించి అరెస్టు చేసింది. సిసోడియాపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి, రాజకీయ కుట్రతో కూడినవి. అతని అరెస్ట్ దేశవ్యాప్తంగా ప్రజలను ఆగ్రహానికి గురి చేసింది. ఢిల్లీ పాఠశాల విద్యలో సంస్కరణలు తెచ్చిన సిసోడియా.. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. అతని అరెస్టు ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ కక్షకు ఉదాహరణగా పేర్కొనబడుతోంది. నిరంకుశ బీజేపీ పాలనలో భారతదేశ ప్రజాస్వామ్య విలువలు ముప్పుగా ఉన్నాయని ప్రపంచం భావిస్తోంది" అని పేర్కొన్నారు.

ప్రతిపక్ష నేతలపై కేంద్ర ఏజెన్సీలు దాడులు

"శారదా చిట్ ఫండ్ కుంభకోణంపై 2014, 2015లో కాంగ్రెస్ మాజీ సభ్యుడు, ప్రస్తుత అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మపై సీబీఐ, ఈడీ విచారణ జరిపాయి. ఆయన బీజేపీలో చేరిన తరువాత ...5లో

వలసకార్మికులపై దాడి అంటూ తప్పుడు ప్రచారం

తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిపై కేసు

వివరాలు 6లో..

ధరల మోత..

సబ్సిడీలో కోత

మోడీ సర్కారు బండ బాదుడు



సంపన్నులకు నజరానాలు ప్రకటిస్తూ.. సామాన్య,మధ్యతరగతి ప్రజల నడ్డిని మోడీ ప్రభుత్వం విరిచేస్తోంది. పెరగని ఆదాయాలకు తోడు ఉపాధి కరువై రోడ్డున పడుతున్న బడుగుల్ని ధరాభారాలతో పీల్చి పిండేస్తోంది..రష్యా నుంచి చౌకగా ముడి చమురు భారత్‌కు సరఫరా అవుతున్నా..చమురుధరల్ని తగ్గించటంలేదు. వంటగ్యాస్ ధరల్ని అమాంతంగా పెంచేసి ప్రజల జేబులు లూటీ చేస్తోందని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి.

- నాలుగేండ్లలో 56 శాతం పెరిగిన ధరలు
- సామాన్యులపై పెను భారం

న్యూఢిల్లీ : ఈశాన్యంలో మూడు రాష్ట్రాల ఎన్నికలు ముగియడమే ఆలస్యం.. మోడీ సర్కారు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను పెంచింది. గృహ అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్‌పై ఇటీవల రూ. 50 పెంచి దేశంలోని సామాన్యులపై భారం మోపిన విషయం తెలిసిందే. దీంతో ఈ సిలిండర్ ధరలు రూ. 1103కు చేరుకున్నాయి. గతంలోనూ మోడీ సర్కారు ఎల్పీజీ సిలిండర్ ధరలను అనేక సార్లు పెంచి సామాన్యుల నడ్డి విరిచింది. ముఖ్యంగా మోడీ సర్కారు కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ధరల మోత ఎక్కువైంది. గత నాలుగేండ్లలోనే గ్యాస్ సిలిండర్ ధరలు 56 శాతం పెరిగాయి.

గత నాలుగేండ్ల ధరలను చూసుకుంటే.. 2019, ఏప్రిల్ 1 నాటికి గృహ అవసరాలకు వినియోగించి ఎల్పీజీ సిలిండర్ (14.2కేజీలు) ధర రూ. 706.50గా ఉన్నది. అది 2020లో రూ. 744కు పెరిగింది. అలాగే, 2021లో రూ. 809, 2022లో రూ. 949.50కి పెంచింది మోడీ సర్కారు. ఆ తర్వాత ఈ నెల 1న కేంద్రం రూ. 50 పెంచడంతో గ్యాస్ ధరలు రూ. 1053 నుంచి రూ. 1103కు చేరుకు న్నాయి. నాలుగేండ్లలో మోడీ సర్కారు బాదుడుతో సిలిండర్ ధరలు రికార్డు స్థాయికి చేరాయి.



ఒకవైపు ధరలను పెంచిన మోడీ సర్కారు.. ఇంకోపక్క సబ్సిడీ పైనా కోతలు విధించి దేశంలోని సామాన్యుడిని ఊపిరిసల్పనీయకుండా చేసింది. గత కొన్నేండ్లలో గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ గణనీయంగా తగ్గిందని సాక్షాత్తు ప్రభుత్వ గణాంకాలే వెల్లడించాయి. సబ్సిడీపై గత నాలుగేండ్ల సమాచారం ప్రకారం.. 2018-19లో సబ్సిడీ రూ. 37,209 కోట్లుగా ఉన్నది. అది 2019-20లో రూ. 24,172 కోట్లకు తగ్గింది. అలాగే, 2020-21లో రూ. 11,896 కోట్లకు, 2021-22లో రూ. 1811 కోట్లకు సబ్సిడీ మొత్తం పడిపోయింది. ఎల్పీజీ సిలిండర్లపై ధరలను పెంచి.. సబ్సిడీని తగ్గించిన మోడీ సర్కారుపై దేశంలోని సామాన్య జనం ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను అదుపు చేయాలనీ, సబ్సిడీని పెంచాలని డిమాండ్ చేశారు. అయితే, ఎప్పటి లాగే మోడీ సర్కారు ఈ ధరల పెరుగుదలకు కారణం అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలను కారణంగా చూపెట్టడం గమనార్హం.దేశీల ఎల్పీజీ అమ్మకాలపై ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు భారీగా నష్టాలను చవి చూశాయని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నష్టాలను పూడ్చేందుకు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు రూ.22,000 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం ఇటీవల ఆమోదించడం గమనార్హం.

రష్యా నుంచి చౌకగా ఆయిల్..

అయినా భారత్‌లో తగ్గని చమురు ధరలు 5లో..



వంటగది బడ్జెట్ పై ప్రభావం

2014 నుంచి 2023 వరకు సిలిండర్‌పై పెరిగిన రూ.693



2014 తర్వాత ఇలా భారాలు (ఢిల్లీలో ధర)

- 1 మార్చి 2014 రూ 410.50
- 1 మార్చి 2015 రూ 610
- 1 మార్చి 2016 రూ 513.50
- మార్చి 1, 2017 రూ 735.50
- 1 మార్చి 2018 రూ 689
- మార్చి 1, 2019 రూ 701.50
- మార్చి 1, 2020 రూ 805.50
- 1 మార్చి 2021 రూ 819
- 1 మార్చి 2022 రూ 899
- 1 మార్చి 2023 రూ 1103

గ్యాస్ పంపిణీ సంస్థలు వంట గ్యాస్ ధరలను తాజాగా పెంచడానికి ముందు, (జులై 2022లో) దాని ధర రూ.1,053కి పెరిగింది. అయితే, ఈ సమయంలో ఎన్నికలు రావటంతో.. గ్యాస్ ధరలు కూడా తగ్గించింది. కానీ గణాంకాల ప్రకారం, దాని ధరలు చాలా తరచుగా పెరిగాయి. ప్రస్తుతం ఢిల్లీతో పాటు దేశంలోని ఇతర మహానగరాల్లో ఎల్పీజీ వంట, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలు వెయ్యికి పైనే ఉన్నాయి.

హక్కుల కోసం మహిళలు

ఉద్యమించాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

- పస్రా గుడిసెల కేంద్రం సందర్శన



మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మహిళలు తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గుడిసెవాసుల కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అనంతరం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం లాంటివారు కీలక పాత్ర పోషించారని అని అన్నారు. నాటి నుండి నేటి వరకు మహిళలు లేని పోరాటం లేదని అన్నారు. ప్రధానంగా మహిళలకు గృహ అవసరం ఉంటుందన్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. గూడు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో అనేక కేంద్రాల్లో ఇంటి స్థలాల కోసం మహిళలు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. పస్రాలో 40 రోజులుగా మహిళలు ఇంటి స్థలాల కోసం ఉద్యమించడం అభినందనీయమని కొనియాడారు. మహిళలు చేస్తున్న ఈ పోరాటాలను ప్రభుత్వం గుర్తించి సమస్య పరిష్కారం చూపాలని కోరారు. మహిళా సంఘం ...5లో

మహిళలు...తస్మాత్ జాగ్రత్త

మనుధర్మం పొంచిఉంది

తెలంగాణ సాహితి మహిళా ఫెస్ట్ 'అంతరంగ ఆవిష్కరణ'లో ఆనందాచారి



మాట్లాడుతున్న రచయిత్రి సూర్య ధనుంజయ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

స్త్రీ స్వేచ్ఛను హరిస్తూ, మరోసారి వారిని వంటింటి కుందేళ్లుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, ఇలాంటి వాటిపట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాహితి ప్రధాన కార్యదర్శి కే ఆనందాచారి హెచ్చరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాదని, మూల రాజ్యాంగం పేరుతో మనుధర్మ శాస్త్రం పేరుతో పరిపాలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. మహిళల్లో, సమాజంలో ...5లో

కేంద్రాన్ని ఎందుకు

నిలదీయరు?

తెలంగాణ ప్రయోజనాలు పట్టవా?

- రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై ఎందుకు మాట్లాడరు? : రాజ్ భవన్‌కు హరీశ్ రావు ప్రశ్నలు

వివరాలు 5లో..

అదానీ చేతిలో

గుజరాత్ పవర్

102శాతం అధిక ధరకు విద్యుత్ కొనుగోలు

- యూనిట్‌కు రూ.3.58 నుంచి రూ. 7.24కు పెరుగుదల
- గత ఒప్పందం స్థానంలో కొత్త డీల్ : అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి

వివరాలు 6లో..

ఆర్ఎస్ఎస్, బీజేపీతో

దేశసమైక్యతకు ముప్పు

అధికారం కోసమే మతచిచ్చును రెచ్చగొట్టే వ్యూహం

హిందూమతం పేరుతో బీజేపీ ఓటుబ్యాంకు రాజకీయాలు

జనచైతన్యయాత్రతో ప్రజలను చైతన్యపరుస్తాం : నవతెలంగాణతో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య



ఆర్ఎస్ఎస్, బీజేపీ అనుసరిస్తున్న హిందూత్వ సిద్ధాంతంతో దేశ సమైక్యతకు ముప్పు వాటిల్లుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య చెప్పారు. అధికారం కోసమే మత చిచ్చును రెచ్చగొట్టి రాజకీయంగా బలపడాలని భావిస్తున్నాయని విమర్శించారు. మెజార్టీగా ఉన్న హిందూమతం పేరుతో ఓటుబ్యాంకు రాజకీయాలు చేయడం దేశానికే ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. కుర్చీ కోసం తప్ప ఈ ప్రమాదాన్ని కాంగ్రెస్ గుర్తించక పోవడం దురదృష్ట కరమని అన్నారు. మతోన్మాద చర్యలు, ప్రయివేటీకరణ విధానాలు, అప్రజాస్వామిక పద్ధతులు, ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, దేశ సమైక్యతను కాపాడుకోవడం కోసమే యాత్ర చేపడుతున్నామని వివరించారు. కేంద్రం అనుసరించే విధానాలు, ప్రజలను మోసం చేస్తున్న పద్ధతులను గుట్టురట్టు చేస్తామన్నారు. ఈనెల 17 నుంచి వరంగల్‌లో ప్రారంభం కాబోతున్న జనచైతన్య యాత్ర నేపథ్యంలో నవతెలంగాణ ప్రతినిధి బొల్లె జగదీశ్వర్‌కు ఎస్ వీరయ్య ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు...

ములాఖాత్

గిరిజన, ఆదివాసీ ప్రాంతాల నుంచి మీ యాత్ర ప్రారంభమవుతున్నది. వాళ్లకు ఏం చెప్పదలుచుకున్నారు. మీ మాటలను వారు విశ్వసిస్తారా?



దేశ ప్రజల మధ్య సమైక్యతకు ఆర్ఎస్ ఎస్, బీజేపీ ముప్పుగా మారాయి. గిరిజనులంతా హిందువులేనని వారిమీద హిందూ మతాన్ని బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతున్నది. కానీ చరిత్ర చెప్తున్నదేంటీ?. గిరిజనులంటేనే వారికి ఏ మతం లేదు. ఆదివాసీలంటే ప్రకృతిని దైవంగా భావిస్తారు. దేశంలోని కులాలు, మతాలతో వారికి సంబంధం లేదు. హిందూ మతంతో మాకేంటి సంబంధమంటూ జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ స్వయంగా ప్రకటించారు. ఆదివాసీలు ఏనాటికి హిందువులు కాదంటున్నారు. కానీ బలవంతంగా హిందూమతంలో చేర్చుకోవాలని ఆర్ఎస్ఎస్ తీరు భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారత్‌లో చిచ్చురేపే ప్రయత్నం. ముస్లింలు, క్రైస్తవులు వంటి మైనార్టీలు మెజార్టీ మతానికి లొంగి ఉండాలని చెప్తున్నది. లేదంటే హిందూ మతంలో కలవాలంటున్నది. ఇది మతసామరస్యాన్ని విచ్ఛిన్నం చేసి అశాంతిని పెంచడమే. ఆదివాసీలకు భరోసా ఇవ్వడం మా బాధ్యత. వారు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. వారికి నచ్చిన సాంస్కృతిక విలువలను పాటించొచ్చు. ఎవరికీ లొంగి ఉండాల్సిన అవసరం లేదు. ఈ భరోసా సీపీఐ(ఎం) ఇస్తుంది. తరతరాలుగా వారు పోడు వ్యవసాయం చేసుకుంటున్నారు. పోడు భూములపై వారికి ప్రభుత్వం హక్కు కల్పించాలి ...6లో

ఎంజీఎంలో గుత్తేదారు దోపిడీ

రూ.81.60 లక్షల స్వాహా

- కార్మికులను లూటీ చేస్తున్న వైనం..
- సమగ్ర విచారణకు డిమాండ్

ఉత్తర తెలంగాణ జిల్లాలకు పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎం ఆస్పత్రిలో దినసరి వేతన కార్మికులను నిలువునా దోచుకోవడం నిత్యకృత్యంగా మారింది. ఆస్పత్రిలో సుమారు 769మంది కార్మికులకు నెలకు రూ.1.20 కోట్లను వేతనాలుగా గుత్తేదారుకు చెల్లిస్తున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం సుమారు 350 మంది మాత్రమే పనిచేస్తున్నారు. మిగతా 410 మంది ఎవరు..? కాగితాలపైనే చూపించి వేతనాలను స్వాహా చేస్తున్నారా అనేది ప్రశ్నగా మారింది. ఇలా గుత్తేదారు నెలకు రూ.81.60 లక్షలు స్వాహా చేస్తున్నట్టు తెలుస్తోంది.

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఎంజీఎం ఆస్పత్రిలో అక్రమాలు అన్ని ఇన్నీ కావు. ఎవరికి వారు దండుకుంటున్నారు. 350 మంది కార్మికుల వేతనాల నుంచి ప్రతినెల కోత పెడుతున్నారు. వీటితో పాటు రూ.12.60 లక్షలు బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్, చీపుర్లు, డస్ట్‌బిన్లు కొనుగోలు చేస్తున్నట్టు సమాచారం. అంటే ఇలా ఎంత పెద్ద కుంభకోణమో అర్థం చేసుకోవచ్చు. ఇంత జరుగుతున్నా కార్మికులు నోరెత్తకుండా ఉండడానికి సూపర్‌వైజర్లను ఏర్పాటు చేశారు. వీరంతా కార్మికులు ప్రశ్నించకుండా వారిని ఎప్పటికప్పుడు పకడ్బందీగా అడ్డుకుంటుంటారు. అంతేకాదు, సూపర్‌వైజర్లే ఆసుపత్రిలో గుత్తేదారుకు బ్రోకర్లుగా వ్యవహరిస్తున్నారు. ఎవరిని తీసుకోవాలన్నా ఈ సూపర్‌వైజర్ ఆజ్ఞ మేరకే జరుగుతున్నట్టు తెలుస్తుంది. పలువురు కార్మికులు డాక్టర్ల ఇండ్లలో ...5లో



నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ఆర్థికం..అస్తవ్యస్తం

వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం
- తగ్గుతున్న ఉత్పత్తి రంగం
- పెరుగుతున్న నిరుద్యోగం

దేశవ్యాప్తంగా క్షీణిస్తున్న ప్రజల కొనుగోలు శక్తి

'భారత ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పురోగమిస్తోంది. భారతీయ వినియోగదారులు, ఉత్పత్తిదారులు భవిష్యత్తు పట్ల ఆశాజనకంగానూ, విశ్వాసంగానూ ఉన్నారు. దీనినుండి ప్రపంచ దేశాలు స్ఫూర్తిని పొందాలి. ఈ సమావేశంలో పాల్గొంటున్న వారు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అదే సానుకూల దృక్పథాన్ని అందించగలరని మేం ఆశిస్తున్నాం. ప్రపంచ వృద్ధిలో స్థిరత్వాన్ని, నమ్మకాన్ని సాధించాలంటే అదొక్కటే మార్గం.'

-ఫిబ్రవరి 24వ తేది జరిగిన జి-20 దేశాల ఆర్థిక మంత్రుల, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ల సదస్సులో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన సందేశం ఇది!





న్యూఢిల్లీ : ప్రధాని ఆ మాటలు చెప్పి పది రోజులు గడవకముందే వాల్‌స్ట్రీట్ జర్నల్ తాజాగా దానికి పూర్తి భిన్నమైన కథనాన్ని ప్రచురించింది. భారత ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా తగిందని, దీని ప్రభావం ఉత్పత్తులపై పడుతోందని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే ఈ నిర్ధారణలు చేయడం గమనార్హం. వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన కథనం ప్రకారం... సెప్టెంబర్ నెలతో ముగిసిన త్రైమాసికంలో దేశ వార్షిక ఆర్థిక (ఇయర్ ఓవర్ ఇయర్) వృద్ధి 6.3 శాతం కాగా, తాజాగా విడుదల చేసిన డిసెంబర్ గణాంకాల ప్రకారం 4.4 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. తయారీ రంగంలో క్షీణత కొనసాగుతున్న ఫలితంగానే వృద్ధి రేటు గణనీయంగా తగ్గింది. ప్రజల కొనుగోలు రేటు గణనీయంగా తగ్గడం కూడా వృద్ధి గణాంకాలపై తీవ్ర ప్రభావం చూపింది. గత ఏడాదితో పోలిస్తే సెప్టెంబర్ నెలలో 8.8 శాతం ఎక్కువగా ప్రజలు దేశ వ్యాప్తంగా ఖర్చు చేశారు. అయితే, తాజాగా విడుదలైన డిసెంబర్ గణాంకాలను పరిగణలోకి తీసుకుంటే ఈ పెరుగుదల కేవలం 2.1 శాతమే! అంటే, సెప్టెంబర్‌తో పోలిస్తే ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది. గత ఏడాది (2021) డిసెంబర్‌లో 10.8 శాతంగా ప్రయివేటు వినియోగం నమోదు కాగా, 2022 డిసెంబర్ మాసాంతానికి 2.1 శాతం మాత్రమే నమోదైంది. జిడిపిలో 60 శాతం దాకా ఈ రంగం నుండే రావాల్సి ఉందని, అది పుంజుకోకపోగా తగ్గుతుండడం ఆందోళనకరమని పేర్కొంది. కొనుగోళ్లు లేకపోవడం ఉత్పత్తి కార్యక్రమాలపై ప్రభావం చూపుతోందని, నిరుద్యోగానికి, ఉపాధి రహితస్థితికి కారణమవుతోందని వాల్‌స్ట్రీట్ జర్నల్ విశ్లేషించింది.

ఎందుకీ స్థితి?

'అధిక ధరలతోపాటు వడ్డీ రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కరోనా సంక్షోభం తరువాత గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి ఆశించినంతగా మెరుగుపడలేదు. పట్టణాలు, నగరాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. దీనికి తోడు కరోనా కాలంలో ఇచ్చిన అనేక సబ్సిడీలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఇది ప్రజలకు భారంగా మారింది' అని 'వాల్‌స్ట్రీట్' విశ్లేషించింది. 2021 మే నెల నుండి ఇప్పటి వరకు రిజర్వు బ్యాంకు పలు దఫాలు వడ్డీ రేటు పెంచిన విషయం తెలిసిందే. ఏప్రిల్ నెలలో మరో 0.25 పాయింట్లను పెంచే అవకాశం ఉందని, ఈ మేరకు ఇప్పటికే కసరత్తు జరుగుతోందని పేర్కొంది. దీనితో కలుపుకుంటే వడ్డీ రేట్లు 6.75 శాతానికి చేరుకుంటాయని, ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారుతోందని తెలిపింది. దిగుమతులు తగ్గడం కూడా ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతోందనడానికి నిదర్శనమని వివరించింది.

మరింత క్లిష్టం...

ప్రభుత్వం చెబుతున్న మాటలు ఎలా ఉన్నప్పటికీ రానున్న రోజుల్లో ఆర్థిక వ్యవస్థ మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉందని వాల్‌స్ట్రీట్ జర్నల్ హెచ్చరించింది. వాతావరణ మార్పుల కారణంగా వేసవి కాలం తీవ్రంగా ఉండనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతోపాటు ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని ప్రస్తావించింది. వడగాల్పులు ఉధృతంగా ఉండడంతో ఆర్థిక కార్యకలాపాలు మరింతగా క్షీణించనున్నాయని అంచనా వేసింది.

హెచ్చరించిన వామపక్షాలు

దేశ వ్యాప్తంగా ప్రజల కొనుగోలుశక్తి పడిపోతుండడం, నిరుద్యోగం పెరుగుతుండడంపై వామపక్షాలతోపాటు, పలువురు ఆర్థిక నిపుణులు కేంద్ర ప్రభుత్వాన్ని కొంతకాలంగా హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి చర్యలు తీసుకోవాలని వారు చేసిన సూచనలను కేంద్రం ఏ దశలోనూ పట్టించుకోలేదు. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వడ్డీ రేట్లు పెంచడమే మార్గం కాదని, ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలని చేసిన సూచనలను కూడా కేంద్రం పెడచెవిన పెట్టింది.

సీఎం కేసీఆర్ సహకారం వల్లే..

నిఖత్ జరీన్ ఈ స్థాయికి

- అవార్డుల ప్రదానంలో భావోద్వేగానికి గురైన తండ్రి జమీల్



న్యూఢిల్లీ : సీఎం కేసీఆర్ సహకారమే లేకుంటే నిఖత్ జరీన్ ఈ స్థాయికి వచ్చేదే కాదు.. అవార్డుల ప్రదానంలో నిఖత్ తండ్రి జమీల్ భావోద్వేగానికి గురయ్యారు. దేశ రాజధాని ఢిల్లీలో బీబీసీ ఇండియన్ స్పోర్ట్స్ వుమన్ ఆఫ్ ది ఇయర్ అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ అవార్డుకు వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, రెజర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, షట్లర్ పీవీ సింధు, బాక్సర్ నిఖత్ జరీన్ నామినేట్ అయ్యింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆర్ఎల్‌డీ జాతీయ అ ధ్యక్షుడు, ఎంపీ జయంత్ చౌదరి, ఆర్‌జీడీ ఎంపీ మనోజ్ ఝుజే, జేడీయూ మాజీ ఎంపీ కేసీ సింగ్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ హాజరయ్యారు.

ఏఈ పరీక్ష ప్రశాంతం : టీఎస్‌పీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ శాఖలకు చెందిన విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ), మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్, టెక్నికల్ ఆఫీసర్ అండ్ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టులకు ఆదివారం నిర్వహించిన రాతపరీక్ష ప్రశాంతంగా ముగిసిందని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటన విడుదల చేశారు. 74,478 మంది దరఖాస్తు చేశారని తెలిపారు. వారిలో 68,257 మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఆదివారం ఏడు జిల్లాల్లో 162 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. పేపర్-1కు 55,189 (74.10 శాతం) మంది, పేపర్-2కు 54,917 (73.73 శాతం) మంది హాజరయ్యారని వివరించారు. ఈ పరీక్షను టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ బి జనార్ధన్‌రెడ్డి, ఇతర సభ్యులు పర్యవేక్షించారని పేర్కొన్నారు. 837 పోస్టుల భర్తీకి గతేడాది సెప్టెంబర్ 12న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

క్యూబా, పాలస్తీనా దేశాలకు సంఘీభావంగా నిలబడాలి

ఏఐపీఎస్ఓ తీర్మానం
- ముగిసిన జాతీయ మహాసభలు.



చండీగఢ్ : సోషలిస్టు దేశమైన క్యూబా పై అమెరికా తన పెత్తనం చెలాయిస్తూ ఆంక్షలు విధిస్తూ ఉండగా మరొక వైపు పాలస్తీనా దేశాన్ని ఆక్రమించుకునే దిశగా ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడులను నిరసిస్తూ క్యూబా పాలస్తీనా దేశాలకు మద్దతుగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని అలాగే రష్యా ఉక్రెయిన్ దేశాల మధ్య సాగుతూ ఉన్న యుద్ధం నివారించాలని అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్ఓ) జాతీయ మహాసభల్లో ఏకగ్రీవంగా తీర్మానించారు. స్థానిక బార్ కౌన్సిల్ భవన్ నందు రెండు రోజులుగా జరుగుతున్న అయిప్సో జాతీయ మహాసభలు నేటి సాయంత్రంతో ముగిశాయి. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ప్రపంచ దేశాల్లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం, మతోన్మాదం, కోవిడ్ తదనంతర పరిస్థితులు తదితర అంశాలతో పాటుగా అయిప్సో పటిష్టత పై చర్చలు జరిగాయి. వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. అందరికంటే అతి చిన్న వయసు ఎస్ ఎఫ్ ఐ నుంచి తమిళనాడుకు చెందిన మృదుల మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న హిందూత్వ, ఆర్ ఎస్ ఎస్ విధానాలు, ఒకే దేశం ఒకే ఎన్నికలు,ఒకే భాష పేరుతో ప్రజల మధ్య ఉన్న ఐక్యత కు విఘాతం కల్గిస్తూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సంక్షోభం సమయంలో కార్పొరేట్ వర్గాలు లబ్ధి పొందగా పేద మధ్య తరగతి వాళ్ళు విద్య ఉపాధికి సైతం దూరం అయ్యారని, కోవిడ్ నివారణ లో క్యూబా ,రష్యా దేశాలు ముందుగా వ్యాక్సిన్ తయారీ లో అగ్రస్థానంలో ఉండగా, మోడీ పాలకులు మాత్రం ఆవును తెర పైకి తెచ్చి గో మూత్రం, పేడ, గో మాత అంటూ తప్పుడు సంకేతాలు ఇస్తూ ఉన్నారని వివరించారు. ఇటువంటి వాటిపై ప్రజల్లో చైతన్య పరిచి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని అన్నారు. కాగా ప్రతినిధుల సభకు అధ్యక్ష వర్గంగా డి .సుధాకర్, సిపి నారాయణ,సునీత,యాదవ రెడ్డిలు వ్యవహరించారు. ఆంధ్ర రాష్ట్రం నుంచి నరమాల సతీష్ కుమార్ చర్చల్లో పాల్గొన్నారు. శత్రువును మట్టి కరిపించెందుకు కర్రసాము, కత్తి యుద్ధాలు యుద్ధకళలు, పంజాబీ వేష ధారణలో నృత్యాలు ఆకర్షించాయి.

అయిప్సో నూతన నాయకత్వం ఎంపిక

అయిప్సో జాతీయ మహాసభల సందర్భంగా సాయంత్రం నూతన నాయకత్వాన్ని జాతీయ నాయకులు పల్లబ్ సేన్ గుప్త ప్రతిపాదించారు. 81 మంది ఎగ్జిక్యూటివ్, 31 మంది ఆఫీస్ బెరర్స్ తో కలిపి మొత్తం 131 మంది కౌన్సిల్ ఉన్నారు. అధ్యక్షవర్గంగా నిలోత్పల్ బసు, పల్లవ్ సెన్ గుప్త, డి సుధాకర్,రాంబాబు ఉండగా ప్రధాన కార్యదర్శులుగా ఆర్ అరుణ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శులు గా సిపి సంతోష్ కుమార్, అంజన్ బెరా, 13 మంది ఉపాధ్యక్షులు 13 మంది కార్యదర్శులు ఏపీ రాష్ట్ర మహాసభ జరగాల్సి ఉన్నందున కమిటీలో ఖాళీలు ఉంచారు.

7.2 శాతం పెరిగిన

చైనా రక్షణ బడ్జెట్

- వరసగా ఎనిమిదో ఏడాది కూడా సింగిల్ డిజిట్ పెరుగుదలే



బీజింగ్ : 2023లో చైనా వార్షిక రక్షణ బడ్జెట్ 7.2 శాతం పెరిగింది. దీంతో చైనా వార్షిక రక్షణ బడ్జెట్ వరసగా ఎనిమిదో ఏడాది కూడా సింగిల్ డిజిట్ పెరుగుదలే నమోదు చేసింది. ఆదివారం ముసాయిదా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దీని ప్రకారం ఏడాది చైనా రక్షణ బడ్జెట్ 1.5537 ట్రిలియన్ యాన్‌లు (సుమారు 224.79 బిలియన్ల అమెరికా డాలర్లు). ఈ ముసాయిదా బడ్జెట్‌ను ప్రస్తుతం జరుగుతున్న చైనా జాతీయ లెజిస్లేటర్ సమావేశాల్లో ఆదివారం ప్రవేశపెట్టారు. గత ఏడాది బడ్జెట్ పెరుగుదల 7.1 శాతంగా ఉంది. ఏది ఏమైనా...అమెరికా రక్షణ బడ్జెట్‌తో పోలిస్తే చైనా రక్షణ బడ్జెట్ నాలుగింట ఒక వంతు మాత్రమే. ఈ ఏడాది అమెరికా రక్షణ బడ్జెట్ దాదాపు 858 బిలియన్ల అమెరికా డాలర్లు అనే విషయం తెలిసిందే. తలసరిఆదాయం పరంగా చూస్తే అమెరికా చేస్తున్న రక్షణ వ్యయంలో పదహారవ వంతు మాత్రమే చైనా రక్షణ వ్యయం ఉంటుంది. చైనా రక్షణ బడ్జెట్ పెంపు 'సముచితమైనది, సహేతుకమైనది' అని 14వ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ మొదటి సెషన్ ప్రతినిధి వాంగ్ చావో తెలిపారు. సంక్లిష్టమైన భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి, చైనా తన ప్రధాన బాధ్యతలను నెరవేర్చడానికి ఈ పెంపు అవసరమని అన్నారు. రక్షణవ్యయాన్ని ఎంత పెంచినా.. సాయుధ బలగాలను ఎంత ఆధునీకరించినా.. చైనా ఎప్పుడూ ఆధిపత్యాన్ని విస్తరణను, తన ప్రభావాన్ని పెంచడాన్ని కోరుకోదని చెప్పారు. సుమారు 800 విదేశీ సైనిక స్థావరాలు, 159 దేశాల్లో 1,73,000 సైనికులను మోహరించిన అమెరికాకు విరుద్ధమైన విధానాన్ని చైనా అనుసరిస్తుందని చెప్పారు. చైనా రక్షణ వ్యయం బహిరంగంగా, పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. ఐక్యరాజ్య సమితికి ప్రతీ ఏడాది చైనా తన సైనిక ఖర్చులపై నివేదికలను సమర్పిస్తోందని తెపారు. 'చైనా భవిష్యత్ మొత్తం ప్రపంచంతో ముడిపడి ఉంది. చైనా సైనిక ఆధునీకరణ ఏ దేశానికి ముప్పు కలిగించదు. ప్రాంతీయ స్థిరత్వం, ప్రపంచ శాంతిని రక్షించడానికి సానుకూల శక్తిగా మాత్రమే చైనా ఉంటుంది' అని వాంగ్ చెప్పారు.

DETAILED PUBLIC STATEMENT UNDER REGULATIONS 13(4), 14(3) AND 15(2) OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED FOR THE ATTENTION OF THE ELIGIBLE SHAREHOLDERS OF

OXYGENTA PHARMACEUTICAL LIMITED

(formerly known as S S Organics Limited)

(**CIN:** L24110TG1990PLC012038)

Registered Office: Survey No. 252/1, Aroor Village, Sadasivapet Mandal, Medak, Telangana - 502291, India.
Tel: +91 9030020022 | **Email ID:** cs@oxygentapharma.com | **Website:** www.oxygentapharma.com

Open Offer for acquisition up to 87,05,800 (Eighty Seven Lakhs Five Thousand Eight Hundred) fully paid-up Equity Shares of face value of ₹10 each ("Offer Shares") representing 26.00% of the Emerging Voting Share Capital (as defined below) of Oxygenta Pharmaceutical Limited *(formerly known as S S Organics Limited)* ("OPL"/"Target Company") from the Eligible Equity Shareholders of Target Company, in terms of Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments thereto ("SEBI (SAST) Regulations, 2011") ("Open Offer"/"Offer") by Mr. Sunil Vishram Chawda ("Acquirer 1"), Mr. Manoj Sunil Chawda ("Acquirer 2"), Mrs. Aakanksha M. Chawda ("Acquirer 3") and Mr. Raghavender Rao Kanuganti ("Acquirer 4") (hereinafter collectively referred to as "Acquirers"). There are no persons acting in concert ("PACs") with the Acquirers for this Open Offer.

This Detailed Public Statement (**"DPS"**) is being issued by Mark Corporate Advisors Private Limited, the Manager to the Offer (**"Manager to Open Offer"**), for and on behalf of the Acquirers, to the Eligible Equity Shareholders of the Target Company pursuant to and in compliance with Regulations 3(1) and 4 read with Regulation 13(4), Regulation 14(3), Regulation 15(2) and other applicable regulations of SEBI (SAST) Regulations, 2011 pursuant to the Public Announcement (**"PA"**) filed with BSE Limited (**"BSE"**), Securities and Exchange Board of India (**"SEBI"**) and the Target Company on February 27, 2023 through email and submission of hard copy with SEBI on February 28, 2023.

For the purposes of this Public Announcement, the following terms shall have the meaning assigned to them here in below:

(a) **"Eligible Equity Shareholders"** shall mean all the public shareholders of the Target Company, excluding the existing Promoters of the Target Company, the parties to the Underlying Transaction *(as defined below)*, and any persons deemed to be acting in concert with the parties mentioned above, pursuant to and in compliance with the SEBI (SAST) Regulations, 2011;

(b) **"Emerging Voting Share Capital"** means 3,34,83,500 Voting Share Capital of the Target Company on adiluted basis as of the 10th (tenth) working day from the closure of the Tendering Period. This comprises of (i) Existing Voting Share Capital of the Target Company i.e., 1,42,01,300 Equity Shares (ii) 73,95,000 Equity Shares to be allotted to the Acquirer 1, Acquirer 2, Acquirer 3 and Non-Promoters in the proposed Preferential Issue; (iii) 5,50,000 Equity Shares to be allotted to the existing Promoters pursuant to conversion of their loans in the proposed Preferential Issue; and (iv) 1,13,37,200 Equity Shares to be issued by the Target Company upon conversion of 1,13,37,200 Warrants (Warrants are to be allotted to Acquirer 4 and Non-Promoters in the proposed Preferential Issue);

(c) **"Preferential Allotment"/"Preferential Issue"** shall mean the proposed issue and allotment of 79,45,000 Equity Shares of Face Value of ₹10 (Rupees Ten only) each at an issue price of ₹15 (Rupees Fifteen only) per equity share *(including a share premium of ₹5 per equity share)* and proposed issue and allotment of 1,28,37,200 Warrants of ₹15 (Rupees Fifteen only) each convertible into 1 Equity Share of Face Value of ₹10 (Rupees Ten only) each including a share premium of ₹5 per equity share. The proposed issue and allotment of said 79,45,000 Equity Shares and 1,28,37,200 Warrants have been approved by the Board of Directors in their meeting held on February 27, 2023 and are subject to receipt of share holders' and other requisite approvals;

(d) **"Working Day"** means any working day of the Securities and Exchange Board of India (**"SEBI"**).

I. ACQUIRERS,TARGET COMPANY AND OFFER:

A. Information about the Acquirers:

1) Information about Mr. Sunil Vishram Chawda ("Acquirer 1")

1.1. Mr. Sunil Vishram Chawda, S/o Late. Shri. Vishram Arjun Chawda, aged about 64 years, is presently residing at Plot No: 850, Vishram Gomati Villa, Behind Peddamma Temple, Road No. 44, Jubilee Hills, Hyderabad, Telangana - 500 033. His Permanent Account Number under Indian Income Tax Act is AAUPC0487H. He is a Commerce Graduate from Osmania University, Hyderabad, Telangana. He has around 40 years of experience in the Pharmaceutical Sector. His Contact No. is +91 98480 30013 and Email ID is sunil@activz.in.

1.2. Acquirer 1 is not part of any group.

1.3. As on date, Acquirer 1 does not hold any Equity Share of the Target Company. However, Acquirer 1 has consented to subscribe for 31,80,000 Equity Shares representing 9.50% of the Emerging Voting Share Capital of the Target Company in the proposed Preferential Issue.

1.4. Acquirer 1 has not been prohibited by SEBI from dealing in securities, in terms of directions issued under Section 11B of the SEBI Act, 1992, as amended, or any other Regulations made under the SEBI Act.

1.5. The Net worth of Acquirer 1 is ₹5073.27 Lakhs as on February 15, 2023 as certified by CA Mukesh A Taunk (Membership No.: 038008), Proprietor, M/s M A Taunk & Co., Chartered Accountants (FRN: 004334S) vide certificate dated February 15, 2023.His office is at #401, Raghunath Apartments, 4-3-65/1/24, Sultan Bazar, Hyderabad-500095, Contact No. is +91 9440422941 and Email ID is mukeshtaunk@yahoo.com.

2) Information about Mr. Manoj Sunil Chawda ("Acquirer 2")

2.1. Mr. Manoj Sunil Chawda, S/o Mr. Sunil Vishram Chawda, aged about 34 years, is presently residing at Plot No: 850, Vishram Gomati Villa, Behind Peddamma Temple, Road No. 44, Jubilee Hills, Hyderabad, Telangana - 500 033. His Permanent Account Number under Indian Income Tax Act is AHTPC8742K. He holds a degree of Master of Engineering-Polymer Engineering from Stevens Institute of Technology, New Jersey, USA. He has around 10 years of experience in Polymer Engineering. His Contact No. is +91 9948440013 and Email ID is manoj@srivilashydrotech.com.

2.2. Acquirer 2 is not part of any group.

2.3. As on date, Acquirer 2 does not hold any Equity Share of the Target Company. However, Acquirer 2 has consented to subscribe for 15,82,500 Equity Shares representing 4.73% of the Emerging Voting Share Capital of the Target Company in the proposed Preferential Issue.

2.4. Acquirer 2 has not been prohibited by SEBI from dealing in securities, in terms of directions issued under Section 11B of the SEBI Act, 1992, as amended, or any other Regulations made under the SEBI Act.

2.5. The Net worth of Acquirer 2 is ₹352.46 Lakhs as on February 15, 2023 as certified by CA Mukesh A Taunk (Membership No.: 038008), Proprietor, M/s M A Taunk & Co., Chartered Accountants (FRN: 004334S) vide certificate dated February 15, 2023.His office is at #401, Raghunath Apartments, 4-3-65/1/24, Sultan Bazar, Hyderabad - 500095, Contact No. is +91 9440422941 and Email ID is mukeshtaunk@yahoo.com.

3) Information about Mrs. Aakanksha M. Chawda ("Acquirer 3")

3.1. Mrs. Aakanksha M. Chawda, w/o Mr. Manoj Sunil Chawda, aged about33 years, is presently residing at Plot No: 850, Vishram Gomati Villa, Behind Peddamma Temple, Road No. 44, Jubilee Hills, Hyderabad, Telangana - 500 033. Her Permanent Account Number under Indian Income Tax Act is ANBPR4557R. She holds a degree of Master of Business Administration from Gujarat Technological University, Gujaratand a Diploma in International Trade Management (NMIMS Global Access-School for continuing Education) from NMIMS University, India. She has around 8 years of experience in the Pharmaceutical Sector. Her Contact No. is +91 7036102227 and Email ID is aakanksha1710@gmail.com.

3.2. Acquirer 3 is not part of any group.

3.3. As on date, Acquirer 3 does not hold any Equity Share of the Target Company. However, Acquirer 3 has consented to subscribe for 15,82,500 Equity Shares representing 4.73% of the Emerging Voting Share Capital of the Target Company in the proposed Preferential Issue.

3.4. Acquirer 3 has not been prohibited by SEBI from dealing in securities, in terms of directions issued under Section 11B of the SEBI Act, 1992, as amended, or any other Regulations made under the SEBI Act.

3.5. The Net worth of Acquirer 3 is ₹314.87 Lakhs as on February 15, 2023 as certified by CA Mukesh A Taunk (Membership No.: 038008), Proprietor, M/s M A Taunk & Co., Chartered Accountants (FRN: 004334S) vide certificate dated February 15, 2023. His office is at #401, Raghunath Apartments, 4-3-65/1/24 Sultan Bazar, Hyderabad - 500095, Contact No. is +91 9440422941 and Email ID is mukeshtaunk@yahoo.com.

4) Information about Mr. Raghavender Rao Kanuganti ("Acquirer 4")

4.1. Mr. Raghavender Rao Kanuganti, s/o Mr. Laxman Rao Kanuganti, aged about 41 years, is presently residing at H. No. 2-50, Hanmapalli, Dhanwada Mandal, Kondapur, Kondapuram, Dist. Mahabubnagar, Telangana -509371. His Permanent Account Number under Indian Income Tax Act is BEGPK7825C. He is an Intermediate from Adarsha Junior College, Medak. He has around 15 years of experience in the real estate sector. His Contact No. is +91 9640400002 and Email ID is raghavvoda@gmail.com.

4.2. Acquirer 4 is not part of any group.

4.3. As on date, Acquirer 4 does not hold any Equity Share of the Target Company. However, Acquirer 4 has consented to subscribe for 8,00,000 Warrants of ₹15 each convertible into 1 Equity Share of Face Value of ₹10 each representing 2.39% of the Emerging Voting Share Capital of the Target Company in the proposed Preferential Issue.

4.4. Acquirer 4 has not been prohibited by SEBI from dealing in securities, in terms of directions issued under section 11B of the SEBI Act, 1992, as amended, or any other Regulations made under the SEBI Act.

4.5. The Net worth of Acquirer 4 is ₹192.00 Lakhs as on February 15, 2023 as certified by CA Venkatachari Pesarapati (Membership No.: 238965), Proprietor, M/s Pesarapati & Co., Chartered Accountants (FRN: 017166S) vide certificate dated February 15, 2023. His office is at D. No. 7-6, Old Bus Stand Road, Jadcherla, Dist. Mahabubnagar, Telangana - 509301, Contact No. is +91 7989337058 and Email ID is achari.ca@gmail.com.

5) The Acquirers have not been categorized or declared as: (i) a 'wilful defaulter' issued by any bank, financial institution, or consortium thereof in accordance with guidelines on wilful defaulters issued by Reserve Bank of India in terms of Regulation 2(1)(ze) of SEBI (SAST) Regulations, 2011; or (ii) a fugitive economic offender under Section 12 of Fugitive Economic Offenders Act, 2018 (17 of 2018) in terms of Regulation 2(1)(ja) of SEBI (SAST) Regulations, 2011.

6) Acquirer 1 is father of Acquirer 2 and father-in-law of Acquirer 3. Acquirer 2 is husband of Acquirer 3 and Acquirer 4 is a friend of Acquirer 1.

7) There are no Persons Acting in Concert (**"PACs"**) to the Acquirers in relation to the Offer within the meaning of Regulation 2(1)(q)(1) of the SEBI (SAST) Regulations, 2011.

8) As on date, the Acquirers are not having any relationship with/interest in the Target Company, except for (i) agreeing to subscribe 63,45,000 Equity Shares representing 18.95% of the Emerging Voting Share Capital of the Target Company and 8,00,000 Warrants of ₹15 each convertible into 1 Equity Share of Face Value of ₹10 each representing 2.39% of the Emerging Voting Share Capital of the Target Company. (ii) Acquirer 4 is an Executive Director on the Board of the Target Company and he will recuse himself and not participate in any matter concerning or relating to this Offer including any preparatory steps leading to this Offer.

B. Information about the Target Company-Oxygenta Pharmaceutical Limited *(formerly known as S S Organics Limited)* (hereinafter referred to as ("OPL"/"Target Company"):

1) Oxygenta Pharmaceutical Limited *(formerly known as S S Organics Limited)* (hereinafter referred to as (**"OPL"/"Target Company"**), bearing CIN L24110TG1990PLC012038 was incorporated on November 27, 1990 in the name of "S S Organics Private Limited" and a Certificate of Incorporation was issued by Registrar of Companies, Andhra Pradesh, Hyderabad. Thereafter, the name of the company was changed to "S S Organics Limited" and a fresh Certificate of Incorporation was issued on February 01, 1993 by Registrar of Companies, Hyderabad. Subsequently, the name of the Target Company was changed to "Oxygenta Pharmaceutical Limited" and a fresh Certificate of Incorporation was issued on February 10, 2022 by Registrar of Companies, Hyderabad.

2) The Registered Office is presently situated at Survey No. 252/1, Aroor Village, Sadasivapet Mandal, Medak, Telangana - 502291, India.

3) The Target Company is engaged in the business of manufacturing of all class and kinds of Drugs including Pharmaceutical preparation, and Organic Fine Chemicals.

4) The Authorized Share Capital of the Target Company was ₹22,00,00,000 comprising of 2,20,00,000 Equity Shares of face value of ₹10 each. The Target Company in its Board Meeting held on February 27, 2023 has approved an Increase in Authorized Share Capital to ₹35,00,00,000 comprising of 3,50,00,000 Equity Shares of ₹10 each, subject to the approval of Shareholders' meeting to be held on March 23, 2023. The current paid-up Equity Share Capital of the Target Company is ₹14,20,13,000 comprising of 1,42,01,300 Equity Shares of ₹10 each fully paid up.

5) The Equity Shares of the Target Company is listed on BSE Limited, Mumbai (**"BSE"**) having a scrip code as 524636. The Equity Shares of the Target Company are infrequently traded within the meaning of explanation provided in Regulation 2(j) of the Regulations. The ISIN of the Target Company is INE102E01018.

6) The key financial information of the Target Company based on the Certified Un-Audited Financial Statements for the Six months period ended September 30, 2022 and Audited Financial Statements for Financial Year ended March 31, 2022, March 31, 2021 and March 31, 2020 are as follows:

(Amount in Lakhs, except EPS)

Particulars	As on September 30, 2022	FY 2021-2022	FY 2020-2021	FY 2019-2020
	Unaudited	Audited	Audited	Audited
Total Revenue (including Other Income)	3,791.54	6,052..94	5,211.83	1,375.00
Profit/(Loss) for the year/period	(402.97)	(61.05)	292.98	(578.80)
EPS (₹ per share)	(2.84)	(0.48)	2.87	(5.67)
Net Worth/Shareholders' Fund	(3,865.88)	(3,462.91)	(3,801.86)	(4094.84)

C. Details of the Offer:

1) The Acquirers are giving this Open Offer to acquire upto 87,05,800 Equity Shares of face value of ₹10 each, representing 26.00% of the Emerging Voting Share Capital of the Target Company at a price of ₹15 per Equity Share (**"Offer Price"**) aggregating to ₹13,05,87,000, payable in cash, subject to the terms and conditions set out in the Public Announcement (**"PA"**), this Detailed Public Statement (**"DPS"**) and the Letter of Offer (**"LoF"**), which will be sent to the Public Shareholders of the Target Company.

2) All owners of the Equity Shares of the Target Company registered or unregistered except the Acquirers, Promoters and Persons deemed to be acting in concert with the Acquirers and Promoters are eligible to participate in the Offer in terms of Regulation 7(6) of the SEBI (SAST) Regulations, 2011.

3) As on date, there are no other statutory approvals required to acquire the Equity Shares tendered pursuant to this Offer. If any other statutory approvals are required or become applicable at a later date before the completion of the Offer, the Offer would be subject to the receipt of such other statutory approvals. The Acquirers will not proceed with the Offer in the event such statutory approvals are refused in terms of Regulation 23 of the Regulations.

4) The Offer Price will be paid in cash, in accordance with the provisions of Regulation 9(1)(a) of the SEBI (SAST) Regulations, 2011.

5) This Open Offer is not conditional upon any minimum level of acceptance in terms of Regulation 19(1) of SEBI (SAST) Regulations, 2011.

6) This Open Offer is not a competing offer in terms of Regulations 20 of SEBI (SAST) Regulations, 2011.

7) The Equity Shares of the Target Company which will be acquired by the Acquirers are fully paid up, free from all liens, charges and encumbrances and together with the rights attached thereto and the tendering Eligible Equity Shareholders shall have obtained all necessary consents required by them to sell the Equity Shares on the foregoing basis.

8) As on date, there are no instruments pending for conversion into Equity Shares. However, the Board of the Target Company has approved for proposed issue and allotment of 1,28,37,200 Warrants of ₹15 each convertible into 1 Equity Share of Face Value of ₹10 each at a premium of ₹5 per equity share, subject to the approval of Shareholders in the meeting to be held on March 23, 2023.

9) The Manager to the Offer viz., Mark Corporate Advisors Private Limited does not hold any Equity Shares in the Target Company as on the date of appointment to act as Manager to the Offer. They declare and undertake that they shall not deal in the Equity Shares of the Target Company during the period commencing from the date of their appointment as Manager to the Offer till the expiry of 15 (fifteen) days from the date on which the payment of consideration to the Eligible Equity Shareholders who have accepted the Open Offer is made, or the date on which the Open Offer is withdrawn, as the case may be.

D. The Acquirers do not have any intention to alienate any significant assets of the Target Company or any of its subsidiaries, if any, whether by way of sale, lease, encumbrance or otherwise outside the ordinary course of business for a period of 2 (two) years after the Offer Period. The Target Company's future policy for disposal of its assets, if any, within two (2) years from the completion of Offer will be decided by its Board of Directors, subject to the applicable provisions of the law and subject to the approval of the shareholders through Special Resolution passed by way of postal ballot in terms of Regulation 25(2) of the Regulations.

E. As per Regulation 38 of Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements), 2015 (**"SEBI (LODR) Regulations, 2015"**) read with Rules 19(2) and 19A of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended (**"SCRR"**), the Target Company is required to maintain at least 25% public shareholding, on continuous basis for listing. If, as a result of the acquisition of Equity Shares in this Open Offer and the Underlying Transaction, the public shareholding in the Target Company falls below the minimum level required as per Rule 19A of the SCRR read with SEBI (LODR) Regulations, 2011, the Acquirers will ensure that the Target Company satisfies the minimum public shareholding set out in Rule 19A of the SCRR in compliance with other applicable laws.

II. BACKGROUND TO THE OFFER:

1) On February 27, 2023, the Board of Directors of the Target Company approved for proposed issue and allotment of 79,45,000 Equity Shares of Face Value of ₹10 each representing 23.73% of the Emerging Voting Share Capital of the Target Company at an issue price of ₹15 per Equity Share (including a share premium of ₹5 per equity share). Out of which (i) 63,45,000 Equity Shares of Face Value of ₹10 each representing 18.95% of the Emerging Voting Share Capital of the Target Company is proposed to be issued and allotted to the Acquirers;(ii) 5,50,000 Equity Shares of Face Value of ₹10 each representing 1.64% of the Emerging Voting Share Capital of the Target Company is proposed to be issued and allotted to the existing Promoters of the Target Company pursuant to conversion of their existing loans; and (iii) The balance 10,50,000 Equity Shares of Face Value of ₹10 each representing 3.14% of the Emerging Voting Share Capital of the Target Company is proposed to be issued and allotted to the Non-Promoters.

2) Further, the Target Company has also approved for proposed issue and allotment of 1,28,37,200 Warrants of ₹15 each convertible into 1 Equity Share of Face Value of ₹10 each at a premium of ₹5 per equity share. Out of which (i) 8,00,000 Warrants of ₹15 each convertible into 1 Equity share of Face Value of ₹10 each is proposed to be allotted to Acquirer 4; and (ii) the balance 1,20,37,200 Warrants of ₹15 each convertible into 1 Equity share of Face Value of ₹10 each are proposed to be issued and allotted to the Non-Promoters of the Target Company.

3) The issue and allotment of Equity Shares and Warrants are subject to receipt of shareholders' and other requisite approvals, if any.

4) Pursuant to Underlying Transaction mentioned in 1 and 2 above, the Acquirers are making this Open Offer in terms of Regulations 3(1) and 4 of the SEBI (SAST) Regulations, 2011 to acquire upto 87,05,800 Equity Shares of face value of ₹10 each, representing 26.00% of the Emerging Voting Share Capital of the Target Company at a price of ₹15per Equity Share (**"Offer Price"**), aggregating to ₹13,05,87,000, payable in cash, subject to the terms and conditions set out in the Public Announcement (**"PA"**), this Detailed Public Statement (**"DPS"**) and the Letter of Offer (**"LoF"**), which will be sent to the Public Shareholders of the Target Company. Pursuant to the Underlying Transaction and upon completion of the Open Offer, the Acquirers will have joint control over the Target Company and the Acquirers shall become the promoter of the Target Company along with the existing members of the promoter and promoter group of the Target Company.

5) The Offer Price will be paid in cash, in accordance with the provisions of Regulation 9(1)(a) of the SEBI (SAST) Regulations, 2011.

6) At present, the Acquirers do not have any plans to make major changes to the existing line of business of the Target Company except in the ordinary course of business. The Acquirers may reorganize the present Capital structure of the Company and also further strengthen the Board.

7) The Object of the acquisition is substantial acquisition of Shares/Voting Rights and take joint control over the Management of the Target Company.

III. SHAREHOLDING AND ACQUISITION DETAILS:

The current and proposed Equity Shareholding of the Acquirers in the Target Company and the details of their acquisitions are as under:

Parti culars	Share holding as on PA date		Shares agreed to be acquired pursuant through Preferential Allotment		Shares acquired between PA date and the DPS date		Shares proposed to be acquired in the Offer (assuming full acceptance)		Post Offer share holding as on 10th working day after closing of Tendering Period	
	No of Shares	%	No of Shares	%	No of Shares	%	No of Shares	%	No of Shares	%
Acquirer 1	Nil	N.A.	31,80,000	9.50%	Nil	N.A.	87,05,800	26.00%	1,58,50,800	47.34%
Acquirer 2	Nil	N.A.	15,82,500	4.73%	Nil	N.A.				
Acquirer 3	Nil	N.A.	15,82,500	4.73%	Nil	N.A.				
Acquirer 4	Nil	N.A.	8,00,000[@]	2.39%	Nil	N.A.				
TOTAL	**Nil**	**N.A.**	**71,45,000**	**21.34%**	**Nil**	**N.A.**	**87,05,800**	**26.00%**	**1,58,50,800**	**47.34%**

[@]8,00,000 Equity Shares shall be issued pursuant to conversion of 8,00,000 Warrants proposed to be issued and allotted to Acquirer 4.

IV. OFFER PRICE:

1) The Equity Shares of the Target Company are presently listed on BSE Limited, Mumbai (**"BSE"**) having Scrip Code as 524636.The ISIN of the Target Company is INE102E01018.

2) The annualized trading turnover of the Equity Shares of the Target Company during Twelve (12) calendar months preceding the month of PA (February 2022 to January 2023) on the Stock Exchange on which the Equity Shares of the Target Company are listed is given below:

Name of the Stock Exchange	Total Number of shares traded during the preceding 12 calendar months prior to the month of PA	Total No. of Equity Shares listed	Annualized trading turnover (as % of total number of listed shares
BSE Limited	5,20,607	1,42,01,300	3.67%

(Source: www.bseindia.com)

3) Based on the above, the equity shares of the Target Company are infrequently traded during twelve (12) calendar months preceding the calendar month in which PA is made within the meaning of explanation provided in Regulation 2(j) of the SEBI (SAST) Regulations, 2011.

4) The Offer Price of ₹15 is justified in terms of Regulation 8(2) of the Regulations on the basis of the following:

Sr. No.	Particulars		Amount (In. ₹)
a)	Issue and Allotment of Equity Shares and Warrants in the Preferential Issue	:	₹15.00
b)	The volume-weighted average price paid or payable per Equity Share for acquisition by the Acquirers, during 52 weeks immediately preceding the date of Public Announcement	:	N.A.
c)	The highest price paid or payable for any acquisition by the Acquirers, during 26 weeks immediately preceding the date of the Public Announcement	:	N.A.
d)	The volume-weighted average market price of Equity Shares of the Target Company for a period of sixty (60) trading days immediately preceding the date of PA as traded on BSE, being the Stock Exchange where the maximum volume of trading in the shares of the Target Company are recorded during such period	:	N.A.
e)	Where the shares are not frequently traded, the price determined by the Valuer taking into account Valuation Parameters per Equity Share including Book Value, Comparable Trading Multiples and such other parameters as are customary for Valuation of Equity Shares	:	₹14.86

N.A. - Not Applicable.

The Fair Value per Equity Share of the Target Company is ₹14.86 as certified by CA Annamreddy Sravanthi (Registration No.: IBBI/RV/05/2019/12377) having her office at Plot No: 35, Flat No. T3, Kalagara Residency, V V Nagar, Kukatpally, Hyderabad - 500072 vide certificate dated February 27, 2023. Her Contact No. is +91 9704338847 and Email ID is sravanthi.annamreddy@gmail.com.

5) In view of the parameters considered and presented in the table above and in the opinion of the Acquirers and Manager to the Offer, the Offer Price of ₹15 per Equity Share is justified in terms of Regulation 8 of the SEBI (SAST) Regulations, 2011.

There have been no corporate actions by the Target Company warranting adjustment of any of therelevant price parameters under Regulation 8(9) of the SEBI (SAST) Regulations, 2011.

6) As on the date, there is no revision in the Offer Price or Offer Size. An upward revision to the Offer Price or to the Offer Size, if any, on account of competing offers or otherwise, may also be done at any time prior to the commencement of 1 (one) Working Day before the commencement of the tendering period of this Offer in accordance Regulation 18(4) of the SEBI (SAST) Regulations. Such revision would be done in compliance with other formalities prescribed under the SEBI (SAST) Regulations. In the event of such revision, the Acquirers shall: (i) make corresponding increase to the escrow amount (ii) make an announcement in the same newspapers in which this DPS has been published; and (iii) simultaneously notify to BSE, the SEBI and the Target Company at its registered office of such revision.

7) If the Acquirers acquire or agrees to acquire any Equity Shares or Voting Rights in the Target Company during the Offer Period, whether by subscription or purchase, at a price higher than the Offer Price, the Offer Price shall stand revised to the highest price paid or payable for any such acquisition in terms of Regulation 8(8) of Regulations. Provided that no such acquisition shall be made after the third working day prior to the commencement of the tendering period and until the expiry of the tendering period. Further, in accordance with Regulations 18(4) and 18(5) of the Regulations, in case of an upward revision to the Offer Price or to the Offer Size, if any, on account of competing offers or otherwise, the Acquirers shall (i) make public announcement in the same newspapers in which this DPS has been published; and (ii) simultaneously notify to SEBI, BSEand the Target Company at its Registered Office. Such revision would be done in compliance with other formalities prescribed under SEBI (SAST) Regulations, 2011.

8) If the Acquirers acquire Equity Shares of the Target Company during the period of twenty-six weeks after the tendering period at a price higher than the Offer Price, the Acquirers shall pay the difference between the highest acquisition price and the Offer Price, to all shareholders whose shares have been accepted in the Offer within sixty days from the date of such acquisition. However, no such difference shall be paid in the event that such acquisition is made under another Open Offer under Regulations, or pursuant to SEBI (Delisting of Equity Shares) Regulations, 2021, as amended, or open market purchases made in the ordinary course on the Stock Exchange, not being negotiated acquisition of shares of the Target Company in any form.

V. FINANCIAL ARRANGEMENTS:

1) The total funds required for the implementation of the Offer (assuming full acceptance), i.e., for the acquisition of 87,05,800 fully paid-up Equity Shares of face value ₹10 each at a price of ₹15 per Equity Share is ₹13,05,87,000 (**"Maximum Consideration"**).

2) In accordance with Regulation 17 of SEBI (SAST) Regulations, 2011, the Acquirers have opened a Cash Escrow Account under the name and style of **"OPEN OFFER-OPL-ESCROW ACCOUNT" ("Escrow Account")** with ICICI Bank Limited (**"Escrow Banker"**) bearing account number 000405140870 and deposited an amount of ₹3,42,00,000, in cash, being 26.19% of the Maximum Consideration. The Acquirers have authorized the Manager to the Offer to operate and realize the value of the Escrow Account in terms of the Regulations. The cash deposit in the Escrow Account has been confirmed vide Certificate dated March 01, 2023 issued by the Escrow Banker.

3) The Acquirershave adequate financial resources and have made firm financial arrangements for implementation of the Open Offer, in terms of Regulation 25(1) of the SEBI (SAST) Regulations, 2011. The Open Offer obligation shall be met by the Acquirers through their own resources and no borrowings from any bank and/or financial institution are envisaged. CA Mukesh A Taunk (Membership No.: 038008), Proprietor, M/s M A Taunk & Co., Chartered Accountants (FRN: 004334S) having his office at #401, Raghunath Apartments, 4-3-65/1/24 Sultan Bazar, Hyderabad - 500095, Contact No. is +91 9440422941 and Email ID is mukeshtaunk@yahoo.com has certified vide certificate dated February 27, 2023 that sufficient resources areavailable with the Acquirers for fulfilling the obligations under this 'Offer' in full..

4) Based on the above, the Manager to the Offer is satisfied, (i) about the adequacy of resources to meet the financial requirements of the Offer and the ability of the Acquirers to implement the Offer in accordance with the SEBI (SAST) Regulations, 2011; and (ii) that firm arrangements for payment through verifiable means are in place to fulfill the Offer obligations.

VI. STATUTORY AND OTHER APPROVALS REQUIRED FOR THE OFFER:

1) As of the date, to the best of the knowledge of the Acquirers, there are no Statutory Approvals required by the Acquirers to complete the underlying transaction and this Open Offer, except for the approval of the Shareholders of the Target Company for the proposed Preferential Issue. In case, if any Statutory Approval(s) are required or become applicable at a later date before the closure of the Tendering Period, this Open Offer shall be subject to the receipt of such Statutory Approval(s). The Acquirers shall make the necessary applications for such Statutory Approvals.

2) In the event of non-receipt of any of such Statutory Approvals which may become applicable prior to completion of Open Offer are not received, for reasons outside the reasonable control of the Acquirers, the Acquirers shall have the right to withdraw this Open Offer in accordance with the provisions of Regulation 23(1) of the SEBI (SAST) Regulations, 2011.

In the event of withdrawal of this Offer, the Acquirers (through Manager to the Open Offer) shall issue a Public Announcement within two (2) working days of such withdrawal stating the grounds for the withdrawal in accordance with Regulation 23(2) of the SEBI (SAST) Regulations, in the same newspapers in which this DPS has been published and copy of such Public Announcement will also be sent to SEBI, Stock Exchange(s) and to the Target Company at its Registered Office.

3) In case of delay in receipt of any Statutory Approval(s), pursuant to Regulations 18(11) of the Regulations, SEBI may, if satisfied, that delay in receipt of requisite Statutory Approval(s) was not attributable to any willful default, failure or neglect on the part of the Acquirers to diligently pursue such approvals, may grant an extension of time for the purpose of the completion of this Offer, subject to Acquirers agreeing to pay interest for the delayed period, provided where the Statutory Approval(s) extend to some but not all Equity Shareholders, the Acquirers has the option to make payment to such Shareholders in respect of whom no Statutory Approval(s) are required in order to complete this Open Offer. Further, in case the delay occurs on account of wilful default by the Acquirers in obtaining any Statutory Approval(s) in time, the amount lying in the Escrow Account will be liable to be forfeited and dealt with pursuant to Regulation 17(10)(e) of the Regulations.

4) If the holders of the Equity Shares who are not persons resident in India (including NRIs, OCBs and registered FPIs and FIIs require any approvals (including from Reserve Bank of India (**"RBI"**), the Foreign Investment Promotion Board or any other regulatory body) in respect of the Equity Shares held by them, they will be required to submit such previous approvals, that they would have obtained for holding the Equity Shares, to tender the Equity Shares held by them in this Open Offer, along with the other documents required to be tendered to accept this Open Offer. In the event such approvals are not submitted, the Acquirers reserves the right to reject such Equity Shares tendered in this Open Offer.

VII. TENTATIVE SCHEDULE OF ACTIVITIES PERTAINING TO THE OFFER:

Nature of Activity	Day and Date
Date of the Public Announcement	Monday, February 27, 2023
Date of publishing the Detailed Public Statement	Monday, March 06, 2023
Last date for filing of Draft Letter of Offer with SEBI	Tuesday, March 14, 2023
Last date of a Competing Offer	Wednesday, March 29, 2023
Latest date by which SEBI's observations will be received	Monday, April 10, 2023
Identified Date*	Wednesday, April 12, 2023
Last date by which the Letter of Offer will be dispatched to the Shareholders *(Except the Acquirers and the existing Promoters)* as on the Identified date	Thursday, April 20, 2023
Last date by which the recommendation of the committee of Independent Directors of the Target Company will be given and published	Monday, April 24, 2023
Last Date for revising the Offer Price/number of shares	Tuesday, April 25, 2023
Date of Public Announcement for Opening the Offer	Wednesday, April 26, 2023
Date of Commencement of the Tendering Period (**"Offer Opening date"**)	Thursday, April 27, 2023
Date of Closing of the Tendering Period (**"Offer Closing date"**)	Friday, May 12, 2023
Last date for communicating rejection/acceptance and payment of consideration for accepted Equity Shares/credit of unaccepted shares to demat account	Friday, May 26, 2023

**Identified Date is only for the purpose of determining the names of the Public Shareholders (except the Acquirers and the existing Promoters) as on such date to whom the Letter of Offer will be sent. It is clarified that all the Public Shareholders (registered or unregistered) of the Target Company, are eligible to participate in this Offer any time during the tendering period of the Offer.*

VIII. PROCEDURE FOR TENDERING THE SHARES IN CASE OF NON-RECEIPT OF LETTER OF OFFER:

1) Persons who have acquired Equity Shares but whose names do not appear in the register of members of the Target Company on the Identified Date i.e., the date falling on the 10th Working Day prior to the commencement of Tendering Period, or unregistered owners or those who have acquired Equity Shares after the Identified Date, or those who have not received the Letter of Offer, may also participate in this Offer. Accidental omission to send the Letter of Offer to any person to whom the Offer is made or the non-receipt or delayed receipt of the Letter of Offer by any such person will not invalidate the Offer in any way.

2) In the event that the number of Equity Shares validly tendered by the Public Shareholders under this Offer is more than the number of Equity Shares agreed to be acquired in this Offer, the Acquirers shall accept those Equity Shares validly tendered by such Public Shareholders on a proportionate basis in consultation with the Manager to the Offer.

3) The Open Offer will be implemented by the Acquirers subject to applicable laws, through the stock exchange mechanism made available by the stock exchanges in the form of a separate window ("Acquisition Window"), as provided under the SEBI (SAST) Regulations, 2011 and SEBI circular bearing number CIR/CFD/POLICY/CELL/1/2015 dated April 13, 2015, as amended from time to time, read with the SEBI circular bearing number CFD/DCR2/CIR/P/2016/131 dated December 09, 2016, as amended from time to time (**"Acquisition Window Circulars"**) issued by SEBI. In such case:

(a) BSE Limited, Mumbai (**"BSE"**) shall be the Stock Exchange for the purpose of tendering the Equity shares in the Open Offer.

(b) The Acquirers will appoint a registered broker as a Buying Broker for the purpose of this Open Offer through whom the purchases and settlements on account of the Offered Shares tendered during the tendering period under this Open Offer shall be made.

All the Public Shareholders, holding Equity Shares whether in dematerialized form or physical form, registered or unregistered, are eligible to participate in this Offer at any time during the Tendering Period for this Offer.

All Public Shareholders who desire to tender their Equity Shares under the Offer would have to intimate their respective stock brokers (**"Selling Broker"**) within the normal trading hours of the secondary market, during the Tendering Period.

4) As per the provisions of Regulation 40(1) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, as amended and SEBI's press release dated December 3, 2018, bearing reference no. PR 49/2018, requests for transfer of securities shall not be processed unless the securities are held in dematerialised form with a depository with effect from April 01, 2019. However, in accordance with the circular issued by SEBI bearing reference number SEBI/HO/CFD/ CMD1/CIR/P/2020/144 dated July 31, 2020, shareholders holding securities in physical form are allowed to tender shares in an open offer. Such tendering shall be as per the provisions of the SEBI (SAST) Regulations. Accordingly, Public Shareholders holding Equity Shares in physical form as well are eligible to tender their Equity Shares in this Open Offer as per the provisions of the SEBI (SAST) Regulations.

5) Equity Shares should not be submitted/tendered to the Manager to the Open Offer, the Acquirers or the Target Company.

6) The Draft Letter of Offer would be available on the website of SEBI i.e., www.sebi.gov.in.

IX. THE DETAILED PROCEDURE FOR TENDERING THE SHARES IN THE OFFER WILL BE AVAILABLE IN THE LETTER OF OFFER.

X. OTHER INFORMATION:

1) For the purpose of disclosures in this DPS relating to the Target Company, the Acquirershaverelied on the publicly available information and information provided by the Target Company and have not independently verified the accuracy of details of the Target Company. Subject to the aforesaid, the Acquirers accepts the responsibility for the information contained in the Detailed Public Statement and also for the obligations of the Acquirers laid down in the SEBI (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments made thereof.

2) Pursuant to Regulation 12 of the Regulations, the Acquirers have appointed Mark Corporate Advisors Private Limited as Manager to the Offer.

3) The Acquirers have appointed Venture Capital and Corporate Investments Private Limited, as Registrar to the Offer having Registered Office at 12-10-167, Bharat Nagar Hyderabad - 500018, Contact No.: +91 4023818475/8476, Email ID: pvsrinivas@vccipl.com, Investor Grievance Email ID: investor.relations@vccipl.com; Contact Person: Mr. P V Srinivas Rao, SEBI Reg. No.: INR000001203..

4) In this DPS, any discrepancy in any table between the total and sums of the amount listed is due to rounding off and/or regrouping.

5) This DPS and the PA will also be available on the website of SEBI i.e., www.sebi.gov.in.

Issued by Manager to the Offer:

MANAGER TO THE OFFER

MARK

MARK CORPORATE ADVISORS PRIVATE LIMITED
CIN: U67190MH2008PTC181996
SEBI Regn No.: INM000012128
404/1, The Summit Business Bay, Sant Janabai Road (Service Lane), Off Western Express Highway, Vile Parle (East), Mumbai-400 057.
Contact Person: Mr. Manish Gaur | **Tel. No.:** +91 22 2612 3208
Email ID: openoffer@markcorporateadvisors.com
Website: www.markcorporateadvisors.com

For and on behalf of the Acquirers

Sd/- Sunil Vishram Chawda ("Acquirer 1")	Sd/- Manoj Sunil Chawda ("Acquirer 2")	Sd/- Aakanksha M. Chawda ("Acquirer 3")	Sd/- Raghavender Rao Kanuganti ("Acquirer 4")
	Signed by duly constituted Power of Attorney holder, Sunil Vishram Chawda	*Signed by duly constituted Power of Attorney holder, Sunil Vishram Chawda*	

Place: Hyderabad
Date: March 06, 2023

Raka

జీవితం వయా కవిత్వం

"నిరంకుశ పాలనకు నిలువునా
సమాధి కట్టిన రోజు
తెలంగాణ జాతి యావత్తు
హర్షించిన రోజు
నిజాం చెర నుండి
భారత్లో కలిసిన రోజు" గురించి ఉద్వేగంతో కవిత్వం రాస్తున్నాడు బైతి దుర్గయ్య. రాయప్రోలు సుబ్బారావులా దేశభక్తి గురించో, కృష్ణశాస్త్రిలా అవ్యక్త ప్రేయసి గురించో, 'మో'లా మార్మికంగానో కవిత్వం రాయకుండా బైతి దుర్గయ్యకు Date and events తో ఏం పని? పోరాటాల గురించి, విలీనాల గురించి విభజనల గురించి ఏంయావ? ఉత్తుంగ తరంగంలా చిందులేస్తున్న నయా దేశభక్తి గురించో, వెలిగిపోతుందంటున్న భారత్ గురించో నిజం చేస్తానంటున్న పాలకుల make in India గురించో కాకుండా ఒక తెలంగాణా కవి సెప్టెంబరు 17 గురించి, జూన్ 2 గురించి ఎందుకాలోచిస్తాడు? చరిత్రలో వెనక్కు నడిచి 1969 గురించి 1956 గురించి, 1323 గురించి ఎందుకు స్మరించుకుంటాడు? ఎందుకంటే...

తెలంగాణా సమాజం ఒక ప్రయోగశాల. తెలంగాణ ప్రజలది అభద్రతా జీవనం. ఇక్కడి కవి కూడా అంతే ! ఇక్కడి కవి ప్రజల మనిషి. ఒక హన్మంతు, దాశరథి, కాళోజీ, గోరటి వెంకన్న లాగానే దుర్గయ్య కూడా ఇక్కడి చరిత్ర కుదిపిన కుదుపులను ఆకళింపు చేసుకొని ప్రజల పక్షం వహించిన వాడు. మలిదశ ఉద్యమంలో సకల జనులతో నడిచినవాడు. అందుకే ఇక్కడి యువతకు విద్యాబుద్ధులతో పాటు పోరాటపు దారులు చూపిన ఉస్మానియానూ సంభోదిస్తూ ....

"ఉవ్వెత్తున లేచిన ఉద్యమ కెరటాలకు
పురుడు పోసిన గడ్డ
ఉన్నత విద్యాస్థాయిని విశ్వవీధుల్లో
నిలిపిన జయకేతనం
చరిత్ర గమనాన్ని తిరగరాసిన మేధావులను
అందించిన చదువులమ్మ గుడి
దేశాన్ని ఏలే నాయకులకు ఓనమాలు
దిద్దించిన రాజకీయ బడి" అని సహేతుకంగా సలాం చేస్తాడు. అందుకే ఆయన కవిత్వంలో స్పష్టత, సూటి దనం ఉంటుంది. కవిత్వం మార్మికంగా ఆలోచనాత్మకంగా, గవేషణానంతరం వ్యక్తమయ్యేదిగా ఉండాలనే కొందరి పాశ్చాత్య విమర్శకులకు భిన్నంగా ఉంటుంది. చంధస్సుకు మాత్రలకు సూత్రాలు, నిబంధనలు నిర్వచనాలకు దుర్గయ్య ఒదగడు. Poetry is the Language of imagination అన్న హజిట్ నిర్వచనాన్ని దృష్టిలో పెట్టుకొని చూసినపుడు 41 కవితలున్న ఈ సంపుటిలో కవి ఊహాస్థాయి కవిత్వ పాఠకులకు అత్యంత సులభంగా అందుతుంది. ఊహాశక్తి ప్రకటనమే కవిత్వమన్న షెల్లీ మాట ఇక్కడ గుర్తుకు వస్తుంది.

క్లుప్తత, స్పష్టత బైతి దుర్గయ్య కవిత్వ లక్షణాలు. ఆయన మొదటి కవితా సంపుటి అక్షర సేద్యం,ప్రస్తుత సంపుటి 'అలుకు మొలకలు' ఈ విషయాన్ని స్పష్టం చేస్తాయి .41 కవితలలో ప్రతి కవిత 20-25 పాదాలకు లోపు ఉంటుంది. వాడుక భాషలోనే కవిత్వం ప్రజలకు చేరుతుందనే ప్రగాఢమైన నమ్మకమున్న ఆధునిక కవులందరి లాగానే దుర్గయ్య కూడా నిత్యవ్యవహార భాషలో కవిత్వం రాసాడు. స్థానీయత దుర్గయ్య కవిత్వంలోని మరొక ప్రధాన లక్ష్యం. 'అలుకు బోనం' అనే కవిత తెలంగాణ రైతు కుటుంబానికి మాత్రమే సంబంధించిన వస్తువు. బోరు బావుల మీద రాసిన కవిత, బతుకమ్మ మీద రాసిన రెండు కవితలు, కొమురెల్లి మల్లన్న మీద రాసిన కవిత ఈ కోవలోకి వస్తాయి. వస్తు వైవిధ్యం ఈ సంకలనంలో మరొక ఎన్నదగిన లక్ష్యం.



ఉగాది పర్వదినం సందర్భంగా రాసిన కవితలు, రైతుల దైన్యం మీద, బాలకార్మికుల గురించి, మాతృమూర్తి గురించి ఇంకుడు గుంత, చెరువుల పూడిక, బాల్యం, చెట్ల పెంపకం, భార్య, ఆడపిల్ల, అర్థం లేని కౌమారపు ప్రేమల మీద, రక్తదాన ఆవశ్యకత మీద, స్నేహం, ఓటు విలువ వంటి విభిన్న వస్తువుల మీదనే కాకుండా రోబోట్ ల మీద కూడా కవిత్వం ఉంది. రవాణా ఖర్చులు లేక భార్య శవాన్ని మైళ్ళ కొద్ది దూరం మోసు కెళ్లిన ఆదివాసీ కవిత కళ్ళనీళ్ళు పెట్టిస్తుంది. దుర్గయ్య కవిత్వంలో గతంలో ఎక్కడాలేని అభివ్యక్తులున్నాయి

"ఆనంద వందనంతో
పురిటి నొప్పులు భరించి
జగతికి కొత్త జీవినందించే
పుడమి దేవత జనని"
(మరువలేని మమకారం)



"నీ ఇంటి పేరు మార్చుకున్నావు
ఈ ఇంటి రూపమే మార్చావు
తీర్చలేని రుణం నీది
విడదీయలేని అనుబంధం నీది"

తెలంగాణ మౌళికతను, సిద్ధిపేట చైతన్యాన్ని ఒంట బట్టించుకున్న కవి దుర్గయ్య. ఈయన యువకుడే కాని ఈయన జీవిత గమనంలోని మలుపులు ఆశ్చర్య కరమైనవి. గొర్రెల కాపరుల కుటుంబానికి చెందిన దుర్గయ్య ప్రతికూల పరిస్థితులలోనే పాఠశాల విద్య పూర్తి చేసి ఇంటర్ చదువుచుండగానే చెన్నై వెళ్ళి ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ నుంచి దర్శకత్వ విభాగంలో శిక్షణ పొందాడు. సినిమా దర్శకుడు కావాలనే కోరికను తీర్చుకోలేని దుర్గయ్య కవి అయ్యాడు.

(ఇల్లాలికి ప్రేమతో)

"నాన్నా! ఒక్క జన్మనివ్వు
తల్లినై నీ రుణం తీర్చుకుంటా"
(నాన్నా ఒక్క జన్మనీవ్వు)
"కంటికి కనిపించేవన్నీ
నిజాలు కావు



- డా॥ ఏనుగు నరసింహారెడ్డి
కవి, డిప్యూటీ కలెక్టర్

ప్రేమ మత్తులో మూసిన
అమాయక నేత్రాలు
తెరుచుకోవడం
అంత తేలికేమి కాదు"
(కనిపించే నిజం)

'వనితా ఆలోచించు' అనే మరొక కవిత స్త్రీ పుట్టిన దగ్గరి నుంచి వృద్ధాప్యం వరకు ఎదుర్కొనే ఈసడింపుల్ని అతి ధైర్యంగా, తక్కువ పాదాలలో చిత్రిస్తుంది. స్త్రీల మీద రాసిన కవితల్లో కవి దుర్గయ్యలోని సృజన స్పష్టంగా బయటికి వచ్చింది.

తెలంగాణ మౌళికతను, సిద్ధిపేట చైతన్యాన్ని ఒంట బట్టించుకున్న కవి దుర్గయ్య. ఈయన యువకుడే కాని ఈయన జీవిత గమనంలోని మలుపులు ఆశ్చర్య కరమైనవి. గొర్రెల కాపరుల కుటుంబానికి చెందిన దుర్గయ్య ప్రతికూల పరిస్థితులలోనే పాఠశాల విద్య పూర్తి చేసి ఇంటర్ చదువుచుండగానే చెన్నై వెళ్ళి ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ నుంచి దర్శకత్వ విభాగంలో శిక్షణ పొందాడు. సినిమా దర్శకుడు కావాలనే కోరికను తీర్చుకోలేని దుర్గయ్య కవి అయ్యాడు. హిందీ ఉపాధ్యాయుడయ్యాడు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను రాబట్టడానికి వినూత్న కార్యక్రమాలు రూపొందిస్తూనే మరొకవైపు సామాజిక సమస్యలే ఇతివృత్తాలుగా రచనా వ్యాసంగం కొనసాగిస్తున్నాడు.

తెలంగాణ కవిత్వం, జీవితం పోరాటం నుంచి మాత్రమే వచ్చింది. వస్తుంది. చావు తప్పదన్నప్పుడు చంపి చావుమింక అన్నాడు నీలా జంగయ్య. యాత గుండెల మీదికి ఒరిగినప్పుడు నిద్రల్ని మింగేసిన మోటబాయి చప్పుడు విన్న యం.వెంకట్ ఇప్పటి కవి. మనం చేసుకుంటున్న సంబరాల్లో కనిపించని సకల జనుల్ని యాది చేసుకుండు అమ్మంగి. అందరం కలిసి అతన్నో అభిమన్యున్ని చేసినం అని రైతు కోసం వేదన చెందుతడు ఎన్.గోపి. ఇలాంటి గుర్తుతెచ్చుకోదగిన వాక్యాలు దుర్గయ్య కలం కూడా సృజించాలి. దుర్గయ్య కవిత్వం మరింత పదునెక్కుతుందని, పదునెక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...

11న "శ్యామ" ఆవిష్కరణ

రవీంద్రనాథ్ టాగోర్ కవిత్వ తెలుగు అనువాదం "శ్యామ" పుస్తకాన్ని మార్చి 11 శనివారం సాయంత్రం 4 గంటలకు కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత డా॥పాపినేని శివశంకర్ గుంటూరు బృందావన్ గార్డన్స్‌లోని అన్నమయ్య గ్రంథాలయ ప్రాంగణంలో ఆవిష్కరిస్తారు. కాట్రగడ్డ దయానంద్ అధ్యక్షత వహించే ఈ సభలో కవిత్వ అనువాదకులు కందిమళ్ళ శివప్రసాద్, డా॥భూసురపల్లి వెంకటేశ్వర్లు, శ్రీరామకవచం సాగర్, డా॥ ఆరేటి కృష్ణ కుమారి, డా॥రావి రంగారావు వక్తలుగా పాల్గొననున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

సాహితీ వార్తలు

12న స్ఫూర్తి పురస్కారాలు

వసుంధర విజ్ఞాన వికాస మండలి 30 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో సేవలందిస్తున్న కొంతమందికి స్ఫూర్తి పురస్కరాలను అందించనున్నారు. ఈ నెల 12న రవీంద్రభారతిలో నిర్వహించే వార్షికోత్సవంలో ఈ పురస్కరాలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక మోహన్, వారాల ఆనంద్, భళ్లమూడి రాంప్రసాద్, మేజిక్ రాజా, దేవి లక్ష్మినర్సయ్య, డాక్టర్ రాయినవేన రమేశ్, దాస లక్ష్మి, గుడికందుల భూమయ్య, అరికెపూడి రఘు, గోపాల్‌రెడ్డి, పొరెడ్డి అశోక్, బేబీ సంహిత, ఆకుల శ్రీధర్, మాల్యాల శ్రీనివాస్ పురస్కారాలు అందుకోనున్నారు.

'గ్రంథాలయం' కవితలకు ఆహ్వానం

'జ్ఞానదీపం-గ్రంథాలయం' పేరుతో పాలపిట్ట బుక్స్ -లీడ్ లైబ్రరీ ఆధ్వర్యాన గ్రంథాలయం ఇతివృత్తంగా కవితలను ఆహ్వానిస్తున్నారు. ఎన్నుకున్న కవితలతో ఒక కవితా సంకలనం ప్రచురించాలని సంకల్పించారు. ఆసక్తి కలిగిన వారు మార్చి 30, 2023లోగా palapittabooks@gmail.com లేదా kasula.ravikumar8@gmail. com మెయిల్స్‌కు పంపవచ్చు. లేదా పోస్టులో పంపాలనుకునే వారు పాలపిట్ట బుక్స్, ఫ్లాట్ నెం॥ 2, ఎం.ఐ.జి-2, బ్లాక్-6, ఏపిహెచ్‌బి, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500044. చిరునామాకు పంపవచ్చు. వివరాలకు 9490099327, 7981068048 నంబర్ల నందు సంప్రదించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.

విజయ తపస్సు

ఏం సాధించాలి అనే ప్రశ్న
సమాజాన్ని అధ్యయన పరిచే
నాగరికతలో వెల్లువెత్తున విరిసే
కొబ్బరి చీపితో తాడు నేసినట్లు
విజ్ఞాన ఆలోచన వడబోసినట్లు
విజయం కోసం అంతర్గత అన్వేషణతో..
పట్టుదల వదలని ప్రశ్న వెంటాడుతుంది

లక్ష్యం మిళిత భాగమై కక్షలు దాటి
చెట్టుకొమ్మపై నిషిధ రాత్రుల్లో
రైలు పట్టాలపై ఎక్స్‌ప్రెస్‌లా వెళ్తుంటాయ్
వినోదానికి అలవాటు పడ్డ దేహాలు
ఓటమి జీర్ణించుకోలేక
కన్నీళ్లు ఉండలేక ఉండవు
ఆశయాలు ఆచరణలేని
సదువు అపహాస్యం చేస్తూ
చతుర్భుజ బూడిద వర్ణంలా ఉంటాడు
కష్టాల కుస్తీలకు జేజేలు
ఎటు దాపరిస్తుందో తెలియని కొత్త మజిలీ..

తిర్యగ్ రేఖలా తిరుగుతూ ఉండి
ఎర్త్ మువర్ లా నిలబడి
పరివర్తన అపసవ్యంలా ఉంటాడు
ఏమి చేయాలో బేరీజు వేస్తూ
గాయాలను వెతుక్కుంటూ
నిప్పు రాజుకున్నట్లు విజయ అంతరంగాన్ని
సదువే ధ్యాసై అడుగు వేస్తాడు
వంతెనలా సౌందర్యవంతమైన మార్గాన్ని
కన్నీళ్లను అమ్ముకున్న విజయ తపస్సుని
సాధించే ప్రశ్న అణువణువునా
వర్తమాన అంతరంగంలో ఉంటది
సదువు వెంట ఉండి నడిపిస్తాయి
ఎన్నో అవరోధాలా నడి ఒడ్డున
వేధిస్తున్న కాలానికి ప్రశ్న అవసరం

నాటు కొడవలిలా సదువును సానబట్టి
వెతుక్కున్న విజయానికి గమ్యం సదువు
అన్ని వేళ్లపై లెక్కిస్తే రెక్కలకు కాళ్లు తొడిగిస్తే
ప్రతి ప్రశ్నకు నిరాశా నిస్పృహ లేకుండా
ప్రశ్న నినదించే విజయపథంతో వెలుగునింపే
పిడికిలి బిగించి ముందు ఉంటది
సమస్య పరిష్కారానికి ప్రశ్న విజయసంకేతం..!!

- గోపికృష్ణ బూరుగు
7995892410

సక్లముక్లం పెట్టుకొని

మాపటిపొద్దుకి పొలంకాడికెళ్ళచ్చె కొడుకులకోసం...
కొప్పెరకింద మంటవెట్టి నీళ్లేచ్చవెట్టేది అమ్మమ్మ.....
బర్లచ్చే యాల్లకు కుడిదికుండల తవుడేసి
దుడ్డేల్ని కొట్టంల కట్టేసి గడ్డేసేది...
సీకటి వడితే పిల్లచ్చి కోళ్ళన్నందుకవోతదని
ఎలుగున్నప్పుడే గూడుకిందేసి కమ్మేది...
సందెవడుతందని పెద్దర్వాజ తలుపులు తీసి పెట్టి
కందిల గాస్ నూనె పోసి....
నెరివడచ్చే కొడుకుల కోసం
జొన్నరొట్టెలు చేసి ఉడుకన్నం తయారుంచేది.....
నూతికాడ తోడి వెట్టిన ఎచ్చటి నీళ్ళు
పెయ్యి మీద వడంగనే
పొద్దాక పడ్డ కట్టమంత ఆ నీళ్ళల్ల కొట్టుకుపోయేది.....
అన్నం గిన్నెలు తెచ్చి నడిట్లవెడితే....
సక్లముక్లం పెట్టుకొని అందరు పళ్ళెం ముందు కూకొని...
అంటు కిందపోకుండ అంగి అన్నం తినేది...
కచ్చిరింట్ల నవారు మంచమాన్ని
కాళ్ళకట్టకు దుప్పట్లు ఎస్కోని ..
కన్నట్టుకునే దాకా కడుపు నిండా మాట్లాడుకొని, మలస్క పంటే....
పొద్దుగాల్తే లేశి ఏ పని చేసుడోనని ఆరాటమే తప్పా...
ఎంత సంపాదిస్తాన్నమనే ఆలోచన లేనోల్లే
పల్లెటూరోల్లు....
కూడబెట్టింది ఏమన్న ఉన్నదా అంటే
ఇంటెన్క ఉప్పునీళ్ళ బాయి....
సాయవాండ్ల పొయ్యి....
సంసారం పెద్దగ చేసుడంటే
పైసలు ముల్లెలు కట్టుడు కాదట..
నియతిగ బతుకుడట...
పాలోల్ల దగ్గర తలెత్తుకొని బజార్ల నడ్సుడట.....

- తుమ్మల కల్పన రెడ్డి,
9640462142

పదాలకు పూల పరిమళాలద్దిన కవిత్వం - చిగురించిన చెట్టు

తెలుగు సాహితీ వనంలో తనదైన ప్రత్యేక శైలితో ముందుకు రానిస్తున్న కవయిత్రి జవేరియా కలం నుంచి జాలువారిన అక్షర కవితా ప్రవాహం చిగురించిన చెట్టు. కవిత్వం రాసినట్టుగా లేదు. అమృత ప్రాయమైన అక్షరాలను ప్రతి చిగురాకులో మొలిపించినట్టుగా, పదాలకు పూల పరిమళాలు అద్దినట్టుగా, వాక్యాలు నెమలి నాట్యాన్ని మరిపించినట్టుగా, మాయమైన మనిషి జాడను వెతుకుతున్నట్టుగా, కవిత్వసారం భూసారాన్ని మించినట్టుగా, ధిక్కార స్వరాన్ని నలు దిక్కులకు వినిపించినట్టుగా, ఫలాలు మంచిని పంచినట్టుగా, ఆకులు ఆశా దీపాన్ని వెలిగించినట్టుగా, అభివృద్ధి పేరుతో వేర్లను పెకిలించి, కార్లకు దారి పరుస్తున్న వ్యవస్థను కోటి గొంతులతో హెచ్చరించినట్టుగా ఉంది. చెట్టు నీడను మరచి సెల్‌ఫోన్ జాడలో పరిభ్రమిస్తున్న మనుషులను కచ్చితంగా సంస్కరించే కవిత్వం చిగురించిన చెట్టు.

వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలు అయిన జవేరియా సరళమైన పదాలతో పదునైన భావాలు పద పదములో పలికించారు. వీరిది నీతిని నిలబెట్టి అవినీతిపై పోరాడే దమ్మున్న కవిత్వం రాయి పడగానే తల ముడుచుకునే తాబేలు లాంటి సమాజంలో అన్యాయంపై పోరాడే ధైర్యం ఉన్న కవిత్వం, మందుగుండు లాంటి అక్షర తూటాలు పేల్చే అసలు సిసలైన కవిత్వం. అన్నం తినడం మానేసి యువత గుట్కాలు మింగుతుంటే ముచ్చెమటలతో గుండె ఆగిపోతుంది అంటూ మాతృ ప్రేమను ప్రకటిస్తూ, మాతృభూమి ప్రేమని చూపిస్తున్న మహోన్నత వ్యక్తిత్వం నింపుకున్న నిండైన నిండు ప్రేమ తనది.

నిత్య సత్యాన్వేషణ చేసే జవేరియా అబద్ధాలపై అప్రకటిత యుద్ధం ప్రకటిస్తుంది. అబద్ధాలతో సహజీవనం చేస్తున్న సమాజంలో ఆచితూచి అడుగులు వేయాలని కరోనా వైరస్ కంటే కల్తీ వ్యక్తులే ప్రమాదమని హితబోధ చేస్తుంది. నిజాన్ని నిలువెత్తు శిలువ వేసిన ఈ వ్యవస్థలో అపాయం తప్పించే ఉపాయాన్ని తన సత్యాన్వేషణ కవితలో చెబుతుంది.

కవిత్వం అంటే అక్షర కుదింపుకాదు జీవితమదింపు. జీవితమంటే ఇదేనా అనే కవితలో లోతైన జీవిత తాత్వికతను బంధించి "బుద్ధి లేని వాడికి ఎద్దు దొరికితే ఎద్దు ఉన్న వాడికి ఏమో బుద్ధి లేకుండా పోయింది" అనే అక్షరాలు చమత్కారంగా ప్రయోగించి పాఠకుల హృదయాలను ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

అరచేతిలో వైకుంఠం అనే కవితలో సెల్‌ఫోన్ సామాజిక జీవనంపై చూపిస్తున్న ప్రభావం చక్కగా కవిత్వీకరించారు. పిల్లలు సైకిల్ ట్యూబ్‌తో ఆడుకునేవారు నేడు యూట్యూబ్‌కు అతుక్కు పోయారు. గూగుల్ గురువైన ఈ రోజుల్లో మనిషిని పుస్తకానికి దూరం చేసి ఫేస్‌బుక్‌కి దగ్గర చేశారు.

సూది మందు అనే కవితలో కరోనా నేర్పిన పాఠాలను గురించి మూతికి మాస్కు ధరించి చేతికి శానిటైజర్ పూసుకున్న విధానం గురించి చక్కగా అక్షరాల్లో బంధించారు. "ఆరడుగుల దూరాన్ని పాటించే నేను ఆమడ దూరం ఉండమంటూ సైగలతోనే అందర్నీ అప్రమత్తం చేస్తాను." భయానక దృశ్యాన్ని అక్షర ఫొటోగ్రఫీతో చూపించారు.



విజయం వరిస్తుంది అంటూ యువతకు కొండంత భరోసానిస్తూ ప్రకృతి సత్యాలను రుజువుగా చూపిస్తుంది. కన్నీరు కార్చే హృదయాలకు కాంతి దీపం వెలుగులు పంచుతుంది. "కదం తొక్కిన ప్రతిచోట కదన రంగాన్ని తలపిస్తున్నావు" అంటూ ఉద్యమ స్ఫూర్తిని నింపుతుంది. కవిత్వం అంటే కత్తుల అలికిడి ఎత్తిన పిడికిలి కదా. జవేరియా కవిత్వం ఓ నిశ్శబ్ద విప్లవం.

చిగురించిన చెట్టు అనే శీర్షికతో రాసిన కవిత శిఖరాగ్ర అంచులకు చేరింది. పదాలకు పదును పెట్టి ఆలోచనలు అక్షర ఆయుధాలుగా మలిచిన తీరు అమోఘం. మానవత్వపు పరిమళాలు, మట్టి సువాసనలు కలగలిపిన కవిత్వం చిగురించిన చెట్టు. "మోడు బారిన మనిషి జీవితం ఇప్పుడు చెట్టులా చిగురిం చాలి మానవత్వం లేని



విజయం వరిస్తుంది అంటూ యువతకు కొండంత భరోసానిస్తూ ప్రకృతి సత్యాలను రుజువుగా చూపిస్తుంది. కన్నీరు కార్చే హృదయాలకు కాంతి దీపం వెలుగులు పంచుతుంది. "కదం తొక్కిన ప్రతిచోట కదన రంగాన్ని తలపిస్తున్నావు" అంటూ ఉద్యమ స్ఫూర్తిని నింపుతుంది. కవిత్వం అంటే కత్తుల అలికిడి ఎత్తిన పిడికిలి కదా. జవేరియా కవిత్వం ఓ నిశ్శబ్ద విప్లవం.

చోట మనుషుల జాడ తెలియాలి". కవిత్వం అంటే వరవడి కాదు నడవడి. పొడి పదాలతో గుండెల్లో తడి నింపినది జవేరియా కవిత్వం. "ఐక్యమత్యం లోపించినచోట ఏకత్వం అనే మంత్రం చదవాలి" అనే పదాల సమూహం జవేరియా విశాల హృదయానికి తార్కాణం. వ్యక్తి కవిత్వం చూస్తే వారి వ్యక్తిత్వ జాడ తెలుస్తుంది. జవేరియాది చెట్టులా ఎదిగి ఒదిగి ఉన్న వ్యక్తిత్వ కవిత్వం. నిరుపేద జీవితా లలో ఆశల జ్యోతులు నింపే ఆక్సిజన్ లాంటి కవిత్వం.

గుడ్డి దీపం అనే కవితలో పేదరికంపై రాసిన వాక్యాలు చదువుతుంటే బోరున విలపిస్తున్నట్టుగా అనిపిస్తది. అధునాతన సౌకర్యాలు ఎన్ని ఉన్నా పేదరికాన్ని పారదోలే ప్రణాళిక ఒక్కటీ లేదా అని ఆలోచింపజేస్తది. రాతి యుగంలో లేని పేదరికం రాకెట్ యుగంలో ఎందుకు ఎగబాకింది అని ఏడిపిస్తది. అంగారక గ్రహంపై అన్వేషణ కొనసాగుతున్న ఆకలి కేకలు ఎందుకు వినిపిస్తున్నాయని మనసును ప్రశ్నిస్తది. "నిరుపేదవాని పూరి గుడిసెలో గుడ్డి దీపం సైతం ఉండలేక ఇకపె వెలగనంటది. నల్లటి చీకటి నింపి ఆరిపోతుంది" అంటూ పాఠకులను పాలకులను ప్రశ్నిస్తున్నట్టుగా ఉంది. ఈ సమస్యకు సమాధానాలు ఎన్నో చెప్పవచ్చుగాని పరిష్కార మార్గాలు ఒక్కటి లేదా అని గుండె బరువెక్కుతది.

కవిత్వం అంటే పన్నీరు కాదు, కన్నీరు. ఈ కవిత చదువుతుంట నయనాలలో నయాగరా జలపాతమే పొర్లుతున్నట్టు అనిపిస్తది.

అరవై రెండు విభిన్న కవితలు ఉన్న జవేరియా మూడవ పుస్తకం చిగురించిన చెట్టు ప్రతి ఒక్కరి గుండెల్లో పదిల పర్చుకోవాల్సిన పుస్తకం. మస్తిష్కంలో భద్రపరచుకోవాల్సిన పుస్తకం. ఒక్క మాటలో చెప్పాలంటే మానవ జన్యువును ప్రభావితం చేసే ఓ మంచి పుస్తకం.

- సాదే. సురేష్
9441692519, 7013481947

చివరి ప్రేమలేఖ

స్నేహంలో చివరి మజిలీని చేరి
చివరిసారి ప్రేమలేఖ రాయాలి...
మనసుతో కాలక్షేపం చేయకుండా
ప్రేమ మీద చివరిసారి ఓ కాలమ్ రాయాలి...

నటించే ఈ లోకాన
నిజాయితీగా ప్రేమలో జీవించి చావాలి.
బాధను చూపకుండా
కన్నీళ్ళను రాల్చకుండ
నింగీ నేలా ఏకమైయ్యే విధంగా
మమతానురాగాలను వ్యాపింపజేయాలి..

లేదా...!!!
శ్మశానంలో లేచే కమురు కాకుండా
ప్రపంచం మరిచిపోలేని విధంగా
ప్రేమ స్వరూపమై
అందమైన ప్రేమకథకు చమురు కావాలి.
కదపకుండా బంధాన్ని కట్టిపడేసి
కలవకుండా పిలవకుండా కలహాలు లేకుండా
అవ్యక్త ఆత్మసంబంధ ఆరాధనై
ఓ అందమైన ప్రేమకు చివరి ప్రేమలేఖ రాయాలి.

- సయ్యద్ ముజాహిద్ అలీ,
7729929807

కుక్కలున్నాయి జాగ్రత్త..!

విశ్వాసానికి మారుపేరు
బీ వేర్ ఆఫ్ డాగ్ అని బోర్డు
వీరంగం చేసే వీధిశునకాల జోరు

పల్లేయని పట్టణమని తేడా లేదు
భౌ..భౌ.. మని మొరుగుతూ
విచ్చలవిడిగా స్వైరవిహారం

సంరక్షణ నియంత్రణ చర్యలేక
విచక్షణ రహితంగా
కంగారుపెడుతు హడలెత్తిస్తూ
కుక్కగాటుకు బిడ్డల మృత్యువాతలు

సంఖ్య పెరగకుండా
కుటుంబ నియంత్రణకు
సర్కారు శస్త్రచికిత్సల వేటట

పట్టుకొనుటకు దొరకని కుక్కలట
అడ్డు అదుపులేకుండా
వాటిసంఖ్య రేటుకు చోటట

బయటకు వెళితే కుక్కకాటు
చర్మం పై సూది పోటు
గాయాలతో ఆసుపత్రికి రూటు
ఆందోళనతో భయపాటు
దాడులతో బెడద తప్పని గ్రహపాటు
నిర్లక్ష్య ధోరణితో అధికారుల ప్లాట్లు

అధికారుల లోపశాపమై తల్లిదండ్రుల
కన్నీళ్లు విదిల్చే రోజుకి
ఎప్పటికీ చరమగీతం పాడునో !
విశ్వసనీయత
ప్రజల్లో ఎప్పుడు కలుగునో!!

- డాక్టర్ పగిడిపల్లి సురేందరు
8074846063

అవాంఛిత అర్థ విపరిణామం

భాషా శాస్త్రాలకే కాదు
సామాజిక శాస్త్రాలకూ
అనర్థ కాలమిది
అర్థాలు మారిపోతున్నాయి!

అతనో గొప్ప దేశ భక్తుడంటే
ఉప్పొంగి పోవలసిన పని లేదు
అతను ఎవరితో జత గట్టాడో
గమనించాల్సిన అవసరముంది!

అతని జాతీయ వాద ప్రసంగం విని
రోమాలు నిక్కబొడిపించుకోనక్కర్లేదు
ఆవిరైపోతున్న జాతి సంపద కింద
అగ్గెవరు రాజేశారో కనిపెట్టాల్సిన పని ఉంది!

ప్రపంచ ధనికుల జాబితాలో
మనవాడుంటే మీసాలు తిప్పాల్సిన పని లేదు
గుడ్డి వెలుతుర్లో బ్యాంకుల దివాళా తనాన్ని
తడిమి చూసుకోవాల్సిన వేళన్న మాట!

జాతి అభివృద్ధి అంతా
పేక మేడల్లా కూలిపోతున్నా
మేకపోతు గాంభీర్యం వీడడం లేదంటే
మన నెత్తి మీద ప్రమాద సూచిక ఎగురుతున్నట్లే!

హింసను నమ్మిన వాడు
హింసకే బలైనట్లు
కార్పోరేట్ల చంకనెక్కిన వాడు
ఆ ఇనుప కౌగిళ్ళలోనే నలిగిపోతాడు!!

- కోట్ల వెంకటేశ్వర రెడ్డి, 9440233261

దర్వాజ పేజీపై మీ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను, రచనలను darwajapage@ gmail.com కు పంపించగలరు. చిరునామా : దర్వాజ, నవతెలంగాణ, ప్లాట్‌నెం. 21/1, అజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500020

మానవి
సోమవారం 6 మార్చి 2023 www.navatelangana.com



ఈ స్పీడు యుగంలో ప్రతి ఇంట్లోనూ టూ వీలర్లో, ఫోర్ వీలరో ఏదో ఒకటి ఉంటున్నది. ఇంటికి ఒక బండి కాదు మూడు నాలుగు బండ్లు ఉంటున్నాయి. రవాణా సౌలభ్యం కోసం ప్రతి మనిషికి ఒక వాహనం అవసరమవుతున్నది. పిల్లలు కాలేజీలకు పెద్దలు ఆఫీసులకు దూర దూరాలు ప్రయాణించడానికి బండ్లు తప్పనిసరి అవుతున్నాయి. అయితే దీనికీ మన ఆర్ట్‌కూ సంబంధం ఏమిటి అనుకుంటున్నారా? ప్రతి బండికీ టైర్లుంటాయి కదా! ఆ టైర్లు అరిగిపోతే తీసేసి మళ్ళీ కొత్త టైర్లు వేయించుకుంటాం కదా! కొత్త టైర్లు వేయించుకుని పాత టైర్లు పారేస్తాం కదా! ఇక నుంచీ పాత టైర్లు పారేయకుండా కొన్ని కళారూపాలు సృష్టించువచ్చు. కళారూపాలు, వినియోగించుకునే వస్తువులను తయారు చేసుకుందాం. టైర్లతో తయారయ్యే కొన్ని కళాకృతుల్ని మీకు నేర్పిస్తాను. మొదటగా మా ఇంట్లో కొనుక్కున్న బజాజ్ చేతక్, మారుతి 800ల టైర్లను గుర్తు కోసం కళాకృతులుగా మలిచాను. మీరూ మీ జ్ఞాపకాలను పదిలపరుచుకోండి.

పాత టైర్లతో అందంగా



టీపాయ్

ప్రతి ఇంట్లో పంక్చరైపోయినవో, పాడై పోయినవో టైర్లుంటాయి. కాబట్టి వాటితో ఉపయోగపడే వస్తువులు చేసుకుంటే బాగుంటుంది. వీటితో అందమైన టీపాయ్‌లు, కుర్చీలు ఎన్నో తయారు చేసుకుంటున్నారు. అయితే కొద్దిగా కార్పెంటర్‌తో పని ఉంటుంది. టైర్‌ను బాగా కడిగి శుభ్రం చేసి పెట్టుకుని నలుపు రంగు వేసుకొని పెట్టుకోవాలి. టైరుకు పైనొక చెక్క, కిందొక చెక్క వేసి మేకులు కొట్టాలి. కింది చెక్కకు నాలుగు కాళ్ళు పెట్టాలి. దీనికే కొద్దిగా కార్పెంటర్ సహాయం తీసుకోవాలి. ఒకవేళ కాళ్ళు పెట్టకపోయినా బాగానే ఉంటుంది. పిల్లలు కూర్చోవడానికి ముచ్చటగా ఉంటుంది. పిల్లలు కింద కూర్చుని టైర్ టీపాయ్ మీద ప్లేట్లు పెట్టుకొని తినడానికీ లేదా పుస్తకాలు పెట్టుకొని హెూం వర్కులు చేసుకోవడానికి బాగుంటుంది. లేదంటే టైరును శుభ్రం చేశాక మధ్యలో ఖాళీని పాత బట్టల దిండుతో నింపితే బాగుంటుంది. పాత బట్టల్ని దిండుగా కుట్టి టైరు మధ్య భాగంలో ఇమిడేలా సెట్ చెయ్యాలి. టైర్ టీపాయ్‌తో పాటు టైరు కుర్చీలు, టైర్ సోఫాలు కూడా చేసుకోవచ్చు.

పూల కుండీలు



టైర్లను పూల కుండీలుగా కూడా మార్చవచ్చు. దీంతో మన గార్డెన్ అందం పెరుగుతుంది. కొన్ని టైర్లను సేకరించి శుభ్రం చేసి పెట్టుకోవాలి. ఆ తర్వాత ఒక్కో టైర్‌కు ఒక్కో రంగు వేసుకోవాలి. పూర్తిగా ఆరిపోయాక వాటికి కళ్ళు, ముక్కు, చెవులు పెట్టుకుంటే అందంగా ఉంటుంది. ఇలా తయారు చేసుకున్నాక ఈ టైర్లను తీసుకువెళ్ళి గార్డెన్‌లో వరసగా పెట్టాము. ఎలా అలంకరించుకోవాలన్నది మీ ఇష్టం. మట్టిలో వరసగా టైర్లను పెట్టి ఆ టైర్లలో మట్టిని నింపాలి. ఇప్పుడు ఈ మట్టిలో మొక్కల్ని పెంచుకుంటే బాగుంటుంది. కుండీలలో పెంచుకుంటే ఎలా అందంగా కనిపిస్తాయో, ఈ టైర్ల కుండీలలో మొక్కలు పెంచుకున్నా చాలా అందంగా కనిపిస్తాయి. ఈ టైర్లు మొదట్లో తోలు బ్యాండ్లుగా ఉండేవి. ఈ తర్వాత ఇవి ఇనుప బ్యాండ్లుగా మారాయి. వ్యాగన్లు, రైలు వంటి వాటి చక్రాలు ఇనుప బ్యాండ్లుగానే ఉంటాయి. వాహనం మొక్క బరువును చక్రం ద్వారా భూమికి బదిలీ చేయడానికి టైరు ఉపయోగపడుతుంది. అంతే కాకుండా చక్రం ప్రయాణించే రోడ్డు ఉపరితలంపై వత్తిడిని నివారించడానికి కూడా టైరు అవసరం. ఆధునిక టైర్లు సింథటిక్ రబ్బరు, సహజ రబ్బరు, వైర్, కార్బన్ బ్లాక్ వంటి రసాయనిక సమ్మేళనాలతో తయారవుతున్నాయి.

క్యాటర్ పిల్లర్

చెట్లు పెట్టుకున్న గార్డెన్‌లో ఒక క్యాటర్ పిల్లర్‌ను చేసుకోవచ్చు. దీనికి చాలా టైర్లు కావాలి. కాబట్టి మన ఇంట్లో అన్ని టైర్లుండవు కదా! మెకానిక్ షాపులో ఉండే పాడైపోయిన టైర్లను సేకరించవచ్చును. తెచ్చుకున్న టైర్లన్నిటికీ రంగులు



వేసుకోవాలి. రకరకాల రంగులు వేసుకుంటే బాగుంటుంది. బాగా ఎండిపోయాక టైర్లను వరసగా మట్టిలోకి గుచ్చాలి. ఈ టైర్లకు ముందు వైపున ముఖాన్ని, వెనకవైపున తోకనూ పెట్టుకోవాలి. దీనికి గాను చెక్కను గానీ అట్టను గానీ వాడాలి. అట్టను కత్తిరించి రంగులు వేసుకోవాలి. ఆ తర్వాత కళ్ళు, ముక్కు పెట్టి అలంకరించుకోవాలి. క్యాటర్ పిల్లర్ వలె చక్కగా అమిరి గార్డెన్‌కు అందాన్నిస్తుంది. ఇలా తయారు చేసిన వాటిని ఈ మధ్య రీసైక్లింగ్ మ్యూజియంలుగా రూపొందిస్తున్నారు. నట్లు, బోల్టులు, సైకిల్ చైనులు వంటి మెకానిక్ షాపులో పారేసే వాటితో జంతువుల్ని చేస్తున్నారు.

టైర్‌తో షోకేస్‌లా చేద్దాం



ఒక టైరును బాగా శుభ్రం చేసి నలుపు రంగును వేసుకుందాం. బాగా నల్లగా నిగనిగలాడేలా తయారు చేద్దాం. ఈ టైరుకు మధ్యలో మూడు నాలుగు చెక్కల్ని లేదా అద్దాలను అడ్డంగా ఫిక్స్ చేసుకోవాలి. అంటే ఇది బొమ్మలు పెట్టుకునే షోకేస్‌లా ఉపయోగపడుతుందన్నమాట. అడ్డంగా పెట్టిన అద్దాలపై బొమ్మలు పెట్టుకోవచ్చు. ఈ టైర్ మొత్తాన్ని గోడకు తగిలించుకోవాలి.

ద్విచక్ర వాహనం



ఇది నిజమైన ద్విచక్ర వాహనం కాదు. ఆ ఆకారంలో ఉండే పూలకుండీ. దీనికి రెండు టైర్లు ఉంటే చాలు. ఒక ప్లాస్టిక్ టబ్ కూడా అవసరం. ఇళ్ళలో గిన్నెలు కడిగి పెట్టుకోవడానికి, పిల్లల్ని స్నానం చేయించటానికి వాడే టబ్బులు ఉంటాయి. వీటికి ఏమైనా పగుళ్ళు వచ్చినా, చిల్లులు పడ్డా పారవేయకుండా పక్కనుంచుకుంటే ఇలాంటి వస్తువులను రూపొందించవచ్చు. ఫొటోలో చూపిన విధంగా రెండు టైర్ల మధ్యలో ఈ ప్లాస్టిక్ టబ్బును పెట్టాలి. ఇది నిలబడి ఉండేలా కింది భాగాన ఇనుప కడ్డీలు అమర్చాలి. పాడైపోయిన సైకిల్ సీటు, హ్యాండిల్‌ను తీసుకు వచ్చి ముందు, వెనక భాగాలలో అమర్చాలి. టైర్లకు అందంగా రంగులు వేసుకోవాలి. ఇప్పుడు ప్లాస్టిక్ టబ్బులో మట్టి పోసి మొక్కలు నాటుకోవాలి. రెండు టైర్ల లోపల కింది భాగంలో మట్టిపోసి మొక్కలు నాటవచ్చు. ఇలా టైర్లతో రకరకాల వస్తువులు చేసుకోవచ్చు.

- డాక్టర్ కందేపి రాణీప్రసాద్

రక్తం తీయకుండా మధుమేహ పరీక్ష

"రక్తం తీయకుండా మధుమేహ పరీక్ష..." చదివింది బీటెక్ కానీ, మధ్యతరగతి వారికి ఆసరాగా ఉంటుంది తన వైద్య పరికరం. ఆశ్చర్యంగా ఉంది కదా... అవునండి! ఇది నిజమే పైన హామీ ఇచ్చింది ఎవరో కాదు చీపు ప్రత్యూష. అసలు ఆమె కథ ఏంటో ఇప్పుడు చూద్దాం...



చీపు ప్రత్యూష ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జన్మించింది. తండ్రి చీపు నరసింహారావు, తల్లి చీపు మానస. ప్రత్యూషకి చిన్ననాటి నుండి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలని ఎంతో ఆశ. తన కల నెరవేర్చుకునే ప్రయత్నంలో ఉండగా, తన తండ్రి డయాబెటిక్‌తో బాధపడటం చూస్తూ పెరిగిన ప్రత్యూషకి వచ్చిన ఆలోచన... రాబోయే కాలంలో మధ్యతరగతికి, దిగువ తరగతికి వారికి ఒక అద్భుతమైన కానుకనే చెప్పొచ్చు. వెంటనే తన ఆలోచనల ఆచరణలోకి తీసుకురావాలని ఓ సమూహం సిద్ధం చేసుకుంది.

తండ్రి బాధను చూసి

ప్రత్యూష ప్రస్తుతం హైదరాబాద్‌లోని నారాయణమ్మ కాలేజీలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో నాలుగో సంవత్సరం చదువుతుంది. ఒకసారి వాళ్ళ నాన్న షుగర్ టెస్ట్ చేసుకుంటుండగా చూసింది. షుగర్ పరీక్ష రక్తంతో కాకుండా ఇంకొక రకంగా ఎందుకు చేసుకోకూడదన్న ఆలోచన ఆమెకి వచ్చింది. ఆ ఆలోచనే నేడు ఆవిష్కరణ రూపంలో మన ముందుకు రానుంది.

లోపాల్ని సరిచేస్తూ...

సాధారణంగా మధుమేహ సమస్యతో బాధపడేవారు మధుమేహ పరీక్ష గ్లూకోమీటర్ ద్వారా రక్తంతో చేసుకుంటారు. అలా చేసుకోవటం వల్ల చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే రక్తహీనత, చర్మంలో మార్పులు కూడా సంభవించవచ్చు. కొన్ని రకాల గ్లూకోమీటర్లు ఖరీదు కూడా ఎక్కువ ఉంటాయి. ఈ లోపాల్ని సరిచేస్తూ గ్లూకోమీటర్ ద్వారా ఎటువంటి కష్టం కలగకుండా మన ప్రత్యూష వాళ్ళ సమూహంతో కలిసి "గ్లూకోసాప్"ని అందుబాటులోకి తేనున్నారు.

గ్లూకోసాప్ అంటే

ఈ గ్లూకోసాప్ ద్వారా మనం మధుమేహ పరీక్ష చేసుకోవచ్చు. దీనికి ఎటువంటి రక్తం ఇవ్వాల్సిన పనిలేదు. అంతే కాదండి ఇది ప్రతి దిగువ తరగతి మధ్య తరగతి వాళ్ళు కొనగలిగే ఖరీదుకు అమ్మబడుతుంది. అలాగే చర్మ సమస్యలే కాదు, ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండవు. దీన్ని ప్రత్యూష తన సమూహంలో ఉన్న బండి విద్యశ్రీ, అమీనా జుహీతో కలిసి ఆవిష్కరణకు ఆద్యం పోశారు. చక్కగా మన ఇంట్లోనే ఉండి ఈ గ్లూకోసాప్ ద్వారా మధుమేహ పరీక్ష



తన బృంద సభ్యులతో ప్రత్యూష

చేసుకోవచ్చు. మధుమేహ పరీక్ష చేసుకున్న కొన్ని నిమిషాల్లోనే రిజల్ట్ కూడా వచ్చేస్తుంది. చదువురాని వారికి కూడా దీన్ని ఎంతో సులభంగా వాడుకోవచ్చు. ఇది దీని మరో ప్రత్యేకం. ఇంత గొప్ప ప్రయోగం ప్రారంభించిన ప్రత్యూష మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుద్దాం.

- ఆనం ఆశ్రితరెడ్డి (గంగ), 9502709070

మహిళలు...తస్మాత్ జాగ్రత్త
మనుధర్మం పొంచిఉంది



(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి భిన్నాభిప్రాయాలు ఉన్నా మానవీయ విలువలకు విఘాతం కల్పించి, విభేదాలు సృష్టించే మనువాదాన్ని ఐక్యంగా అడ్డుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో 'అంతరంగ ఆవిష్కరణ' మహిళా ఫెస్ట్ సలీమ అధ్యక్షతన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రం దొడ్డి కొమురయ్య హాల్ బైరి ఇందిర ప్రాంగణంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనందాచారి మాట్లాడారు. మనుధర్మ శాస్త్రంలో మహిళలకు స్వేచ్ఛ లేదన్నారు. కుల, మత, వర్ణ, వర్గ వివక్షలతో మనువాదం నిండి ఉంటుందనీ, దీన్ని తిప్పికొట్టడానికి అభ్యుదయ సమాజం అనేక ఆటుపోట్లకు గురైందని వివరించారు. మహిళల 'అంతరంగ ఆవిష్కరణ'ల్లో ఎంతో వేదన, ఎన్నో కథలు దాగున్నాయన్నారు. వీటిని కన్నీళ్ళ మధ్యే దాచేసుకోవడం సరికాదనీ, సమాజానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. మనుధర్మంతో మహిళా సమాజం అంతటికీ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయనీ, దీన్ని గమనిస్తూ, ఎప్పటికప్పుడు ఆ దాడిని తిప్పికొట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రముఖ రచయిత్రి సూర్య ధనుంజయ ప్రారంభోపన్యాసం చేస్తూ 'అంతరంగ ఆవిష్కరణ'...పేరే చాలా గొప్పగా ఉందన్నారు. "యత్ర నార్యస్తు పూజ్యంతే-రమంతే తత్ర దేవత్హా" అన్నంత పూజలు తమకు వద్దనీ, మహిళలూ మనుషులే అని గౌరవిస్తే చాలంటూ తన వ్యక్తిగత జీవిత వైచిత్ర్యాలు, మనోవేదనలను సభికులతో పంచుకున్నారు. ఆకాశం, అవనిలో సగభాగం ఉన్న మహిళలు, అవకాశాల్లో ఎందుకు సగం లేరని ప్రశ్నించారు. 'ఎదిగిన ఎత్తునుంచి కిందికి చూశా...విరిగిన నిచ్చెనలు కనిపించాయి' అంటూ భావోద్వేగానికి గురయ్యారు. లక్కరాజు నిర్మల మాట్లాడుతూ 'భావాలన్నీ మౌనంగా డైరీలై, నన్ను ఖైదీని చేశాయి' అంటూ తన అంతరంగ అనుభవాలను పంచుకున్నారు. అంతరంగ భావాలకు అక్షరరూపం ఇస్తే మనసులో ఏ బాధ ఉండదనీ, మార్గదర్శకులుగా నిలుస్తామని విశ్లేషించారు. కార్యక్రమంలో అంతకుముందు ఇటీవల మరణించిన మహిళా కవులు, రచయిత్రులు బైరి ఇందిర, కే రామలక్ష్మి, శోభారాణికి నివాళులర్పించారు. సంతాపంగా మౌనం పాటించారు. ఆహూతులను వేదికపైకి రూపా రుక్మిణి ఆహ్వానించారు. సునీత ఉమాదేవి, తిరునగరి దేవకీదేవి, జూపాక సుభద్ర, తాళ్లపల్లి యాకమ్మ, ఝాన్సీ కొప్పిశెట్టి, ఉరిమళ్ల సునంద, మేరెడ్డి రేఖ, జరీనా బేగం. డాక్టర్ హసీనా తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎంలో గుత్తేదారు దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

పనిచేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఎంజీఎం సూపరింటెండెంట్, ఆర్ఎంవోకు ఈ వ్యవహారంలో పాత్ర ఉందని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఈ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను శిక్షించి తమకు రావాల్సిన వేతనాన్ని పూర్తిస్థాయిలో ఇప్పించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో దినసరి వేతన కార్మికులుగా 769 మంది కార్మికులు ఉన్నట్టు అధికారిక రికార్డులున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం 350 మంది మాత్రమే పనిచేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. వీరిలో 22 ఏండ్లుగా పనిచేస్తున్న కార్మికులున్నారు. వీరిలో స్వీపర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పేషంట్ కేర్ అటెండెంట్లు, సెక్యూరిటీ గార్డులున్నారు. ఒక్కో కార్మికుడికి రూ.15,600 వేతనం. ఇందులో రూ.1000 పీఎఫ్, ఈఎస్ఐ పోగా రూ.14,500 చెల్లించాలి. కానీ రూ.11,000 మాత్రమే చెల్లిస్తున్నారు. దానిలో రూ.3,600 నెలకు చీపుర్లు, బ్లీచింగ్, ఫినాయిల్, డస్ట్‌బిన్స్ పేరిట ఒక్కో కార్మికుని వేతనం నుంచి కోత విధిస్తున్నారు. 769 మంది కార్మికులకు నెలకు రూ.1.20 కోట్ల వేతనాలను సదరు గుత్తేదారుకు ఆస్పత్రి అధికారులు బదిలీ చేస్తుండగా, ఇందులో నెలకు రూ.81.60 లక్షలు గుత్తేదారు స్వాహా చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. సామగ్రి పేరిట మరో రూ.12.60 లక్షలు స్వాహా చేయడం గమనార్హం. కాగా, కార్మికులపై సూపర్‌వైజర్లను పెట్టడంతో వారి అగడాలకు అడ్డూఅదుపులేకుండా పోయింది. కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని వారు ప్రశ్నించకుండా వీరు అడ్డుకుంటున్నారు. ప్రశ్నిస్తే ఉద్యోగం ఊడిపోతుందని బెదిరిస్తుండటంతో నోరు మూసుకొని ఎంత వేతనమిస్తే అంతే వేతనంతో పనిచేస్తున్నారు.

సూపర్‌వైజర్ల భార్యలకూ వేతనాలు..

సూపర్‌వైజర్ల భార్యలను దినసరి వేతన



కార్మికులుగా పేపర్‌పై చూపించి వేతనాలు తీసుకుంటున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్ల సతీమణులు పనిచేయకున్నా వేతనాలు మాత్రం తీసుకుంటున్నారు. సూపర్‌వైజర్ కార్మికులపై పెత్తనం చేస్తారని తెలుస్తుంది. గుత్తేదారుకు బ్రోకర్‌గా వ్యవహరిస్తూ అటు గుత్తేదారుకు, ఇటు డాక్టర్లకు పనులు చక్కపెడతారని సమాచారం. డాక్టర్ల ఇండ్లలోకి దినసరి వేతన కార్మికులను పనులు చేయడానికి ఈ సూపర్‌వైజర్ పంపుతున్నారు. ఈ విషయాన్ని సదరు కార్మికులు బహిర్గతం చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కార్మికుల గొంతునొక్కడానికి నలుగురు సూపర్‌వైజర్లను నియమించి గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

నియామకాల్లో అవినీతి

ఇటీవల ఎంజీఎం ఆస్పత్రిలో 8 మంది దినసరి వేతన కార్మికులను విధుల్లోకి తీసుకున్నారు. వీరంతా రూ.1 లక్ష నుంచి రూ.3 లక్షలు సదరు కాంట్రాక్టు కంపెనీకి చెల్లించినట్టు సమాచారం. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనులు చేసిన కార్మికులను రోడ్డున పడేసి, వచ్చే కాంట్రాక్టులో మిమ్మల్ని విధుల్లోకి తీసుకుంటామని హామీనిచ్చినా, వారిని పక్కనపెట్టి లక్షలు ముట్టచెప్పిన వారికే సదరు కాంట్రాక్టర్లు ఉపాధిని కల్పించడం విమర్శలకు తావిచ్చింది. అంతేకాదు, పలువురు ప్రజాప్రతినిధుల అండతోనే సదరు గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిధులు చెప్పిన వ్యక్తులను విధుల్లోకి తీసుకుంటున్నారని, ఈ విషయం ఆస్పత్రి అధికారయంత్రాంగానికి తెలిసినా తెలియనట్టే వ్యవహరిస్తున్నదని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారాలు చూసే ఆర్ఎంఓ ప్రతి పనిలో సురేష్ అనే సూపర్‌వైజర్‌ను మాత్రమే సంప్రదిస్తారని తెలుస్తున్నది. ఏదేమైనా ఇంత పెద్ద కుంభకోణం విషయంలో ఆస్పత్రి అధికారయంత్రాంగం ఏమీ పట్టనట్టు వ్యవహరించడం గమనార్హం. ప్రజాధనాన్ని యథేచ్ఛగా దోచుకుంటున్నా అధికారులు స్పందించకపోవడంతో దినసరి కార్మికులు దోపిడికి గురవుతున్నారు.

కలెక్టర్ ఆదేశాలూ బేఖాతర్

కరోనా సమయంలో విధులు నిర్వహించి అనంతరం తొలగించిన పలువురు దినసరి వేతన కార్మికులు వరంగల్ జిల్లా కలెక్టర్ బి. గోపిని పలుమార్లు కలిసి మొరపెట్టుకోగా, వారందరినీ విధుల్లోకి తీసుకోవాలని ఎంజీఎం సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. సూపరింటెండెంట్, సదరు ఆర్ఎంవోకు ఆదేశాలు జారీ చేసినా సదరు సూపర్‌వైజర్, కాంట్రాక్టర్ ఆ ఆదేశాలను బుట్టదాఖలు చేసి రూ.1 లక్ష నుంచి రూ.3 లక్షలు ఇచ్చిన వారినే విధుల్లోకి తీసుకోవడంతో గతంలో విధులు నిర్వహించి తొలగించబడ్డ కార్మికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఆస్పత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

హక్కుల కోసం మహిళలు ఉద్యమించాలి

(మొదటిపేజీ తరువాయి)

సంపూర్ణ మద్దతు తెలిపారు తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదస్సులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, జిల్లా నాయకులు పొదిల్ల చిట్టిబాబు, గొంది రాజేష్, మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, గుడిసె వాసుల కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలకు తూట్లు

(మొదటిపేజీ తరువాయి)

కేసు పురోగతి సాధించలేదు. మాజీ టీఎంసీ నాయకుడు సువేందు అధికారి, ముకుల్ రాయ్ నారద స్టింగ్ ఆపరేషన్ కేసులో ఈడీ, సీబీఐ దృష్టిలో ఉన్నారు. అయితే వారు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరాక.. కేసులు పురోగతి సాధించలేదు. మహారాష్ట్రకు చెందిన నారాయణ్ రాణేతో సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. 2014 నుంచి ప్రతిపక్ష నేతలపై దాడులు, కేసులు నమోదు చేయడం, అరెస్టు చేయడం వంటివి గణనీయంగా పెరిగాయి. లాలూ ప్రసాద్ యాదవ్ (రాష్ట్రీయ జనతా దళ్), సంజయ్ రౌత్ (శివసేన), ఆజం ఖాన్ (సమాజ్‌వాదీ పార్టీ), నవాబ్ మాలిక్, అనిల్ దేశ్‌ముఖ్ (ఎన్సీపీ), అభిషేక్ బెనర్జీ (టీఎంసీ)లపై కేసులు నమోదు, దాడులు జరిగాయి. కేంద్ర ఏజెన్సీలు తరచుగా కేంద్రంలోని పాలక వ్యవస్థ చేతిలో పని చేస్తున్నారనే అనుమానాన్ని రేకెత్తిస్తున్నాయి. అనేక సందర్భాల్లో నమోదైన కేసులు, అరెస్టుల సమయాలు ఎన్నికల సమయానికి సమానంగా, రాజకీయ ప్రేరేపితమైనవిగా స్పష్టంగా తెలుస్తోంది. ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమైన సభ్యులను లక్ష్యంగా చేసుకున్న తీరును చూస్తుంటే ప్రతిపక్షాలను రూపుమాపాలనే ఉద్దేశ్యంతో దర్యాప్తు సంస్థలను ఉపయోగిస్తోందన్న ఆరోపణకు బలం చేకూరుస్తోంది. మీ ప్రభుత్వం ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ఉపయోగించిందని ఆరోపించిన ఏజెన్సీల జాబితా కేవలం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కే పరిమితం కాలేదు" అని లేఖలో తెలిపారు.

"ఈ ఏజెన్సీల ప్రాధాన్యతలను తప్పుదారి పట్టించారని స్పష్టమైంది. అంతర్జాతీయ ఫోరెన్సిక్ ఆర్థిక పరిశోధన నివేదిక ప్రకారం ఒక నిర్దిష్ట సంస్థలో పెట్టుబడుల అంశం బహిర్గతం కావడంతో ఎస్బీఐ, ఎల్ఐసీ తమ షేర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో రూ.78,000 కోట్లకు పైగా నష్టపోయినట్టు నివేదించబడింది. ప్రజాధనం ప్రమాదంలో ఉన్నప్పటికీ సంస్థ ఆర్థిక అవకతవకలపై దర్యాప్తు చేయడానికి కేంద్ర ఏజెన్సీలను ఎందుకు ముందుకు తీసుకురాలేదు?" అని విమర్శించారు.

గవర్నర్ల కార్యాలయాలు రాష్ట్ర పాలనకు విఘాతం

"మన దేశ ఫెడరలిజానికి వ్యతిరేకంగా యుద్ధం జరుగుతున్నట్లుగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా గవర్నర్ల కార్యాలయాలు రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ రాష్ట్ర పాలనకు విఘాతం కలిగిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను నిర్వీర్యం చేస్తున్నారు.

ఇష్టానుసారం పాలనను అడ్డుకోవడానికి యత్నిస్తున్నారు. తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, పంజాబ్, తెలంగాణ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌లు బీజేపీయేతర ప్రభుత్వాలు నడుపుతున్న కేంద్రం, రాష్ట్రాల మధ్య విస్తృతమైన విభేదాలకు కేంద్రంగా మారారు. ఆయా రాష్ట్రాల స్ఫూర్తికి ముప్పు కలిగిస్తుందని" ప్రస్తావించారు.

"కో-ఆపరేటివ్ ఫెడరలిజం...కేంద్రం వ్యక్తీకరణ లోపించినప్పటికీ రాష్ట్రాలు ప్రోత్సహిస్తూనే ఉన్నాయి. దేశ ప్రజలు భారత ప్రజాస్వామ్యంలో గవర్నర్ల పాత్రను ప్రశ్నించడం ప్రారంభించారు. రాజ్యాంగబద్ధమైన కార్యాలయాలు, గవర్నర్ ఆఫీసు, కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేయడం మన ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. 2014 నుంచి ఈ ఏజెన్సీలను ఉపయోగిస్తున్న తీరు వారి ప్రతిష్టను దిగజార్చింది. ఏజెన్సీల స్వయం ప్రతిపత్తి, నిష్పాక్షికత గురించి ప్రశ్నలు తలెత్తున్నాయి. ఈ ఏజెన్సీలపై భారత ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతూనే ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రజల అభీష్టమే అత్యున్నతమైనది. మీ సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉన్న పార్టీకి అనుకూలంగా ఉన్నా ప్రజలు ఇచ్చిన ఆదేశాన్ని గౌరవించాలని" అని లేఖలో పేర్కొన్నారు.

కేంద్రాన్ని ఎందుకు నిలదీయరు?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ సర్కార్ చేస్తున్న అన్యాయాలపై ఎందుకు మాట్లాడటం లేదని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కేంద్రాన్ని ఎందుకు నిలదీయరో సమాధానం చెప్పాలన్నారు. గవర్నర్ చేసిన వ్యాఖ్యలపై ట్విట్టర్ వేదికగా మంత్రి హరీశ్‌రావు స్పందించారు. ఈ మేరకు ఆదివారం ట్వీట్ చేశారు. 'మెడికల్ కాలేజీల విషయంలో తెలంగాణకు కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందన్నది పచ్చి నిజం. రాష్ట్రానికి మెడికల్ కాలేజీలు మంజూరు చేయాలని పలు మార్లు కేంద్రాన్ని కోరితే 157 మెడికల్ కాలేజీల్లో ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీని తెలంగాణకు ఇవ్వకుండా మొండి చేయి చూపింది. ఒకటో దశ, రెండో దశలో ఇవ్వలేదు. మూడో దశలో ఇస్తామని చివరకు మోసం చేసింది. ఇప్పుడు నర్సింగ్ కాలేజీల విషయంలో కూడా అదే వివక్షను ప్రదర్శించింది. పైగా మెడికల్ కాలేజీల విషయంలో ఒక్కో మంత్రి ఒక్కో విధంగా మాట్లాడటం బాధాకరం. ఒకరు రాష్ట్ర ప్రభుత్వం అడగలేదు అంటే, మరొకరు కరీంనగర్, ఖమ్మంలో మెడికల్ కాలేజ్ కోసం అడిగిందనీ, అక్కడ ప్రయివేటు మెడికల్ కాలేజీలు ఉండటం వల్ల మంజూరు చేయలేకపోయాం అని చెబుతారు. ఎవరు ఎవర్ని మోసం చేస్తున్నారు, ఎవరు తప్పుదారి పట్టిస్తున్నారు.? కేంద్రం మెడికల్ కాలేజీ ఇవ్వకున్నా, పైసా నిధులు మంజూరు చేయకున్నా రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో 12 మెడికల్ కాలేజీలు ప్రారంభించింది. ఈ ఏడాది 9, మరో ఏడాది 8 ఇలా.. జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. లక్ష జనాభాకు 19 ఎంబీబీఎస్ సీట్లతో రాష్ట్రం దేశంలోనే నెంబర్ 1గా ఉండటం వాస్తవం కాదా? .. ఒకే ఏడాది, ఒకే రోజున తెలంగాణ ప్రభుత్వం 8 మెడికల్ ప్రారంభిస్తే, ప్రశంసించేందుకు మనస్సు రానివారు ఇలా పసలేని విమర్శలు, ఆరోపణలు చేయడం సమంజసమా?, గతంలో బీబీనగర్ ఎయిమ్స్‌కి రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించలేదు అని ఒక కేంద్ర మంత్రి నాలుక కరుచుకున్నరు. ఆధారాలు చూపిస్తే నోట మాట లేదు. ఇప్పుడు మెడికల్ కాలేజీల విషయంలోనూ అలాంటి అబద్ధాలు, ఆరోపణలు ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీ ఎయిమ్స్ స్థాయిలో ఉండాల్సిన బీబీనగర్ ఎయిమ్స్, ఎందుకు గల్లీ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో కూడా లేదు? ఎందుకు అధ్వాన్నంగా ఉంది? రూ.1,365 కోట్ల నిధులు మంజూరు చేయాల్సి ఉన్నా, ఎందుకు రూ. 156 కోట్లు (11.4 శాతం) మాత్రమే మంజూరు చేశారు? 2018 లో మంజూరైన గుజరాత్ ఎయిమ్స్‌కి 52 శాతం నిధులు ఇచ్చింది వాస్తవం కాదా? ...' అని హరీశ్ రావు ప్రశ్నలు వేశారు.

ఏపీ పునర్ విభజన చట్టం -2014 లో ఇచ్చిన హామీల మేరకు ట్రైబల్ యూనివర్సిటీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి వాటిని మంజూరు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపై రాజ్‌భవన్ దృష్టి పెడితే రాష్ట్ర ప్రజలకు గొప్ప మేలు చేసిన వారవుతారని మంత్రి సూచించారు.

రష్యా నుంచి చౌకగా ఆయిల్..

న్యూఢిల్లీ : దేశంలో కొన్ని నెలల కిందట పెట్రో ధరలను ఎడాపెడా పెంచిన మోడీ సర్కారు వాహనదారుల జేబులకు చిల్లులు పెట్టింది. ఆ సమయంలోనూ అంతర్జాతీయ మార్కెట్లలో ఆయిల్ ధరల పెరుగుదలను సాకుగా చూపెట్టిన మోడీ సర్కారు సామాన్య జనాల నుంచి అందినకాడికి దోచుకున్నది. అయితే, ప్రస్తుతం భారత్‌కు రష్యా నుంచి తక్కువ ధరకే క్రూడాయిల్ లభిస్తున్నది. గతంలో అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్ కొనుగోలు చేసిన క్రూడాయిల్ ధరతో పోల్చుకుం టే.. రష్యా నుంచి 16 డాలర్లు తక్కువకే వస్తున్నది. అంటే ఒక్క బ్యారెల్‌కు తేడా రూ. 1310 అన్న మాట. గత నెల భారత్.. రష్యా నుంచి దాదాపు 39 శాతం క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకున్నది. ఈ లెక్కన చూసుకుంటే భారత్‌లో పెట్రో ధరలు తగ్గాలి. కాని మోడీ సర్కా రు అలా చేయలేదు. రష్యా నుంచి చమురును తక్కువ ధరకే దిగుమతి చేసుకుంటున్నప్పటికీ.. పాత ధరలను అలాగే కొనసాగిస్తూ ఖజానాను నింపుకుంటున్నది. దీంతో దేశంలో గత పది నెలలుగా పెట్రో ధరలు స్థిరంగా ఉంటున్నాయి. ఈ విధంగానూ మోడీ సర్కారు పరోక్షంగా వాహనదారులపై భారం మోపుతున్నదని విశ్లేషకులు తెలిపారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ఆర్ఎస్ఎస్, బీజేపీతో దేశసమైక్యతకు ముప్పు

బీజేపీ ప్రమాదాన్ని కాంగ్రెస్ గుర్తించడం లేదు

- ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం
- నిరుద్యోగులకు ఏటా 2 కోట్ల ఉద్యోగాల కల్పనలో విఫలం
- రిజర్వేషన్లను ఎత్తేసేందుకు కేంద్రం ప్రయత్నం



ఆ ప్రాంతాల్లో ఎమ్మెల్యే సీటు కూడా గెలవని బీజేపీ ఆదిలాబాద్, కరీంనగర్‌లో ఎంపీ సీట్లను గెలిచింది. దీన్ని ఎలా చూడాలి?

సోయం బాపురావు గెలుపు ప్రజలంతా బీజేపీ వైపు రావడం వల్ల కాదు. గిరిజనుల్లో ఒక తెగకు నాయకుడిగా ఉన్న బాపురావును బీజేపీలో చేర్చుకుని గెలిచారు. అది శాశ్వతంగా నిలబడే సీటు కాదు. కరీంనగర్‌లో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం ప్రాతిపదికన గెలిచిన సీటు కాదు. కొంతకాలంగా దుందుడుకు ఘర్షణ వాతావరణాన్ని, ముస్లింలు, హిందువుల మధ్య తగాదాను సృష్టించి భావోద్వేగాలను రెచ్చగొట్టి గెలిచిన సీటు. మెజార్టీ ప్రజలు ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతాన్ని అంగీకరించి ఎన్నుకున్నది కాదు. ప్రజలు పునరాలోచిస్తున్నారు. భావోద్వేగాలతో ప్రజలు మోసపోయారు. బీజేపీ ధరలు పెంచడాన్ని గమనిస్తున్నారు. బడ్జెట్‌లో ధరలు పెంచేందుకు నిర్ణయాలు చేసింది. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలు మోపింది. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నది. ఉపాధి హామీ చట్టానికి నిధులను తగ్గించింది.


బీజేపీ ప్రమాదం గురించి మీరు నిరంతరం చెప్తూనే ఉన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారా?

ఒక వాస్తవాన్ని ప్రజలు అర్థం చేసుకునే వరకు, చైతన్యమయ్యే వరకు చెప్పాల్సిన బాధ్యత అభ్యుదయ వాదులు, కమ్యూనిస్టులది. ఒక నిజాన్ని వందసార్లు చెప్పకపోతే అబద్ధాన్నే ప్రజలు నమ్ముతారు అంటూ అంబేద్కర్ చెప్తారు. నిజాన్ని వందసార్లు కాదు వెయ్యి సార్లు చెప్పాలి. అడుగడుగునా ప్రజలను మోసం చేసే ప్రకటనలు వస్తున్నాయి. భ్రమల్లో ఉంచే పద్ధతుల్లో కేంద్రం వ్యవహరిస్తున్నది. ఈ గుట్టునురట్టు చేయాలి. ప్రజలకు వాస్తవాలను చెప్పాలి. ప్రజల సంక్షేమం, సామరస్యం, సమైక్యత, ప్రజాస్వామ్యం, లౌకిక విలువల కోసం ఈ యాత్ర చేస్తున్నాం. మతపరమైన చిచ్చును ప్రజలకు అర్థమయ్యేలా చెప్తాం. ప్రజలపై కేంద్రం మోపుతున్న భారాలను వివరిస్తాం. ప్రభుత్వరంగ సంస్థలను అడ్డికి పావుశేరు లెక్కన అమ్ముతున్న తీరును ఎండగడతాం. సాధారణ ప్రజలకు అర్థమయ్యేలా చెప్పి చైతన్య పరచడమే ఈ యాత్ర ఉద్దేశం. అందుకే జనచైతన్య యాత్ర అని పేరు పెట్టాం.



భైంసా వంటి మత ఘర్షణలకు కేంద్రమైన ప్రాంతాల్లో యాత్ర నిర్వహిస్తున్నారు. అలాంటి ప్రజలకు ఏం చెప్పదలుచుకున్నారు.?

పార్టీ ఈ యాత్ర సందర్భంగా ఇస్తున్న నినాదాలను చెప్పాను. సమైక్యత, స్నేహభావం, సహజీవనం వంటి అంశాలను ముందుకు తీసుకుపోతాం. మనుషులంతా ఒక్కటే, శ్రామికులంతా ఒక్కటే. మతం మనుషుల మధ్య అడ్డుగోడలు కావొద్దు. ఎవరికి నచ్చిన దేవున్ని వారు పూజిస్తారు. ఎవరికి నచ్చిన మతంలో వారుంటారు. అది వ్యక్తిగతం. దేశం గురించి, ప్రజల సమస్యల గురించి ఆలోచించాలి. కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా సమైక్యంగా స్పందించాలి. ఆ విషయాన్ని ప్రజల దృష్టికి తెస్తాం. 2024 పార్లమెంటు ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ ఆర్ఎస్ఎస్, బీజేపీ మతవిద్వేషాలను పెంచుతున్నాయి. భైంసా, కరీంనగర్ లాంటి సున్నిత వాతావరణం ఉన్న ప్రాంతాల్లో రాజకీయ ప్రయోజనాలకు కోసం వాడుకుంటున్నాయి. ఈ విషయాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్తాం. వారు ఐక్యంగా పోరాటం చేసేలా చైతన్యం పెంచుతాం. ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం హిందూ, ముస్లింలు ఐక్యంగా కొట్లాడుతున్నారు. 2022 డిసెంబర్ నాటికి ఇండ్లు లేని పేదలు దేశంలో ఉండబోరంటూ మోడీ ప్రకటించారు. దాన్ని అమలులో చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. రాష్ట్రంలో ఇండ్లు లేని కుటుంబాలు 30 లక్షల వరకు ఉన్నాయి. కులమతాల కతీతంగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు.



> భైంసా వంటి ప్రాంతాలకు వెళ్లినపుడు ఎంఐఎం కూడా ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తున్నదని ముస్లిం మైనార్టీలకు చెప్తాం. మెజార్టీ, మైనార్టీ మతోన్మాద ఓటుబ్యాంకు రాజకీయాల వల్ల ఒకరినొకరు రెచ్చగొట్టుకోవ దానికి, పేదల ప్రజల మధ్య తంపులు పెట్టేందుకు ఉపయోగ పడుతున్నాయి. పరస్పరం సహకరించుకుంటున్నారు. రెండుమతాల్లోని పేదలు, ప్రజాస్వామ్య వాదులు ఓటు బ్యాంకు రాజకీయాలను అర్థం చేసుకుని తిరస్కరించాలి. ప్రజాస్వామిక విలువలను కాపాడాలి.

బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ అని మీరు భావిస్తున్నారా? బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓట్లు చీల్చుకోవడం వల్ల బీజేపీ నాలుగు ఎంపీ స్థానాల్లో గెలిచింది. రాబోయే ఎన్ని కల్లో పోటీని నిలువరించేందుకు మీ విధాన మేంటీ?

లౌకిక శక్తులు కలిపి పనిచేయాలని సీపీఐ, సీపీఐ(ఎం) ఇతర వామపక్షాలు పిలుపునిస్తున్నాయి. బీజేపీ మతోన్మాదం, ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పనిచేయాలి. మోడీతో బీఆర్ఎస్ ఏడేండ్లు లాలూచీ కుస్తీ నడిపింది. దాన్ని వ్యతిరేకించాం. అది రాష్ట్రానికి మంచిది కాదని చెప్పాం. బీజేపీ మతోన్మాదం, ప్రయివేటీకరణపై బీఆర్ఎస్ ఇప్పుడు గట్టి వైఖరి తీసుకున్నది. అలాంటి శక్తులతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నది. బీజేపీకి ప్రత్యామ్నాయం మేమే అని కాంగ్రెస్ చెప్తున్నది. కానీ మతోన్మాదం, ప్రయివేటీకరణ, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడదు. రాష్ట్రంలో కుర్చీ ఎలా గుంజుకుందామా? అని ఆలోచిస్తుంది. దేశం ప్రమాదంలో ఉందనీ, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విధానాలపై కాంగ్రెస్ నేతలు సోయి లేకుండా వ్యవహరిస్తున్నారు. బీజేపీ ప్రమాదాన్ని కాంగ్రెస్ గుర్తించడం లేదు. దీంతో కాంగ్రెస్ వైఖరి బీజేపీకి ప్రయోజనం కలుగుతున్నది. అవకాశవాదాన్ని కాంగ్రెస్ వదలాలి. లౌకికవాదులు, వామపక్షాలు కలిసి ఉద్యమాలు చేస్తే రాష్ట్రంలో ఇలాంటి మతోన్మాదులకు అవకాశముండదు.

బీజేపీ వ్యతిరేక ఓటు చీలిపోయి మళ్లీ బీజేపీ గెలిచేలా అనేక రాష్ట్రాల్లో ప్రయత్నాలు చేసి విజయం సాధిస్తున్నది. దీన్ని ఎదుర్కోవడం ఎలా?

ఈ యాత్రకు ఎన్నికలకు సంబంధం లేదు. ఇది ఎన్నికల కోసం సాగుతున్న యాత్ర కాదు. దేశం కోసం, ప్రజాస్వామ్యం కోసం ప్రజల కోసం సాగుతున్న యాత్ర. అయితే ఎన్నికల ప్రస్తావన వచ్చింది కాబట్టి బీజేపీ ఆ ప్రయత్నం చేస్తున్నది. అనుకూల ఓటును పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నది. కానీ ఇప్పుడున్న పరిస్థితి బీజేపీకి అనుకూలంగా లేదు. అందుకే వ్యతిరేక ఓటును చీల్చడంపై దృష్టిసారించింది. తెలంగాణలో బీఎస్పీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎక్కడా బీజేపీని విమర్శించడం లేదు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించాల్సిందే. కానీ దేశాన్ని ముంచుతున్న బీజేపీని ప్రశ్నించకుండా ఉండటం సరైంది కాదు. బీజేపీకి అనుకూలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు బయటికి వస్తున్నాయి. ఆ పార్టీలన్నీ బీజేపీని ఎలా ఓడించాలనే పనిలో ఉన్నాయి. బీజేపీని ఓడించేందుకు ప్రజాస్వామ్య వాదులంతా ఏకతాటిపైకి వచ్చే అవకాశముంటుంది. ఎన్నికల తర్వాత కూడా బీజేపీని అధికారంలోకి రాకుండా చూస్తారు. ప్రజలు బీజేపీని నమ్మడం లేదు.



> ఒక వాస్తవాన్ని ప్రజలు అర్థం చేసుకునే వరకు, చైతన్యమయ్యే వరకు చెప్పాల్సిన బాధ్యత అభ్యుదయ వాదులు, కమ్యూనిస్టులది. ఒక నిజాన్ని వందసార్లు చెప్పకపోతే అబద్ధాన్నే ప్రజలు నమ్ముతారు అంటూ అంబేద్కర్ చెప్తారు. నిజాన్ని వందసార్లు కాదు వెయ్యి సార్లు చెప్పాలి. అడుగడుగునా ప్రజలను మోసం చేసే ప్రకటనలు వస్తున్నాయి. భ్రమల్లో ఉంచే పద్ధతుల్లో కేంద్రం వ్యవహరిస్తున్నది. ఈ గుట్టునురట్టు చేయాలి.

గిరిజన, ఆదివాసీ రిజర్వేషన్ల పెంపును కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందనే విషయాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్తారు?


కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్లను ఎత్తేయాలని ప్రయత్ని స్తున్నది. కుల వివక్షను రూపుమాపడానికి సిద్ధంగా లేదు. గిరిజనులకు రిజర్వేషన్ల పెంపును కేంద్రం తొక్కిపెట్టింది. చిత్తశుద్ధి ఉంటే ఆమోదించాలి. అగ్రవర్ణాలు, బ్రాహ్మణ ఆధిక్యత కొనసాగాలని చెప్పేది ఆర్ఎస్ఎస్. నిచ్చెనమెట్ల కులవ్యవస్థ ఉండాలని చెప్పేది ఆర్ఎస్ఎస్. గిరిజనులు, దళితుల అభివృద్ధి వారికి గిట్టదు. అందుకే ఆ బిల్లును ఆమోదించలేదు.

బీజేపీ మతాన్ని ఆయుధంగా చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నది. ఆ ప్రమాదాన్ని ప్రజలకు, యువతకు అర్థమయ్యేలా ఎలా చెప్తారు?

బీజేపీ ఓటుబ్యాంకు రాజకీయాలను చేస్తున్నది. మతాన్ని రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటున్నది. మతచిచ్చు పెట్టి మెజార్టీగా ఉన్న హిందువులను ఓటుబ్యాంకుగా మలుచుకునే ప్రయత్నం చేస్తున్నది. దీన్ని యువత అర్థం చేసుకోవాలి. మతాన్ని వాడుకుని అధికారంలోకి వస్తున్నది. యువతకు ఉపాధి అవకాశాలను కల్పిం చడం లేదు. చరిత్రలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగింది. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామంటూ మోడీ హామీ ఇచ్చారు. దాన్ని అమలు చేయడం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయి వేటుపరం చేస్తున్నారు. యువతకు ఈ విషయాలను అర్థమ య్యేలా చెప్తాం. భైంసా వంటి ప్రాంతాలకు వెళ్లినపుడు ఎంఐఎం కూడా ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తున్నదని ముస్లిం మైనార్టీలకు చెప్తాం. మెజార్టీ, మైనార్టీ మతోన్మాద ఓటుబ్యాంకు రాజకీయాల వల్ల ఒకరినొకరు రెచ్చగొట్టుకోవడానికి, పేదల ప్రజల మధ్య తంపులు పెట్టేందుకు ఉపయోగ పడుతున్నాయి. పరస్పరం సహకరిం చుకుంటున్నారు. రెండు మతాల్లోని పేదలు, ప్రజాస్వామ్య వాదులు ఓటు బ్యాంకు రాజకీయాలను అర్థం చేసుకుని తిరస్కరించాలి. ప్రజాస్వామిక విలువలను కాపాడాలి.

వలసకార్మికులపై దాడి అంటూ తప్పుడు ప్రచారం

- తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిపై కేసు



చెన్నై : ఉత్తరభారతం నుంచి వచ్చి తమిళనాడులో పనిచేస్తున్న కార్మికులపై దాడులు జరుగుతున్నాయంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు కె.అన్నామలైపై చెన్నై సిటీ పోలీస్ సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) ఆదివారం కేసు నమోదు చేసింది. మతం, జాతి, భాష ఆధారంగా రాష్ట్ర ప్రజలు, వలస కార్మికుల మధ్య శత్రుత్వం, ద్వేష భావం, ఘర్షణలు సృష్టించడానికి ప్రయత్నం చేసినందుకు అన్నామలైపై ఐపీసీలో నాలుగు సెక్షన్ల కింద సీసీబీ సైబర్ క్రైమ్ డివిజన్ కేసు నమోదు చేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. వలస కార్మికులపై దాడులు జరుగుతున్నాయంటూ నకిలీ క్లిప్పింగ్‌లతో తప్పుడు కథనాలు ప్రసారం చేసినందుకు దైనిక్ భాస్కర్ ఎడిటర్, జర్నలిస్ట్ మహమ్మద్ తన్వీర్, బీజేపీ బాధ్యులు ప్రశాంత్ ఉమ్రావ్, సుగమ్ శుక్లాలపైనా తమిళనాడు పోలీసులు కేసులు నమోదు చేశారు. వలస కార్మికులపై అధికార డీఎంకే ఎంపీలు నీచమైన వ్యాఖ్యలు చేశారంటూ శనివారం అన్నామలై వివాదాస్పద ట్వీట్లు చేసిన సంగతి తెలిసిందే.

అదానీ చేతిలో గుజరాత్ పవర్



అహ్మదాబాద్ : కేంద్రమైనా, రాష్ట్రమైనా.. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఎక్కడున్నా అదానీకి అండగా నిలుస్తున్నాయి. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అదానీ సంస్థలకు లబ్దిని చేకూరుస్తున్నాయి. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లోనూ అక్కడి గుజరాత్ ప్రభుత్వం ఇలాగే చేసింది. 2021-22 మధ్య అదానీ పవర్ ప్రాజెక్టు నుంచి అధిక ధరకు విద్యుత్ కొనుగోలును జరిపింది. ఇలా కొనుగోలు చేసిన సగటు విద్యుత్ ధర 102 శాతం అధికం కావడం గమనార్హం. గుజరాత్ రాష్ట్ర అసెంబ్లీలో ఆ రాష్ట్ర విద్యుత్ మంత్రి కానూ దేశాయ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆప్ ఎమ్మెల్యే హేమంత్ అహిర్ అడిగిన ప్రశ్నకు మంత్రి పై విధంగా సమాధానం ఇచ్చారు.

రాష్ట్ర మంత్రి తెలిపిన సమాచారం ప్రకారం.. అదానీ పవర్ ప్రాజెక్టు నుంచి కొనుగోలు చేసిన సగటు విద్యుత్ ధర 2022లో యూనిట్‌కు రూ. 3.58 నుంచి రూ. 7.24కు పెరిగింది. ధరలో పెరుగుదల ఉన్నప్పటికీ అదానీ పవర్ నుంచి మాత్రం విద్యుత్‌ను కొనడాన్ని గుజరాత్ ప్రభుత్వం ఆపలేదు. కిందటేడాది(2021)తో పోల్చుకుంటే 2022లో 7.5 శాతం అధిక విద్యుత్‌ను కొనుగోలు చేయడం గమనార్హం. ఈ రెండేండ్ల కాలంలో గుజరాత్ ప్రభుత్వం 2021లో 5,587 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను కొనుగోలు చేయగా అది 2022లో 6007 మిలియన్ యూనిట్లకు పెరిగింది. ఈ కాలంలో ప్రభుత్వం అదానీ పవర్‌కు రూ. 8,160 కోట్లను చెల్లించింది. 2007లో అదానీ పవర్ వేసిన బిడ్ రాబోయే 25 ఏండ్లలో యూనిట్‌కు రూ. 2.89 నుంచి రూ.2.35 రేంజ్‌లో విద్యుత్‌ను అమ్మే విధంగా ఆమోదింపబడింది. కానీ, నిర్దేశిత ధరకు కాకుండా అధిక ధరకు విద్యుత్ కొనుగోలు జరపడం గమనార్హం.

అదానీ పవర్ ప్రాజెక్టు ఇండోనేషియా నుంచి వచ్చే బొగ్గు మీద ఆధారపడి విద్యుత్‌ను ఉత్పత్తి చేసేదనీ, అయితే, 2011 తర్వాత అంతర్జాతీయంగా బొగ్గు ధరల పెరుగుదలతో ఆ సంస్థ పూర్తి స్థాయిలో విద్యుత్‌ను ఉత్పత్తి చేయలేకపోయిందని గుజరాత్ మంత్రి తెలిపారు. అయితే, ఈ విషయంలో ఏర్పాటు చేయబడిన హైపవర్ కమిటీ సిఫారసులను ఆమోదిస్తూ విద్యుత్ కొనుగోలు ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతించిందని వివరించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, అదానీ పవర్ మధ్య 2021లో మరొక ఒప్పందం కుదిరిందని మంత్రి చెప్పారు.

అయితే, ప్రభుత్వం ఈ నష్టాలను పూడ్చుకునేందుకు రాష్ట్రంలో ఇంధన, విద్యుత్ చార్జీలను పెంచుతుందని విద్యుత్ రంగ నిపుణుడు ఒకరు తెలిపారు. దీనితో రాష్ట్రంలోని సామాన్య జనం ఈ భారాన్ని మోయాల్సి ఉంటుందన్నారు. చాలా ఏండ్లుగా తాము విద్యుత్ టారీఫ్ ధరలను పెంచలేదని గుజరాత్ ప్రభుత్వం చెప్పినప్పటికీ.. అధికారిక యంత్రాంగాలు ఎఫ్‌పీపీపీఏ ఛార్జ్‌ను సైలెంట్‌గా పెంచుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2021-22 మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఇంధన మరియు విద్యుత్ ధర సవరణ ఛార్జీలను కనీసం ఎనిమిదిసార్లు పెంచడం గమనార్హం.

అక్టోబర్ 1న ఢిల్లీలో పాత పెన్షన్ శంఖారావం

- ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ పిలుపు

నవతెలంగాణ - హైదరాబాద్



అక్టోబర్ ఒకటో తేదీన ఢిల్లీలోని రాంలీలా మైదానంలో పాతపెన్షన్ సాధన కోసం శంఖారావం పూరిస్తామనీ, భారీ బహిరంగసభను నిర్వహిస్తామని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఎన్ఎంఓపీఎస్) సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ పిలుపునిచ్చారు. జూన్ ఒకటి నుంచి పాత పెన్షన్ స్కీమ్ కోసం జాతీయ ఉద్యమం క్విట్ ఇండియా రథయాత్రను భారతదేశమంతా నిర్వహిస్తామని వివరించారు. ఆగస్టు ఒకటి నుంచి తొమ్మిది వరకు పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం 'ఘంటి బజావో-పెన్షన్ దిలావో'అంటూ ఎంపీ/ఎమ్మెల్యేలకు వినతిపత్రాలను సమర్పించే కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఆదివారం ఎన్ఎంఓపీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని నేడు బీజేపీ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తూ ఉద్యోగుల సొమ్మును కార్పొరేట్ల పాలు చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే తెచ్చినా ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పీఎఫ్ఆర్డీఏ చట్టం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత చేకూరడం లేదంటూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తున్నాయని వివరించారు. బీజేపీ పాలించే రాష్ట్రాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం లేదన్నారు. ఇటీవల జరిగిన హర్యానాలో ప్రజాస్వామ్యయుత పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులపై లాఠీఛార్జ్ చేయడం ఎవరి ప్రయోజనాల కోసమని ప్రశ్నించారు. ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. 2024లో వచ్చే లోక్‌సభ సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉద్యమ కార్యాచరణను రూపొందించామన్నారు. దేశంలోని ప్రతి జిల్లాలో వచ్చేనెల 16న పెన్షన్ రాజ్యాంగ మార్చ్‌ను నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు. హర్యానా, మధ్యప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రలో సీపీఎస్ ఉద్యమ కార్యాచరణను బలోపేతం చేస్తామని అన్నారు. ఓట్ ఫర్ ఓపీఎస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నుంచి సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డా॥రాధేయ, సింహప్రసాద్‌కు.. అమృతలత జీవన సాఫల్య పురస్కారాలు

- జిల్లా స్థాయి ఇందూరు అపురూప అవార్డుల ప్రదానం



నవతెలంగాణ-మాక్లూర్

సాహిత్య, సామాజిక, కళా, సేవా రంగాల్లో అత్యున్నత కృషి చేస్తున్న వారికి ప్రతి ఏడాది అందించే అమృత లత జీవన సాఫల్య పురస్కారాలు. జిల్లాస్థాయి ఇందూరు అపురూప అవార్డుల ప్రదానం ఆదివారం నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం మామిడిపల్లిలోని అపురూప వెంటేశ్వరాలయంలో అవార్డుల ప్రదాత డాక్టర్ అమృత లత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభలో 2022, 2023 సంవత్సరాలకు గాను అవార్డు గ్రహీతలను ఎంపిక చేశారు. అమృతలత జీవనసాఫల్య పురస్కారం 2022లో ఆచార్య మనస చెన్నప్ప, సన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డికి అందించగా, 2023లో సింహప్రసాద్, డా.రాధేయ, దాస్యం సేనాధిపతికు అందించారు. జిల్లా స్థాయి అపురూప అవార్డులు 2021 కందకుర్తి యాదవరావు, తాళ్ళ లక్ష్మీనారాయణగౌడ్, మేడిచర్ల ప్రభాకర్ రావు, అఖిలాండేశ్వరికి, 2022లో చిన్నికృష్ణుడు, ప్రభాదేవి, లలితావర్మ, డా.గణపతి, అశోకశర్మకు, 2023లో పొద్దుటూరి మాధవీలత, రచ్చ నరేశ్, డా.బలాష్ట్ మల్లేశ్, కళాగోపాల్‌కు అందించారు.

అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా అధికార భాషా సంఘం అధ్యక్షులు మంత్రి శ్రీదేవి ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో రాణిస్తున్న ప్రతిభావంతులను ఎంపిక చేస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందించడం అభినందనీయమన్నారు. విశిష్ట అతిథి ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ.. సాహితీ సేవ, కళ రంగాలు మరుగునపడకుండా అమృత లత చేస్తున్న కృషి మరువలేనిదని, ఇలాంటి కార్యక్రమాల వల్లనే కళ ఇంకా బతికి ఉంటుందని, రాబోవు తరాలను అందించిన వారమవుతామని తెలిపారు. కార్యక్రమంలో కవులు, సాహితీ వేత్తలు వీపీ చందన్ రావు, నెల్లుట్ల రమాదేవి, డాక్టర్ కాసర్ల నరేష్ రావు, ఘనపురం దేవేందర్, గంట్యాల ప్రసాద్, డాక్టర్ త్రివేణి, మల్లవరపు చిన్నయ్య, దారం గంగాధర్, మేక రామ స్వామి, కర్క రమేష్, సాయి బాబు, లక్ష్మణ్, మల్లవరపు విజయ తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

- మంత్రి సత్యవతి రాథోడ్‌కు సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కోయపోచగూడ గ్రామ ఆదివాసీ నాయకపోడ్ పేదల సాగులో ఉన్నభూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) కోరింది. ఆదివారం ఈ మేరకు గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ఆశయ్య వినతిపత్రం సమర్పించారు. 'మంచిర్యాల జిల్లా, దండేపల్లి మండలం కోయ పోచగూడెంలో 52 నాయకపోడ్ ఆదివాసీ కుటుంబాలు మాకులపేట శివారు సర్వే నెంబర్ 25,26లోని 150 ఎకరాల విస్తీర్ణం గల భూమిని 2002 నుంచి సాగు చేసుకుంటున్నారు. ఆ భూమిని సాగు చేయకూడదని అటవీ అధికారులు పోలీసులతో కలిసి గ్రామంపై దాడి చేసి చిత్రహింసలకు గురిచేశారు. అక్రమ కేసులు పెట్టారు. 12 మంది మహిళలను ఆదిలాబాద్ జైలులో ఉంచారు. జైలు నుంచి విడుదలై తిరిగి అదే భూమిని సాగు చేస్తున్నారు ....' అని పేర్కొన్నారు.'ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సర్వే చేసి హక్కుపత్రాలు పంపిణీ చేస్తామని సర్వే పనులు ప్రారంభించింది. ఆ సర్వేలో ఈ గ్రామాన్ని చేర్చలేదు. ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ, ఇక్కడే నివసిస్తున్న గిరిజనులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. మాకులపేట శివారు భూస్వాములు ఈ భూమిని గిరిజనులకు దక్కకుండా తాము స్వాధీనం చేసుకోవాలని ఇంతకాలం ఫారెస్ట్, రెవిన్యూ అధికారులను పక్కదారి పట్టించి అక్రమ కేసులు బనాయించారు....' అని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని ఈ భూమిని సర్వే జాబితాలో చేర్చి వాస్తవ సాగుదారులకు పట్టాలు ఇప్పించేందుకు మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు తగిన ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. పేదల సాగులో ఉన్న భూములను సర్వే చేయించి, పట్టాలిప్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

భారత్ నిశ్శబ్దంగా ఉండాలని బీజేపీ కోరుకుంటోంది

- లండన్‌లో రాహుల్‌గాంధీ



లండన్ : భారత దేశం నిశ్శబ్దంగా ఉండాలని బీజేపీ కోరుకుంటుందని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. లండన్‌లో ఇండియన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(ఐజేఏ) నిర్వహించిన ఒక చర్చా కార్యక్రమంలో రాహుల్ గాంధీ ఈ విమర్శలు చేశారు. ది మోడీ క్వశ్చన్ పేరుతో రూపొందించిన బీజేపీ డాక్యుమెంటరీని కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించడంపై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ 'భారత్ నిశ్శబ్దంగా ఉండాలని అధికారంలో ఉన్న బిజెపి కోరుకుంటుంది. దేశంలో ప్రతీ చోటా స్వరం అణచివేయబడుతుంది. ఇందుకు ఉదాహరణ బిబిసి డాక్యుమెంటరీ' అని రాహుల్ చెప్పారు. 'ఇప్పుడు బీబీసీ అణచివేతను అనుభవిస్తుండటంతో ఇంగ్లండ్‌లో ప్రస్తుతం ఇది వార్తయింది. అయితే భారత్‌లో ఇలాంటి మీడియా అణచివేతలు గత తొమ్మిది సంవత్సరాలుగా జరుగుతున్నాయి' అని రాహుల్ గాంధీ తెలిపారు. 'భారత్‌లో జర్నలిస్టులను బెదిరిస్తారు. వారిపై దాడి చేస్తారు. జర్నలిస్టులు ముప్పును ఎదుర్కొంటారు. ప్రభుత్వ పంథాకు అనుగుణంగా ఉన్న జర్నలిస్టులు రివార్డులు అందుకుంటారు' అని రాహుల్ చెప్పారు. 'ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ నివేదికలు ఇవ్వడం ఆపిస్తే.. దానికి వ్యతిరేకంగా ఉన్న కేసులు అదృశ్యమవుతాయి' అని రాహుల్ వ్యాఖ్యానించారు. కొన్ని రోజుల నుంచి ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీకి ఇది ఈ పర్యటనలో అక్కడి మీడియాతో తొలి ముఖాముఖీ కార్యక్రమం. ఐజేఏ అధ్యక్షులు దానిష్ ఖాన్ ఈ చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో తన భారత్ జోడో యాత్ర, చైనా-రష్యాలపై భారత విదేశాంగ విధానం, క్రోనీ క్యాపిటలిజం, 2024 సాధారణ ఎన్నికలు .. వంటి అంశాలపై ప్రశ్నలకు రాహుల్‌గాంధీ సమాధానం ఇచ్చారు. అలాగే అంతర్జాతీయ పర్యటనల్లో భారత ప్రభుత్వంపై విమర్శలతో దేశం పరువును తీసేస్తున్నారనే విమర్శలకు కూడా రాహుల్ గాంధీ సమాధానం ఇచ్చారు. విదేశీ పర్యటనల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన ప్రసంగాలను రాహుల్ గుర్తు చేశారు. 'గత 60 ఏండ్లలో భారత్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు', 'భారతదేశంలో అపరిమితమైన అవినీతి' అనే వ్యాఖ్యలను నరేంద్ర మోడీ తన విదేశీ పర్యటనల్లో చేశారని, ఇలాంటి వ్యాఖ్యలు భారదేశాన్ని విజయవంతం చేయడానికి తీవ్రంగా కృషి చేసిన వారందరీని అవమానపర్చాయని రాహుల్ గాంధీ విమర్శించారు. 'కాబటి.. విదేశీ పర్యటనల్లో భారత్ పరువు తీసిన వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్రమోడీనే' అని రాహుల్ చెప్పారు. తాను ఎప్పుడూ తన దేశాన్ని కించపరచలేదు.. తాను ఎప్పుడూ అలా చేయను అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. భారత్‌లో ప్రతిపక్షాలు బలహీనంగా ఉన్నాయనే ఆరోపణలను కూడా రాహుల్ గాంధీ ఖండించారు.

నేడు కార్పొరేట్ కాలేజీలతో విద్యామంత్రి సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని కార్పొరేట్ కాలేజీ యాజమాన్యాలతో విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ)లో కీలక సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. శ్రీచైతన్య కాలేజీలో చదివే సాత్విక్ అనే విద్యార్థి ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మరణించిన విషయం తెలిసిందే. ఈ కాలంలో ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి.

దీంతో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకున్నది. ఆత్మహత్యల పట్ల విద్యార్థి, యువజన సంఘాలు, పలు రాజకీయ పార్టీలు, తెలంగాణ ప్రయివేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాల సంఘం (టీపీజేఎంఏ) రాష్ట్ర ప్రభుత్వ తీరుతోపాటు ఇంటర్ బోర్డును వ్యతిరేకించాయి. కార్పొరేట్ కాలేజీలను కట్టడి చేయాలనీ, నిబంధనలు పాటించకపోతే గుర్తింపును రద్దు చేయాలనీ డిమాండ్ చేశాయి. కొన్ని సంఘాలు కార్పొరేట్ కాలేజీలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వమే నిర్వహించాలని కోరాయి. అయితే ఈ సమావేశంలో ఏం నిర్ణయాలు తీసుకుంటారన్నది కీలకంగా మారనున్నది. ఈ సమావేశానికి ఆల్ఫోర్స్, దీక్ష, ఎక్సలెన్సియా, ఫిట్‌జీ, గౌతమి, నారాయణ, ప్రగతి, రిజోనెన్స్, ఎస్ఆర్, షాహీన్, శ్రీఆదర్శ, శ్రీచైతన్య, శ్రీమేధ, తపస్యతోపాటు టీపీజేఎంఏ అధ్యక్ష, కార్యదర్శులను కూడా ఇంటర్ బోర్డు ఆహ్వానించింది.

మరోసారి వాహనదారులపై భారం?

- టోల్ ఛార్జీలు పెరిగే అవకాశం
- ఏప్రిల్ 1 నుంచి వడ్డన
- 5శాతం నుంచి 10శాతం మేర పెంచే ఛాన్స్

న్యూఢిల్లీ : దేశంలోని వాహనదారులపై మోడీ సర్కారు మరోసారి భారం మోపడానికి సిద్ధమవుతున్నది. టోల్ ఛార్జీలు మళ్లీ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ హైవేలపై వెళ్లే ప్రయాణికులపై టోల్ భారం పడనున్నది. ఏప్రిల్ 1 నుంచి టోల్ ఛార్జీలను 5 శాతం నుంచి 10శాతం మేర పెంచేందుకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) సిద్ధమవుతున్నట్టుగా తెలుస్తున్నది. ఈ మేరకు కొన్ని జాతీయ మీడియా సంస్థలు కథనాలు వెలువరించాయి.

జాతీయ రహదారుల సంస్థ నిబంధనల ప్రకారం ప్రతి ఏడాదీ టోల్ రేట్లను సవరిస్తుంటారు. ప్రస్తుత పరిస్థితులు, వినియోగదారుల సంఖ్య, గతంలో వసూలైన టోల్ రుసుముల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకుంటారు. టోల్ వసూళ్ల విషయంలో మార్పులు చేస్తూ ఎన్‌హెచ్ఏఐ కేంద్ర రోడ్డు, రవాణాశాఖకు ప్రతిపాదనలు పంపుతుంది.

దళితులపై రెట్టింపైన దాడులు

ఐక్యతతో ప్రతిఘటనకు సిద్ధం

- ఈనెల 14న చలో హైదరాబాద్ : కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ పరిపాలనలో దళితులపై దాడులు రెట్టింపయ్యాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో 'ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులను ఐక్యతతో సామాజిక సంఘాలు ప్రతిఘటనకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఈ నెల 14న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు.దేశంలో మతతత్వ ఎజెండాను అమలు చేస్తూ, మరో పక్క దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నదని విమర్శించారు. ఇంకో పక్క పేదలపై మోయలేని భారాలు మోపుతున్నదని చెప్పారు. బీజేపీ తొమ్మిదేండ్ల పాలనలో దళిత, గిరిజన, మైనార్టీ మహిళలను టార్గెట్‌గా చేసుకుని రెట్టింపు స్థాయిలో దాడులు చేస్తున్నదని తెలిపారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు 40,072 దాడులు జరిగితే, 2021 సంవత్సరం నాటికి అవి 50,900 పెరిగాయని గుర్తుచేశారు.ఎస్సీ, ఎస్టీ లైంగిక నిరోధక చట్టాన్ని ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఈచట్టాన్ని పకడ్బందిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల ఉనికికే ప్రమాదమేర్పడిందని చెప్పారు.

తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ వచ్చే జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలన్నారు. గిరిజనులను అడవి నుంచి వెళ్లగొట్టే దుర్మార్గాలకు కేంద్రం ఒడిగడుతున్నదనీ, ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలన్నారు. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏసురత్నం, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, డీబీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహ్మ మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్య, వైద్యాన్ని అందరికీ అందించాలన్నారు. కార్యక్రమంలో బుడగ జంగాల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడమంచి రాంబాబు, తెలంగాణ దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమల్ల మోగిలయ్య, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రకాశ్‌కరత్, గంధం మనోహర్, జిల్లా నాయకులు జంగయ్య కుమార్, గంధం నాగరాజు, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మారపాక అనిల్, జె ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలకోట మేజర్‌కు సాగర్ నీరు విడుదల చేయాలి..

- అన్నదాతలు ఆందోళన
- దిగొచ్చిన అధికారులు..



నవతెలంగాణ - బోనకల్

కలకోట మేజర్‌కు సాగర్ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న మొక్కజొన్న పంటను కాపాడాలని డిమాండ్ చేస్తూ అన్నదాతలు వైరా - జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై రావినూతల - జానకీపురం గ్రామాల మధ్యగల కలకోట మేజర్‌పై ఆదివారం రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ కాలువ కింద పెద్ద బీరవల్లి, జానకీపురం, నారాయణపురం, చిన్న బీరవల్లి గ్రామాలకు చెందిన రైతులు వందలాది ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారు. కానీ బోనకల్ బ్రాంచ్ కెనాల్‌కి తక్కువ నీటిని విడుదల చేయటంతో కలకోట మేజర్‌కు నీటిని విడుదల చేయటం లేదు. దాంతో సాగునీటి సమస్యతో పంటలు ఎండిపోతున్నాయని అనేకసార్లు నీటిపారుదల శాఖ అధికారులకు అన్నదాతలు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడంతో ఆయా గ్రామాల రైతులు వందమంది రోడ్డుపై ఆందోళనకు దిగారు. నీటిపారుదల శాఖ అధికారులలో చలనం లేకపోవడంతో మండల కేంద్రంలోని నీటిపారుదల శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. దాంతో బోనకల్ ఇన్‌చార్జి డీఈ వల్లపు నాగ బ్రహ్మానికి సీపీఐ(ఎం), సీపీఐ మండల కార్యదర్శులు దొండపాటి నాగేశ్వరరావు, యంగళ ఆనందరావు ఫోన్లో సమస్యను వివరించారు. కలకోట మేజర్ వద్ద ఏఈ రాజేష్ ఉన్నారని అక్కడికి వెళ్లాలని అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాంతో దొండపాటి నాగేశ్వరరావు, ఆనందరావు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పెద్దపోలు కోటేశ్వరరావు బోనకల్ బ్రాంచ్ కెనాల్ వద్ద కలకోట మేజర్ తూము వద్దకు వెళ్లారు. అక్కడ ఏఈ రాజేష్‌తో వారు చర్చలు జరిపారు. ఈ చర్చల సందర్భంగా కలకోట మేజర్‌కు ప్రస్తుతం 120 క్యూసెక్కుల నీటిని విడుదల చేయమని ఉన్నతాధికారులు చెప్పడం, నీటిని విడుదల కూడా చేయడంతో అన్నదాతలు తమ ఆందోళన విరమించారు. కలకోట మేజర్ కింద సాగు చేసిన మొక్కజొన్న పంటలు మొత్తం తడిసే వరకు నీటిని సరఫరా చేయాలని అన్నదాతలు నీటిపారుదల శాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో రైతులు రాచబంటి స్వామి, షేక్ నాగుల మీర, పోతినేని నరసింహారావు, పెద్దపోలు రామారావు, చిన్నబోయిన నాగేశ్వరరావు, కోనంగి వేణు, రాచ బంటి సైదులు ఆ గ్రామాల రైతుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ పేరుతో హాస్టల్స్ విలీనం సరిగాదు

- ఆ ఆలోచనను విరమించుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

క్రమబద్ధీకరణ పేరుతో హాస్టళ్లను విలీనం చేయాలనే ఆలోచనను రాష్ట్ర సర్కారు విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఆదివారం ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 50 మంది కంటే తక్కువ విద్యార్థులున్న హాస్టళ్లను దగ్గరలో ఉన్న మరో హాస్టల్‌లో విలీనం చేయాలనీ, లేదంటే పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌గా మార్చాలనే ఆలోచనలో క్యాబినెట్ సబ్‌కమిటీ ఉండటం దారుణమని పేర్కొన్నారు. గ్రామీణ, ఆదివాసీ, దళిత విద్యార్థుల విద్యాభివృద్ధికి పట్టుకొమ్మలుగా హాస్టళ్లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులను దగ్గరలోని హైస్కూల్స్ నుంచి హాస్టల్స్‌లో చేర్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. వారికి మెరుగైన సదుపాయాలు, మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచకుండా వాటిని నిర్వీర్యం చేయాలని చూడటం అన్యాయమని తెలిపారు. క్రమబద్ధీకరణ పేరుతో హాస్టళ్లను మూసివేసే కుట్రలను మానుకోవాలని హితవు పలికారు. తక్షణమే నిధులు మంజూరు చేసి వాటిలో సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కేజీబీవీలలో శ్రమదోపిడీ

నాన్‌టీచింగ్ సిబ్బందికి కనీసవేతనమివ్వాలి : సీఐటీయూ కోశాధికారి వంగూరు రాములు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో పనిచేసే నాన్‌టీచింగ్ సిబ్బందితో రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నదని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేజీబీవీ నాన్‌టీచింగ్ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వంగూరు రాములు మాట్లాడుతూ.. వాటిలో ఏడు రకాల పనులు చేస్తున్న సిబ్బందితో రోజుకు 12 నుంచి 14 గంటలు పనిచేయించడం దుర్మార్గమని పేర్కొన్నారు. నెలకు రూ.9,750 వేతనం ఇస్తే ఎలా బతకాలో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు.

పెద్దపెద్ద గిన్నెలలో వండిన వంటలను కిచెన్ నుంచి డైనింగ్ హాల్‌కు తీసుకెళ్లే క్రమంలో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, అనారోగ్యాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదనపు సిబ్బందిని నియమించాలనీ, వారాంతపు సెలవులు ఇవ్వాలనీ, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీల్లో పనిచేసే నాన్‌టీచింగ్ సిబ్బంది తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

వారి పోరాటానికి సీఐటీయూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కేజీబీవీ నాన్‌టీచింగ్ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి మాట్లాడుతూ..కేజీబీవీలలో పనిచేసే సిబ్బందికి ఈఎస్ఐ, పీఎఫ్, గుర్తింపు కార్డులు, ప్రమాదబీమా, బస్సు పాసు సౌకర్యాలను కల్పించాలని కోరారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బదిలీ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా పాలడుగు భాస్కర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వై.లక్ష్మి, కాసు మాధవి

కేజీబీవీ నాన్ టీచింగ్ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా పాలడుగు భాస్కర్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా యాదరి లక్ష్మి, కాసు మాధవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా పిట్ల మహేశ్వరి, ఉపాధ్యక్షులుగా ఎస్.లక్ష్మి, సహాయ కార్యదర్శి అలవేణి ఉండనున్నారు.

గుండెపోటుతో ఇంటర్ విద్యార్థి మృతి

నవ తెలంగాణ -బోనకల్


మరీదురాకేష్

గుండెపోటుతో ఇంటర్ విద్యార్థి మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మరీదు లక్ష్మయ్య, నాగలక్ష్మమ్మ దంపతుల రెండవ కుమారుడు రాకేష్ (18) మధిరలోని ఓ ప్రయివేట్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అయితే రెండు రోజుల కిందట రాకేష్‌కు జ్వరం రావడంతో స్థానికంగా ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించారు. శనివారం ఉదయం గుండెలో నొప్పి వస్తుందని రాకేష్ చెప్పటంతో కుటుం బ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి గుండె సంబంధమైన వ్యాధి ఉందని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులకు సూచించారు. దాంతో కుటుంబ సభ్యులు శనివారం సాయంత్రం స్వగ్రామం తీసుకువచ్చారు. ఇంటికి వచ్చిన కొద్దిసేపటికి రాకేష్ గుండె నొప్పి వస్తుందని ఒక్కసారిగా మంచంపై పడుకొని వెంటనే ప్రాణాలు వదిలారు. ఇది ఇలా ఉండగా ఆదివారం సెలవు కావడంతో పాటు ఆర్థిక సమస్య కారణంగా సోమవారం హైదరాబాద్ తీసుకెళ్దామని అనుకున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. కానీ అంతలోనే రాకేష్ మృతి చెందటంతో కుటుంబ సభ్యుల రోదన వర్ణానీతంగా ఉంది. విద్యార్థి మృతి చెందటంతో ఆ గ్రామంలో విషాదఛా యలు కమ్ముకున్నాయి. సహచర విద్యార్థులు తరలివచ్చి మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. మృతదేహాన్ని సీపీఐ మండల కార్యదర్శి యంగళ ఆనందరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

మహిళలు, పురుషులు సమానం

- ద.మ.రైల్వే సెమినార్‌లో ఏజీఎమ్ పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సమాజంలో మహిళలు, పురుషులు సమానమేనని దక్షిణ మధ్య రైల్వే అడిషనల్ జనరల్ మేనేజర్ పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బాధ్యతల్ని సమానంగా పంచుకుంటేనే కుటుంబాలు ఉన్నతంగా తీర్చిదిద్దబడతాయని చెప్పారు. మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ రైల్ నిలయంలో 'మహిళల ఆరోగ్యం-రక్షణ' అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళలకు గుర్తింపు, గౌరవం, ప్రోత్సాహం ఇవ్వాలనీ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా పురుషుల ప్రవర్తన ఉండాలని చెప్పారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సుభిక్షంగా ఉంటుందన్నారు. వర్కింగ్ ఉమెన్స్‌కు ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీలత మాట్లాడుతూ సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. మహిళలకు శారీరక దృఢత్వం అవసరమన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌కు చెందిన డాక్టర్ మోనికా, డాక్టర్ సిల్వియా ఫెర్నాండెజ్‌రావు మాట్లాడుతూ వ్యాధులను సకాలంలో గుర్తించడం, నివారణ, చికిత్స, పరిసరాల పరిశుభ్రత, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షల ప్రాధాన్యత, మానసిక క్షేమం వంటి పలు విషయాలను వివరించారు.

పొన్న లక్ష్మయ్యకు నవతెలంగాణ నివాళి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నవతెలంగాణ ప్రింటింగ్ ప్రెస్ ఉద్యోగి పి నగేష్ తండ్రి పొన్న లక్ష్మయ్యకు సంస్థ ఉద్యోగులు నివాళులు అర్పించారు. నల్లగొండ జిల్లా, కట్టంగూరు మండలం చెరువు అన్నారం గ్రామంలోని స్వగృహంలో ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో నవతెలంగాణ సీజీఎం పి ప్రభాకర్, జనరల్ మేనేజర్లు వెంకటేష్, లింగారెడ్డి, రఘు, మేనేజర్లు వీరయ్య, గురు, పవన్, ఉపేందర్‌రెడ్డి, ప్రింటింగ్ ప్రెస్ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

చట్ట ప్రకారం కొనుక్కున్న భూముల మీద దౌర్జన్యం ఏంది?



జీవో నెంబర్ 15 ను వెంటనే రద్దు చేయాలి : వక్ఫ్ బోర్డ్ బాధితుల జేఏసీ డిమాండ్

- ఇందిరాపార్క్ వద్ద ధర్నా

నవ తెలంగాణ - అడిక్‌మెట్

చట్ట ప్రకారం కొనుకున్న వక్ఫ్ బోర్డ్ భూముల మీద ప్రభుత్వ దౌర్జన్యం ఏందని.. బోడుప్పల్ బాధితులకు వెంటనే న్యాయం చేయాలని వక్ఫ్ బోర్డ్ బాధితుల జేఏసీ డిమాండ్ చేసింది. ఆదివారం వక్ఫ్ బోర్డ్ బాధితుల జేఏసీ అధ్వర్యంలో 8వ రోజు రిలే నిరాహారదీక్షలు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్‌లో నిర్వహించారు. ఈ దీక్షకు ఎమ్మెల్యే ఈటల రాజేందర్, కాంగ్రెస్ మాజీ ఎంపీ వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు హాజరై మాట్లాడారు. బోడుప్పల్‌లో ఇండ్లు కట్టుకుని దశాబ్దాల నుంచి 7 వేల కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు. వారు అన్ని రకాల ఛార్జీలు కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. అయితే 2018 వరకు ప్రయివేటు భూమి అని చెప్పిన ప్రభుత్వం ఎన్నికలైపోగానే అవి వక్ఫ్ భూములని అమ్మకాలు, కొనుగోలు బంద్ చేయించారన్నారు. బోడుప్పల్‌లో భూములు కొన్నప్పుడు ఏ లిటిగేషన్ లేదని ప్రభుత్వమే క్లియరెన్స్ ఇచ్చిందని.. మరి ఇన్నేండ్ల తరువాత ఇప్పుడు వక్ఫ్ భూములని ఎలా అంటారని ప్రశ్నించారు. అప్పుడు వక్ఫ్ భూములని ప్రభుత్వానికే సోయి లేకపోతే కొన్న ప్రజలకు ఎట్లా తెలుస్తుందని ప్రశ్నించారు. ఏనాడూ బయటికి వెళ్లని వారు ఇక్కడికి వచ్చి ధర్నా చేస్తున్నారు అంటే ప్రభుత్వానికి సోయి ఉందా అని ప్రశ్నించారు. కొద్దిమంది మెప్పు కోసం ప్రజలను వేధిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆదాయం కోసం ప్రభుత్వ, బంజరు భూములను అమ్ముతున్న సర్కారు.. బోడుప్పల్ భూముల సమస్యను ఎందుకు పరిష్కరించదని ప్రశ్నించారు. వక్ఫ్ భూమి అని చట్టం నిర్ధయిస్తే వారికి ఎక్కడన్నా భూమి కేటాయించాలని, వారిని ఇబ్బంది పెట్టొద్దని అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ అనాలోచిత చర్య వల్ల విడుదల చేసిన జీవో 15 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షలో జేఏసీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, కో చైర్మెన్‌లు, కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కొత్త దుర్గమ్మ, పోగుల నర్సింహారెడ్డి, కిషోర్ గౌడ్, జేఏసీ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

తక్షణమే వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయాలి

- ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తక్షణమే వేతన సవరణ సంఘం ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు జులై ఒకటో తేదీ నుంచి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు చెల్లించాలనీ, ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. 'ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు తీసుకోవడం ఉద్యోగుల హక్కుగా ఉన్నప్ప టికీ...సక్రమంగా చెల్లించకుండా వారి హక్కులను కాలరాస్తున్నారు. 317 జీవో అమలు పేరుతో ఉద్యోగుల కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసి మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన నాలుగు డీఏలను కూడా ఇవ్వకుండా ఇబ్బం ది పెడుతున్నారు. స్వరాష్ట్రంలో సీఆర్ బిస్వాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన తొలి పీఆర్‌సీ నివేదిక అమలులో జాప్యంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు 21 నెలలపాటు పెంచిన జీతాన్ని నష్టపోయారు. ఈ ఏడాది జూన్ 30 నాటితో మొదటి పీఆర్సీ గడువు కూడా ముగియబోతున్నది. జులై ఒకటో తేదీ నుంచి కొత్త పీఆర్సీ అమల్లోకి రావాలి. ఇప్పటివరకూ కమిషన్ నియమించకపోవడం దారుణం. ఇది ఉద్యోగు లను, ఉపాధ్యాయులను దగా చేయడమే. వెంటనే ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్య లను పరిష్కరించాలి' అని లేఖలో పేర్కొన్నారు. రుణమాఫీ, ఫ్రీ యూరియా, ఇంటి కో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, గిరిజన బంధు, చేనేత బంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఖాళీ జాగా ఉన్న వాళ్లందరికీ రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సహాయం వంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

మోడీ తిరోగమన విధానాలతో దేశం వినాశనం

ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని నరేంద్ర మోడీ తిరోగమన విధానాలను అవలంబించడం వల్ల దేశం వినాశనమవుతున్నదని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌వి ప్రసాద్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలతో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తున్నదని చెప్పారు. బీజేపీ మత రాజకీయాలు దేశానికే ప్రమాదకరమని అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న కార్పొరేట్ కాలేజీ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్‌ను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి రాములు యాదవ్, నాయకులు కొమ్మూరి వెంకటేశ్ యాదవ్, ఆవుల శ్రీకాంత్ యాదవ్, సయ్యద్ తౌఫిక్ అలీ, అజుమత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాలు పేదల దోస్తీ దవాఖానాలు

డయాలసిస్ సెంటర్, బస్తీ దవాఖాన ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-దుబ్బాక

పేద ప్రజల సుస్తీని తొలగించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా బస్తీ దవాఖానాలను పేదల దోస్తీ దవాఖానాలుగా తీర్చిదిద్దినట్టు వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసి 57 రకాల పరీక్షలు, 154 రకాల మందుల్ని ఉచితంగా అందిస్తున్నట్టు స్పష్టం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆస్పత్రిలో కిడ్నీ పేషంట్ల కోసం "డయాలసిస్ సెంటర్", డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో "బస్తీ దవాఖానా"ను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు ఫారూఖ్ హుస్సేన్, యాదవ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డితో కలిసి మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. దుబ్బాక ఏరియా ఆస్పత్రి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలనూ ప్రారంభించారు. అనంతరం హెచ్‌పీ గ్యాస్ గోదాం నుంచి దుంపలపల్లి వరకు నిర్మించ తలపెట్టిన బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆస్పత్రి ప్రారంభ సమయంలో ఎంపీ ప్రభాకర్ రెడ్డి కోరిన డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కోసం ఇచ్చిన హామీ మేరకు మంజూరు చేసి ప్రారంభించుకున్నామని తెలిపారు. కిడ్నీ సంబంధిత వ్యాధుల పేషెంట్లు గతంలో కరీంనగర్, సిద్దిపేట, సిరిసిల్ల, హైదరాబాద్‌కు పోయేవారని ఇక ఆ సమస్య తీరిందన్నారు. డయాలసిస్ పేషెంట్లకు ఆసరా పెన్షన్, ఉచిత బస్సు పాసులను అందిస్తున్న ఘనత కేవలం కేసీఆర్ సర్కార్ దేనన్నారు. త్వరలోనే వంద పడకల ఆస్పత్రిలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అన్ని వసతులతో కూడిన వెజ్, నాన్-వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనుల్ని వారంలోనే ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డా.కాశీనాథ్, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, పీఏసీఎస్ చైర్మెన్ శేర్ల కైలాష్, ఏఎంసీ చైర్‌పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఏఈ పృథ్వీరాజ్, ఎంపీడీవో భాస్కర శర్మ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వానికి చెప్పు...చెంపడం ఖాయం

- చెరుకు సుధాకర్ కుమారుడికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దమ్కీ
- సంచలన ఆడియో వైరల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వాడి(టీపీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్)కి చెప్పు...వారంలో రోజుల్లో చంపడం ఖాయమంటూ కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెరుకు సుధాకర్ కుమారుడు సుహాస్‌కు దమ్కీ ఇచ్చారు. ఆదివారం ఈమేరకు సుహాస్‌కు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫోన్ చేసి బెదిరించిన ఆడియో వైరల్ అయింది. వాణ్ని చంపేందుకు తన అనుచరులు తిరుగుతున్నారనీ, వారం కంటే ఎక్కువ రోజులు బతకడం కష్టమంటూ సుధాకర్ కొడుకు సుహాస్‌కు స్వయంగా ఫోన్ చేసి హెచ్చరించారు. 'సుధాకర్‌ను చంపేందుకు వంద వెహికిల్స్‌లో తిరుగుతున్నారు. నిన్ను చంపుతారు. నీ హాస్పిటల్‌ను కూలగొడుతారు. నేను లక్షల మందిని బతికించాను. వారందరినీ నేను కంట్రోల్ చేయలేను. వాడు (చెరుకు సుధాకర్) జైల్లో పడితే నేను ఒక్కడినే పోయాను. అతన్ని ఎవరూ పట్టించుకోలేదు. ప్రజల్లో తిరిగినా, నాపై స్టేట్‌మెంట్ ఇస్తే ఊరకోం. చంపేయడం ఖాయం' కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. ఇప్పటివరకు ఆరోపణలు, విమర్శలు మాత్రమే చేసిన కోమటిరెడ్డి తాజాగా చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడటంతో కాంగ్రెస్‌లో చర్చనీయాంశమవుతున్నది.

ఉచిత ఓటర్ గుర్తింపు కార్డుల నమోదు సద్వినియోగం చేసుకోవాలి

టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఉచిత ఓటర్ గుర్తింపు ఐడి కార్డుల నమోదు కార్యక్రమాన్ని 18 సంత్సరాలు నిండిన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ రాయల్ కాలనీలోని 3వ వార్డులో ఉచిత ఓటర్ నమోదు గుర్తింపు కార్డు కార్యక్రమాన్ని టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి ప్రారంభించారు. నేటికీ సమాజంలో ఎంతో మంది 18 సంత్సరాలు నిండిన యువతీ,యువకులు ఓటరు గుర్తింపు కార్డు లేని వారు ఉన్నారని అలాంటి వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోకి తీసుకు రావటానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అహ్మద్ బామ్, నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు, అబూబిన్ అలీ, సోఫియా బేగం, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ప్రాథమిక ఆస్పత్రి ఆధ్వర్యంలో సైక్లితాన్

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్లోని ప్రాథమిక ఆసుపత్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సైక్లితాన్ కార్యక్రమం జరిగింది. మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడానికి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మేడ్చల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ నారాయణరావు, టీఎక్స్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీకాంత్, వైద్యాధికారి డాక్టర్ మంజుల, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సూపర్వైజర్లు భోగ ప్రకాష్, గొంగడయ్య ,సిబ్బంది



ప్రమీల, శివప్రసాద్, సుదర్శన్ పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

- **సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహా**

నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహా అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న హయత్‌నగర్ అంగన్‌వాడి ప్రాజెక్టు, బాలాపూర్ సెక్టర్ నుండి 30 మంది అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ బీఆర్ఎస్‌కేవీ యూనియన్ నుండి సీఐటీయూ యూనియన్‌లోకి సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ హయత్‌నగర్ ప్రాజెక్టు, బాలాపూర్ సెక్టర్ నుండి, వర్కర్స్, హెల్పర్లు, సీఐటీయూ యూనియన్‌లో చేరటం హర్షనీయమన్నారు. అంగన్వాడి సెంటర్లు ఏర్పడినప్పటి నుండి తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేంతవరకు సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు సంఘం పెట్టి అనేక సమస్యలపై ఆందోళనలు, పోరాటాలు చేసిన చరిత్ర సీఐటీయూ యూనియన్ కే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



తర్వాత మా బతుకులు బాగుపడతాయని ఎంతో ఆశతో ఉన్నా మాకు చేసిందేమీ లేదు కానీ, రాష్ట్ర ప్రభుత్వం మోయలేని భారాలు మోపి, వేతనాలు పెంచకుండా ఉద్యోగ భద్రత లేకుండా, కనీస వేతనాలు ఇవ్వకుండా, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా అంగన్వాడి వర్కర్స్‌తో ఈ ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించు కుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడు సంవత్సరాలుగా బీఆర్ఎస్‌కేవీ యూనియన్‌లో ఉన్నప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని, ఉద్యమాలు పోరాటాలు నేర్పిన సీఐటీయూ యూనియన్‌లోనే ఉంటామని, తిరిగి మాతృ సంస్థలోకే వస్తున్నామని ఆనందాన్ని వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. సీఐటీయూలో చేరిన వారిలో రబియాసుల్తానా, సత్తమ్మ ఇందిర, పద్మ, సరళ, వరలక్ష్మి ,హేమలత, జానకమ్మ, శతి, కవిత, సుజాత, ఫాతిమా, రిజ్వానాలు ఉన్నారు. అంగన్వాడి సెంటర్లు ఏర్పాటు చేసినప్పటి నుండి అతి కొద్ది జీతంతో పనిచేస్తున్న వర్కర్స్‌నీ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, కనీస వేతనం అమలు చేయాలని, అర్హులైన వారికి ప్రమోషన్స్ ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఒకానొక దిశలో అంగన్వాడి సెంటర్లను ఎత్తివేయాలని చూసిన ఈ ప్రభుత్వానికి యూనియన్ సంఘటిత శక్తితో అనేక విజయాలు సాధించి పెట్టిన ఘనత సీఐటీయూ కే దక్కిందన్నారు. సీఐటీయూ యూనియన్‌లో చేరి తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తదితరులు ఉన్నారు.

యాదవుల సంక్షేమానికి చర్యలు



- **యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించిన మంత్రులు**

నవతెలంగాణ-ఘట్కేసర్

యాదవ సంక్షేమ సంఘానికి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రులు చామకూర మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో ఘట్కేసర్ యాదవకుల సోదరుల సహకారంతో ఏర్పాటు చేసుకున్న యాదవ సంఘం భవన ప్రారంభోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని భవనాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారభించి మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో యాదవ కులస్తుల భవనాన్ని ఇంత పెద్దగా ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలోలి రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ షాదనగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కోదాడ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ స్థానిక ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి బీఆర్ఎస్ జీహెచ్ఎంసి అధ్యక్షుడు కట్టెల శ్రీనివాస్ యాదవ్ జీహెచ్ఎంసి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, పడమటి సోమారం సర్పంచ్ గణేష్ యాదవ్, పిలయిపల్లి సర్పంచ్ అందెల హరీష్ యాదవ్, మాజీ సర్పంచి అబ్బాసాని యాదగిరి యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు వేల్పుల రామకృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి అంకం సురేష్ యాదవ్, ముందుగా ఘట్కేసర్ మున్సిపాలిటీ యాదవ సంఘం నిర్మాణానికి స్థలం దానం చేసిన ఆర్ఎస్ రాజుకి, కుటుంబ సభ్యులకు, అదేవిధంగా సోదరులు ఏకతాటిపై ముందుకు వెళ్తూ ఇంతటి యాదవ సంఘం భవన నిర్మాణానికి కృషి చేసిన యాదవ సోదరులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్క కులస్తుడు మన సోదరుడిగా భవిస్తూ మనం అందరం ముందుకు వెళ్లాలని కోరారు. సుమారు 1 కోటి 30 లక్షల రూపాయల యాదవకుల సోదరుల డబ్బుతో నిర్మించిన ఇంతటి భవనం ముందు ముందు భావితరాలకు, పేద కుటుంబాలకు కల్యాణ వేదికగా ఉపయోగించకోవడానికి వీలుగా ఉంటుందని, అదేవిధంగా విద్యార్థులు చదువుకోవడానికి స్టడీ రూమ్‌కి కావలసిన ఏర్పాట్లు దాతల సహకారంతో చేస్తామని తెలిపారు.

కాలనీల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

- **మంత్రి సబితా ఇంద్రారెడ్డి**
- **కాలనీల సంక్షేమ సంఘాల సమైక్య ఏర్పాటు**

నవతెలంగాణ - మీర్‌పేట్

కాలనీలో అభివృద్ధి కోసం కాలనీల సంక్షేమ సంఘాలు ప్రభుత్వం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దాదాపు 40 కాలనీల సంక్షేమ సంఘాలు కలిసి కాలనీల సంక్షేమ సంఘాల సమైక్య ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాలు, కాలనీ వేల్ఫేర్ అసోసియేషన్స్ ఒక్కతాటిపైకి వచ్చి ఒక సంఘం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడిగా ఉన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానన్నారు. యూఎల్సీ సమస్య, ఇంటి పన్నులు, సర్వీస్ రోడ్ల నిర్మాణం, కుక్కల బెడద ఇతర సమస్యలను మంత్రి దష్టికి తీసుకువచ్చారు. అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కారం అయ్యేందుకు అధికారులను ఆదేశిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కాలనీల సంక్షేమ సంఘాల సమైక్య కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వంటేరు నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆంజనేయులతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో





డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు, కాలనీల సంక్షేమ సంఘాల సమైక్య సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

డాక్టర్స్ కాలనీలో మహిళా భవన్ ఏర్పాటు చేద్దాం : మంత్రి

సరూర్‌నగర్ :

సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలో మహిళా భవన్‌ను ఏర్పాటు చేసుకుందాం అని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం సరూర్‌నగర్ డివిజన్ పరిధి డాక్టర్స్ కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు, అసోసియేషన్ సభ్యులు కాలనీలో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి అని, ముఖ్యంగా పార్క్ సమస్య ఉంది అని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ వరద నీటి కాలువలు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎల్బీ నగర్ చౌరస్తాలో అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్లు నిర్మించి సుందరంగా తీర్చిదిద్దిందని తెలిపారు. తక్షణమే మీకున్న సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జీవి కాలనీలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, డివిజన్ అధ్యక్షులు మహేందర్, మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యం

- **హత్ సే హత్ జోడో యాత్రలో తోటకూర వజ్రేష్ యాదవ్**

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా హత్ సే హత్ జోడో యాత్ర కొనసాగుతుందని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి అధ్యక్షతన 8వ డివిజన్‌లో హత్ సే హత్ జోడో యాత్రను నిర్వహించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 8వ డివిజన్ పరిధిలోని బీబీ సాహెబ్ మక్తా శ్రీనగర్ క్రాస్ రోడ్స్ నుంచి హాథ్ సే హాథ్ జోడోయాత్ర ప్రారంభించి డివిజన్లోని ప్రతి గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన ఆవశ్యకతను, ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గాలన్నా, పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలన్నా ప్రతి పేదవాడికి ఇంటి స్థలం, ఇల్లు లేనోళ్లకు ఇల్లు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నిరుద్యోగులు నిరాశ నిస్పృహలో జీవనం కొనసాగిస్తున్నారని, వారి భవిష్యత్తు అంధకారం కాకుండా ఉండాలంటే, వారికి ఉద్యోగాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, అందుకు ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ జోడో యాత్రలో టీ.పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి



హరివర్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వన్నాల శ్రీనివాసరెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులు ఎర్ర ఐలేష్ యాదవ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మొహమ్మద్ షఫీ యుద్దీన్, ఘనాపూర్ గ్రామ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ బి బ్లాక్ అధ్యక్షులు కుర్రి మహేష్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత భద్రునాయక్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్, జంగాచారీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీస్తాయి

కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

నవతెలంగాణ - సరూర్‌నగర్

వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఎంతో దోహదపడతాయని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ అన్నారు. ఆదివారం సరూర్‌నగర్‌లోని శ్రీ విద్యా విహార్ హై స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ప్రముఖ సీరియల్ నటి మైథిలి రాజ్‌తో కలిసి కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.



ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు రూపొం దించిన పరికరాలు, ప్రాజెక్ట్ ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం నిర్వ హించే ఇలాంటి ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో ఉన్న ఆలోచనలు, ప్రతిభను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ ప్రదర్శనకు సహకరించకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లి దండ్రులకు కరస్పాండెట్ కె. శ్రీనివాస్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భారతి, కార్తిక్, కందికంటి పండరినాథ్ గౌడ్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలి

మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



నవతెలంగాగాణ-తుర్కయాంజల్

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి (బంటి) అన్నారు. ప్రగతి నివేదన యాత్రలో భాగంగా 42వ రోజు శనివారం సాయంత్రం తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మణపల్లి గ్రామంలో గడపగడపకు తిరిగి సీఎం కేసీఆర్ నాయకత్వంలో, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులను వివరిస్తూ... ప్రజలకు ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. గత 8 సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను, ఎమ్మెల్యే నుంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించటానికి అదేవిధంగా ప్రజల సమస్యలను తెలుసుకోవటానికి ప్రగతి నివేదన యాత్ర చేపట్టటం జరిగిందన్నారు. సాగర్ పీడబ్లుడీ నుంచి బ్రహ్మణపల్లి వరకు రోడ్డు విస్తరణ కోసం. రూ.12కోట్లు, సర్వీస్ రోడ్డు విస్తరణ కోసం రూ.60లక్షలు ఇతర రోడ్ల విస్తరణ కోసం 13.13కోట్ల రూపాయలు రోడ్ల విస్తరణ పనుల కోసం మంజూరు చేయటం జరిగిందని తెలియజేశారు. బ్రహ్మణపల్లి గ్రామంలో బీటీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, మిషన్ భగీరథ తాగునీటి పైపులైన్, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మతు, పూడికతీత.. అభివృద్ధి కార్యక్రమాల కోసం సుమారు 5.41 కోట్లు రూపాయ లను ఖర్చు చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తుర్కయాంజల్ మున్సిపల్ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, నాయకులు అమరేం దర్ రెడ్డి, మహీపాల్ రెడ్డి, వార్డు అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ కొండ్రు స్వప్న శ్రీనివాస్, మర్రి సంపతీశ్వర్ రెడ్డి, ఐలయ్య, ఏనుగు మల్లా రెడ్డి, అమరేందర్ రెడ్డి, కొండ్రు జంగయ్య పాల్గొన్నారు.

తమ పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్

నవతెలంగాణ - మీర్‌పేట్

తమ పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్ అన్నారు. బడంగ్ పేట్ హై స్కూల్లో చదువుతున్న లెనిన్ నగర్ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ ముగిసిన తర్వాత ఇంటిదగ్గర విద్యార్థులు చదువుకోవడం లేదని తల్లిదండ్రులు సైతం వారిని చదివించడం లేదని అన్నారు. అందువల్లనే విద్యార్థులు చదువులో వెనుకంజలో ఉంటున్నారని తెలిపారు. దానికి తోడు విద్యార్థుల తల్లిదండ్రులు చదువు పట్ల ఉపాధ్యాయులతో వాకబు చేయడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైన తల్లిదండ్రులు విద్యార్థులు పాఠశాల



నుండి రాగానే ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చదివించాలని, తమ పిల్లలు ఎలా చదువుతున్నారని ఉపాధ్యాయులతో మాట్లాడాలని సూచించారు. తమ పిల్లల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న డిప్యూటీ మేయర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజల్లో ఎన్నికలపై అవగాహన రావాలి

కాన్షీరాం సోదరి స్వర్ణకౌర్

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజల్లో ఎన్నికలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించి ఎలాంటి ఖర్చు, ప్రలోభాలు లేకుండా ఓట్లు వేసే రోజు వచ్చినప్పుడే మార్పు సాధ్యమవుతుందని బీఎస్పీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరాం సోదరి స్వర్ణకౌర్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఆమె మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా నేటికీ అనేక మంది ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. రాజ్యంగా నిర్మాత అయిన మెకాదం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అహర్నిశలు శ్రమించి ఈ దేశంలోని అన్ని వర్గాలకు ఓటు హక్కు కల్పిస్తే దానిని నేడు అవగాహన లేక నోట్లకు అమ్ముకుంటున్నారని వాపోయింది. మాన్యశ్రీ కాన్షీరాం అడుగుజాడాల్లో నడుస్తూ బోధించు, సమీకరించు అనే పద్ధతిలో ప్రతి ఒక్కరూ ఓట్ల చైతన్యం చెందేలా కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య, కాన్షీరాం కుటుంబ సభ్యులు రవీందర్ సింగ్ సోదరుడి కుమారుడు



లగ్వీర్ సింగ్, బోడుప్పల్ మాజీ ఎంపీటీసీ నత్తి జంగమ్మ జ్ఞాన ప్రచార సభ అధ్యక్షులు నల్ల బాబు, ప్రమోద్ కుమార్, భూ పోరాట సమితి అధ్యక్షులు బుగ్గ మైసయ్య, మైసగళ్ల బాలయ్య, రాపోలు శ్రీరాములు, కామగల్ల బాబు, నత్తి విజయ్, ఎర్ర మైసిగారి జంగయ్య మందుల సూర్య కిరణ్, మైసగళ్ళ జానీ కుమార్, ఏకలవ్య సంఘం అధ్యక్షులు శ్రీరాముల జ్ఞానేశ్వర్, ఈతకోట గోపాలకష్ణ జి యాకయ్య , డ్రైవర్ సంఘ అధ్యక్షులు ఏసు రాజు, బండారి సాయి, వై శ్రీనివాస్, కంచి సతీష్, నాసిక్ ప్రభాకర్, జై భీమ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాదములతో రంగుల పండుగ హెూలీని వేడుక చేసుకోండి

నవతెలంగాణ-హైదరాబాద్

బాదముల చక్కదనంతో రంగుల పండు గ హెూలీని వేడుక చేసుకోండి. ఒకరినొకరు రంగులలో ముంచుతుకుంటూ, జీవితం లో రంగులను ఆస్వాదించమని చెప్పే సమయమిది. ఆరోగ్యవంతమైన హెూలీ కోసం ప్రణాళిక చేయండి. బాదములు ఆరోగ్యపరంగా ఉత్తమమైనవి. ఈసందర్భంగా మెడికల్ డైరెక్టర్, కాస్మెటా లజిస్ట్, డాక్టర్ గీతిక మిట్టల్ గుప్తా మాట్లాడుతూ... మీరు ఓ చక్కటి స్కిన్ కేర్ ప్రక్రియను అనుసరిస్తుంటే మాత్రం హెూలీ మీకు కాస్త ఇబ్బంది కలిగిస్తుందన్నారు. మీ చర్మంను బాదములు లాంటి ఆహారాన్ని ప్రతి రోజూ తినడం ద్వారా కాపాడుకోవచ్చన్నారు. బాదములలో విటమిన్ ఈ, రాగి, జింక్, పాలీఫెనాల్స్ వంటివి ఉంటాయన్నారు. న్యూట్రిషన్, వెల్నెస్ కన్సల్టెంట్, షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ... హెూలీ పండుగ సమయాల్లో అత్యుత్తమ బహుమతిగా బాదములు నిలుస్తాయన్నారు. విభిన్న అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం బాదములు చర్మం, గుండెకు మేలు చేస్తాయన్నారు. అలాగే రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతాయన్నారు. సుప్రసిద్ధ ఫిట్నెస్, సెలబ్రిటీ ఇన్స్ట్రక్టర్ యాస్మీర్ కరాచీవాలా మాట్లాడుతూ... వినోదం, ఉత్సాహపూరితమైన కార్యక్రమాలతో కూడిన ఈ రంగుల పండుగ, వేడుకల్లో మీరు పాల్గొనేందుకు తోడ్పడుతుందన్నారు. ఆరోగ్యవంతమైన స్నాకింగ్ తీసుకుంటే వేడుకల్లో పాల్గొనేందుకు అవసరమైన శక్తి లభిస్తుందన్నారు.

కార్పొరేటర్ అనుచరుల దాడిలో యువకుడికి గాయాలు

మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు

సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకే దాడి?

నవతెలంగాణ-బోడుప్పల్

సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసినందుకు ఓ యువకుడిపై కక్ష పెంచుకున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ కె.సుభాష్ నాయక్ అనుచరులు దాడిచేసి గాయపరిచిన సంఘటన మేడ్చల్ జిల్లా, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం నాడు చోటుచేసుకుంది. బాధితుడు ఆర్.శ్రీనివాస్ నాయక్ తెలిపిన వివరాలు ఆదివారం నాడు మేడిపల్లిలోని ఓ రియల్ ఎస్టేట్ కార్యాలయం వద్ద ఓ పనిపై వెళ్ళి మాట్లాడుతుండగా 11 గంటల సమయంలో 2వ డివిజన్ కార్పొరేటర్ కె.సుభాష్ నాయక్ అనుచరులైన శివ, గోపిలు ఇద్దరూ అక్కడికి చేరుకుని దుర్భాషలాడడమే కాకుండా అకారణంగా దాడిచేశారు. ప్రాణ భయంతో స్థానిక మేడిపల్లి పీఎస్‌కు పరుగులు పెట్టగా తీవ్ర గాయాలపాలైన శ్రీనివాస్ నాయక్‌ను మేడిపల్లి పోలీసులు వెంటనే ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.

దాడిచేసె వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి :

బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ నాయక్‌పై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి హెచ్చరించారు. దాడి సంఘటన తెలుసుకుని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాస్ నాయక్‌ను పరామర్శించి, అనంతరం మేడిపల్లి సీఐ గోవర్ధనగిరిని కలిసి దాడికి గల కారణాలను వివరించారు. సుభాష్ నాయక్ కార్పొరేటర్ అయ్యాక అతని అరాచకాలు ఎక్కువయ్యాయి అన్నారు. సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేసినందుకు గత పది రోజుల క్రితం ఫోన్‌లో నానా బూతులు తిట్టడమే కాకుండా నీ అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడ్డారని, అతనిపై ఇప్పటికే పీఎస్‌లో ఫిర్యాదు చేశాడని ఇప్పుడు



మరోసారి తన అనుచరులతో కలిసి దాడి చేయించారని, ఇలాగే అతన్ని వదిలేస్తే ఇంకా అతని ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా దాడిచేసి వ్యక్తులపై అందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. పోలీసులను కలిసిన వారిలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగొని శ్రీనివాస్ గౌడ్, బంజారా సంఘం నాయకులు దేవిసింగ్, మణిరాం నాయక్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశం రాజు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొట్టుమంచి సునీల్, కాటపాక కుమార్, రాజేష్ నాయక్, టీక్యా నాయక్, సోమాని నాయక్,జి.బుజ్జి నాయక్, సంధ్యా రాణి,పార్వతీ,బీసీ సంఘం జిల్లా నాయకులు కష్ణచారీ,రాకేష్ నాయక్, రాకేష్ పాల్గొన్నారు.

దాడితో నాకెలంటి సంబంధం లేదు :

శ్రీనివాస్ నాయక్ పై జరిగిన దాడికి తనకు ఎలాంటి సంబంధం లేదని కార్పొరేటర్ సుభాష్ నాయక్ మీడియాకు తెలిపారు. తనపై కావాలనే కొంత మంది కక్షపూరతంగా వ్యవహరిస్తున్నారని సుభాష్ నాయక్ అన్నారు.

నవతెలంగాణ 9
మల్కాజిగిరి
సోమవారం 06 మార్చి 2023

నేడు చలో లేబర్ కమిషనరేట్‌ను జయప్రదం చేయండి



నవతెలంగాణ-నాచారం

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నాచారం ఏరియా కార్యదర్శి పి గణేష్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న చలో లేబర్ కమిషనర్ మహాధర్నను విజయవంతం చేయాలని కార్మిక లోకానికి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను విస్మరిస్తూ కార్మికులకు కనీస వేతనాలు కల్పించడంలో విఫలమయ్యాయన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మిక వర్గానికి కనీస వేతనాలు రూ.26వేలు నిర్ణయించాలని, వలస కార్మికులకు 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం ప్రకారం హక్కులు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, కార్మికులకు చట్టబద్ధత సౌకర్యాలు పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, బోనస్, గ్రాట్యూటీ అమలు కోసం చేపడుతున్న మహాధర్నను శ్రామికులు, కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించిన క్రిశాంక్



నవతెలంగాణ-కంటోన్మెంట్

మహిళ దినోత్సవ వారోత్సవాలు ఘనంగా జరపాలని మంత్రి కే.టీ.ఆర్ పిలుపు మేరకు వార్డు 3 బాలంరాయిలో తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖ చైర్మెన్ లిమన్నే క్రిశాంక్ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి సంబరాలు నిర్వహించారు . అనంతరం మహిళలతో కలిసి సహ పంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఒకప్పుడు వంటింటికీ పరిమితమయ్యేవారని ఇప్పుడు దేశాన్ని ఏలే శక్తి వారిలో దాగి ఉందన్నారు. అన్ని రంగాలలో మహిళలు ముందుకు రావాలని ఈ ఆధునిక యుగంలో ఇంటికి పరిమితం కాకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రఘు, మోని, సూరజ్, శ్రీను, కిరణ్, బుచ్చి, నవీన్, త్రివేద్ పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నేత సాయన్న



- మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్
- కంటోన్మెంట్‌లో సాయన్న విగ్రహం ఆవిష్కరణలో పాల్గొన్న మంత్రులు

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎమ్మెల్యే సాయన్న కంటోన్మెంట్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న జన్మదినం సందర్భంగా కంటోన్మెంట్ సిల్వర్ కాంపౌండ్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఆదివారం ఆయన విగ్రహాన్ని మంత్రులు శ్రీనివాస యాదవ్, మల్లారెడ్డిలు ఆవిష్కరించారు. మాజీ మార్కెట్ చైర్మెన్ టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ సంఘ ప్రతినిధులు ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో వారు మాట్లాడుతూ ప్రజల కోసమే ఎప్పుడూ ఆలోచించే ఎమ్మెల్యే సాయన్న ఆకస్మికంగా మతి చెందటం బీఆర్ఎస్ పార్టీకే కాకుండా రాష్ట్రానికే తీరని లోటన్నారు. ఆయన సేవలు మరవలేనివని, ఆయన ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాయన్న కుమార్తెలను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో సాయన కుమార్తెలు నివేదిత, నమ్రత బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బోర్డు మాజీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

దివంగత ఎమ్మెల్యే సాయన్న జయంతి వేడుకలను ఆదివారం కంటోన్మెంట్‌లో బోర్డు మాజీ సభ్యులు బీఆర్ఎస్ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్ వద్ద మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి సిల్వర్ కంపెనీ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమానికి బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాజశేఖర్ రెడ్డి హాజరై సాయన్న చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీఎన్ శ్రీను





ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ సంఘ ప్రతినిధి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.మాజీ సభ్యులు , ప్రభాకర్ , నళిని కిరణ్, సాయన్న కుమార్తెలు లాస్య నివేదిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్ , దినేష్ చౌద, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, ప్రభుగుప్త, పాల్గొన్నారు.

వినీత ఆధ్వర్యంలో ఘనంగా సాయన్న జయంతి

ఎమ్మెల్యే సాయన్న జయంతిని పురస్కరించుకొని తిరుమలగిరి లాల్ బజార్‌లో డీఎస్ఎస్ మహిళ నాయకురాలు ఆర్ వినీత ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వారి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. అనంతరం వినీత మాట్లాడుతూ.. సాయన్న నియోజకవర్గానికి చేసిన సేవలు, అభివద్ధి పనులు ఎవరు మరువరని అన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని పనులు ఆయన చేశారని తెలిపారు. జయశీలం గ్లోరీతోపాటు మహిళలు పాల్గొన్నారు

కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నాగారం పరిధిలోని 15వ వార్డు లోని ఈస్ట్ గాంధీనగర్ కాలానికి చెందిన యూటీలిటీ స్థలంలో కాలనీ వాసుల ,దాతల సహాయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఆదివారం ప్రారంభించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ కాలనీ వాసుల సహకారంతో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో చైర్మెన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి , వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి, కో ఆప్షన్ ఆదం షఫీ, మాజీ ఎంపీపీ స్వప్న , బీఆర్ఎస్ పార్టీ



ప్రెసిడెంట్ తేల శ్రీధర్, నిమ్మల శ్రీను , శ్రీకాంత్ యాదవ్ , సాయినాథ్ గౌడ్, పార్టీ కాలనీ అధ్యక్షులు నాంచారి కృష్ణారెడ్డి , శ్రావణ్ , లింగారెడ్డి, జస్వంత్ సింగ్, మూర్తి, ప్రభాకర్, కిలారి శ్రీనివాస్, వెంకటరమణ, పాల్గొన్నారు.

లక్ష్మీ నారాయణకు మంత్రి పరామర్శ

చీర్యాల లక్ష్మీనసింహస్వామి దేవస్థానం ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీ నారాయణ కాలికి గాయం కాగా చీర్యాలలోని ఆయన నివాసానికి మంత్రి చామకూర మల్లారెడ్డి విచ్చేసి పరామర్శించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్ ,కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి గౌడ్ ,రాము తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

- హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట్



నవతెలంగాణ-బేగంపేట్

మహిళలు అన్ని రంగాలలో వృద్ధి సాధించాలని.. మరింత చైతన్యం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటి అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులపాటు నిర్వహించనున్న ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ డి.ఎం.హెచ్. ఓ కార్యాలయం వద్ద హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సైకిల్ మరథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైద్యాధికారులు వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వెంకటి మాట్లాడుతూ మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని, సమాజంలో మార్పు తీసుకు రావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సష్టికి మూలమైన మహిళలు అన్ని రంగాలలోనూ సమున్నత స్థానంలో ఉండాలని అన్నారు. భ్రూణ హత్యల నివారణ, పిల్లల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ, నైతిక విలువలు నేర్పాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లోని చంద్రపురి కాలనీలో సీసీ కెమెరాలను ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై ప్రారంభించారు.కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఉపేందర్ యాదవ్, భద్రయ్య, చంద్రపురి కాలనీ అసోసియేషన్ వెల్ఫేర్ సభ్యులు రామకృష్ణారెడ్డి, దామోదర్, సంతోష్, శ్రీను, శివరామకష్ణ, సుమిత్ర మహంతి, రాజమౌళి, నరేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుడుగు మహేందర్ రెడ్డి, ఎమ్. కే. భద్రుద్దీన్, కాసం మహిపాల్ రెడ్డి, సుశీల్ కుమార్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షల తేదీలను ప్రకటించిన హెచ్‌ఐటీఎస్

నవతెలంగాణ-హైదరాబాద్

హిందుస్తాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హెచ్‌ఐటీఎస్) తమ ఆన్‌లైన్ ఇంజినీరింగ్ పరీక్ష హెచ్‌ఐటీఎస్ ఈఈఈ 2023, లిబరల్ ఆర్ట్స్ అండ్ అప్లయ్డ్ సైన్స్, స్కూల్ ఆఫ్ లా, ఇతర ప్రోగ్రామ్ల కోసం పరీక్ష - హెచ్‌ఐటీఎస్ సీఏటీ 2023 కోసం తేదీలను వెల్లడించింది. ఈ సందర్భంగా హెచ్‌ఐటీఎస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ఎన్ శ్రీధర మాట్లాడుతూ... రాబోయే విద్యా సంవత్సరం కోసం హెచ్‌ఐటీఎస్ఈఈఈ 2023 పరీక్షలు మే 3 నుంచి 10వ తేదీ వర కూ జరిగితే హెచ్‌ఐటీఎస్ సీఏటీ ఆన్లైన్ పరీక్ష మే 17 నుంచి మే 18 వరకూ జరు గుతాయన్నారు. హెచ్‌ఐటీఎస్ ఈఈఈ 2023 పరీక్షల కోసం దరఖాస్తులను పంపడానికి ఆఖరు తేదీ ఏప్రిల్ 30వ తేదీ కాగా, హెచ్‌ఐటీఎస్ సీఏటీ 2023 కోసం ఆఖరు తేదీ మే 14 అన్నారు. పరీక్షల్లో మెరుగైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులు 100శాతం స్కాలర్‌షిప్లను పొందవచ్చన్నారు. హెచ్‌ఐటీఎస్ ఛాన్సలర్ డాక్టర్ ఆనంద్ జాకోబ్ వర్గీసీ మాట్లాడుతూ... గత కొద్ది సంవత్సరాలుగా తమ ఇండస్ట్రీ రెడీ ప్రోగ్రామ్ల పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ ట్రెండ్కు అనుగుణంగా తాము తాజా ఇండస్ట్రీ డెవ లప్మెంట్స్ను కోర్సు కరిక్యులమ్లో భాగంగా అందిస్తున్నామన్నారు. ఇస్రో, డీఆర్ డీఓలతో కలిసి శాటిలైట్ టెక్నాలజీ, అండర్ వాటర్ రోబోటిక్స్ అండ్ కమ్యూనికేషన్ పై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ సహకారంతో ప్రో గ్రామ్లను ప్రారంభించామన్నారు. హెచ్‌ఐటీఎస్ ప్రో ఛాన్సలర్ అశోక్ వర్గీసీ మాట్లా డుతూ... విద్యా ర్థులకు సమగ్రమైన విద్యనందించడంపై హెచ్‌ఐటీఎస్ దృష్టి సారించిందన్నారు. అధిక శాతం ఇంజినీరింగ్ ప్రోగ్రామ్లను ఎన్బీఏ అక్రిడియేట్ చేసిందన్నారు.

మాదిగలకు బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తోంది

- ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ శివమాదిగ
- జవహర్‌నగర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాదయాత్ర



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రధాని మోడీ తీవ్ర అన్యాయం చేశాడని మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ శివమాదిగ అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం కార్పొరేషన్‌లో అంబేద్కర్ బస్తీ నుంచి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా శివ మాదిగ మాట్లాడుతూ మతం పేరుతో రాజకీయాలు చేస్తూ బీజేపీ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నదని, 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును తెస్తామని మాట ఇచ్చి నిలబెట్టుకోవకపోడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. బీజేపీ నాయకులను బస్తీల్లో తిరగనివ్వమని, ఎస్సీలను ఓట్లకోసమే ఉపయోగించుకుంటారని, ఇకపై బీజేపీపై పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి, సదానందం, రామ్చందర్, స్వామి, ప్రభాకర్, గోపీ, నిఖిల్, కార్తీక్, ఉదయ్, బాలకష్ణ. అనిల్, కరుణాకర్, ఎల్లయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టార్టప్స్‌లో పెట్టుబడులపై పరిగణలోకి తీసుకోవాల్సిన కీలకమైన అంశాలు

నవతెలంగాణ-హైదరాబాద్

భారతీయ స్టార్టప్ వ్యవస్థ వేగంగా వృద్ధి చెందుతుంది. మరింత మంది మదుపరులు తొలిదశ కంపెనీలలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను చూస్తున్నారు. అయితే, స్టార్టప్స్‌లో పెట్టుబడి పెట్టడం రిస్క్‌తో కూడుకున్న వ్యవహారం. అందువల్ల నిర్ణయాలను తీసుకునే ముందు పలు అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. ఓ స్టార్టప్‌లో పెట్టుబడి పెట్టాలనుకున్నప్పుడు, ఆ కంపెనీ విలువను మదింపు చేయడం అత్యంత కీలకాంశం. ఇటీవలి యూనికార్న్ బబుల్‌తో, భారతదేశంలో చాలా వరకూ స్టార్టప్‌లకు అసాధారణ విలువ కట్టారు, కానీ తమ పెట్టుబడులపై తగిన రాబడులను పొందడం మదుపరులకు చాలా కష్టతరంగా మారింది. మదుపరునిగా, పెట్టుబడులు పెట్టేముందు ఆ కంపెనీ ఆదాయం, లాభాలు దాని ధరతో మ్యాచ్ అవుతున్నాయా లేదా అన్నది చూడటం చాలా అవసరం. ఓ స్టార్టప్‌లో పెట్టుబడి పెట్టేముందు పరిగణలోకి తీసుకోవాల్సిన మరో అంశం మేనేజ్‌మెంట్ బృందం. ఈ బృందమే వ్యాపార నిర్ణయాలు తీసుకోవడంతోపాటుగా కంపెనీ తొలి దశలో వృద్ధి చెందేందుకు తోడ్పడుతుంది. అందువల్ల ఈ టీమ్ ట్రాక్ రికార్డు, అనుభవం, వారి ప్రణాళికలను అమలు చేయగల సామర్థ్యం కూడా పరిగణలోకి తీసుకోవాలి. అలాగే ఆ స్టార్టప్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న పరిశ్రమ, మార్కెట్ పరిమాణం, పోటీ సైతం పరిగణలోకి తీసుకోవాలి. స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టడం రిస్క్‌తో కూడిన వ్యవహారం. ఇక్కడ విజయవంతం అయ్యేందుకు ఎలాంటి హామీ ఉండదు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి



- శ్రీ భావన ఋషి కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు సీత ఆంజనేయులు

నవతెలంగాణ-కాప్రా

శ్రీ భావన ఋషి కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు సీత ఆంజనేయులు మాట్లా డుతూ.. తమ సొసైటీ సంబంధించి జిహెచ్ఎంసి హైదరా బాద్ వారు మంజూరు చేసిన షరతులు చేసిన లే అవుట్‌లో కమర్షియల్ షట్టర్లు, గోడౌన్ లు, స్టిల్ట్ ప్లస్ 2 లేదా 3 అంతస్తులు కంటే ఎక్కువగా ఇంటి నిర్మాణాలు చేయరాదనే కండిషన్ తో,ఇంటి పర్మిషన్లు జీహెచ్ఎంసీ అధికారులు ఇచ్చినా దానిని కాదని, కొందరు బిల్డర్స్ 5 అంతస్తులు నిర్మాణాలు చేశారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాప్రా సర్కిల్ కార్యాలయంలోని ఏసీపీ ప్లానింగ్ విభాగము, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంటనే తగు చర్యలు తీసుకుని అక్రమ కట్టడాలను ఆపాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. లే అవుట్ జీహెచ్ఎంసి వారు 2010 సం.లో కండిషన్స్ ద్వారా ఇచ్చారని, దీని లో భాగంగా బి.టీ.రోడ్లు, డ్రయినేజీ, ఎలక్ట్రిసిటీ లైన్లు సొసైటీ ఏర్పాటు చేయాలనే కండిషన్స్‌తో లే అవుట్ శాంక్షన్ చేసినందున, 2017 మహాజన సభ తీర్మానము మేరకు సభ్యులందరు బెటర్మెంట్ ఛార్జెస్ చెల్లించాలని తీర్మానం చేయగా, 60 మంది ప్లాటు కలిగిన వారు బెటర్మెంట్ ఛార్జెస్ చెల్లించగా, సుమారు 80 శాతం బి.టి రోడ్లు, డ్రయినేజీ, ఎలెక్ట్రిసిటీలైన్లు వేయడం జరిగిందన్నారు. చాలామంది ప్లాట్లు సభ్యులు నుంచి కొని ఇల్లు నిర్మించేసి, సొసైటీకి బెటర్మెంట్ ఛార్జెస్ చెలించకుండానే కొంతమంది బిల్డర్లు విక్రయిస్తునందున,మిగితా డెవలప్మెంట్ కాకుండా మిగిలిపోయే అవకాశము ఉందన్నారు. సొసైటీ నుండి బెటర్మెంట్ ఛార్జెస్ కట్టని ప్లాట్లు యజమానులందరికి మార్చి 31 లోగా బెటర్మెంట్ ఛార్జెస్ చెల్లించని యెడల కో ఆపరేటివ్ బైలా నేం : 42 /11 ప్రకారము ప్లాట్లను రద్ద చేసేందుకు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సొసైటీ ఎన్ ఓ సి లేకుండా ప్లాట్లను కానీ, ఇండ్లను కానీ ఎవరూ కొనరాదని అధ్యక్షులు సీతాంజనేయులు తెలిపారు. సొసైటీ సభ్యులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన మబ్బు పరశురాం



నవతెలంగాణ-సిటీబ్యూరో

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ అవార్డు-2023 సంవత్సరమునకు గాను జనగాం జిల్లా కళ్లెం గ్రామానికి చెందిన లెక్చరర్ మబ్బు పరశురాం ఎంపికైనట్టు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మెన్‌చ బి.యస్.ఎ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులను అందజేస్తారన్నారు. పరశురాం మాట్లా డుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోతు న్నందుకు గాను తనను ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు జాతీయ అవార్డు కమిటీ వారికి, జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.యస్.ఎ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్ విష్ణు, మొర్రి రవికుమార్ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

అమెజాన్ ప్రైమ్‌లో మార్చి 15 నుంచి డ్వేన్ జాన్సన్ స్ట్రీమింగ్

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రైమ్‌వీడియో నేడు జౌమీ కొలెట్ -సెర్రా (జంగిల్ క్రూయిజ్) రచించి దర్శకత్వం వహించగా, డ్వేన్ జాన్సన్‌తో పాటుగా డానీ గ్రాసియా, హిరామ్ గ్రాసియా, బ్యూ ఫ్లిన్ నిర్మించిన 'బ్లాక్ ఆడమ్' చిత్ర స్ట్రీమింగ్ తేదీలను ప్రకటించింది. న్యూ లైన్ సినిమా నుంచి, డీసీలో వచ్చిన ఓ క్యారెక్టర్ ఆధారంగా బ్లాక్ ఆడమ్ కథను అన్వేషించిన మొట్టమొదటి చిత్రమిది. బిల్ పార్కర్ మరియు సీసీ బెక్ సృష్టించగా, కొల్లెట్-సెర్రా దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఆడమ్ స్టికెల్ మరియు రోరీ హైన్స్, సోరాబ్ నోషిర్వానీ అందించారు. ప్రైమ్ వీడియోపై మార్చి 15, 2023 నుంచి ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో స్ట్రీమింగ్ కోసం 'బ్లాక్ ఆడమ్' చిత్రం అందుబాటులో ఉంటుంది. డీసీ ఎక్స్‌టెండెడ్ యూనివర్స్ అభిమానులు ఇప్పుడు ఉత్సాహపూరితమైన యాక్షన్ ఎడ్వెంచర్ చిత్రం, బ్లాక్ ఆడమ్‌ను యాంటీ హీరో చిత్రంగా ఆస్వాదించవచ్చు. ఇది డీసీ ఎక్స్‌టెండెడ్ యూనివర్స్ అభిమానుల చేత ఉత్కంఠ భరితమైన ప్రయాణం చేయిస్తూనే తన మంత్రముగ్ధులను చేసే ప్రదర్శనలు, యాక్షన్ ప్యాక్డ్ విజువల్స్‌తో ఆకట్టుకుంటుంది.



దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తా

- కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ గౌడ్

నవతెలంగాణ -నేరేడ్‌మెట్

గాయత్రీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిశోర్ గౌడ్ అన్నారు. ఆదివారం కాలనీ వాసులు కార్పొరేటర్‌ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆమెకు వినతిపత్రం సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో సీసీ రోడ్లు, వీధిదీపాల సమస్యలను తప్పకుండా పరిష్కారిస్తానన్నారు. కాలనీ వాసులు నందగో పాల్,విష్ణు, బబ్లూ, ప్రసాద్ ,విజయ్‌ఆనంద్, శరత్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు

డాన్ బడ్స్ మోడల్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ప్రదర్శన

నవతెలంగా-బేగంపేట్



బేగంపేట్ లోని డాన్ బడ్స్ పాఠశాలలో సైన్స్ ప్రదర్శన ఘనంగా కొనసాగింది. ముఖ్య అతిథులుగా భారత్ వికాస్ పరిషత్ రీజినల్ ప్రెసిడెంట్ కేవీ ఎస్ఆర్ ప్రసాద్, భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రెసిడెంట్ నీ నరేంద్ర కృష్ణ హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు ఇ.డి నాగరాజు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి కేంద్రీ కరిం చేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని అన్నారు. టీఆర్ఎస్ఎంఏ ప్రతినిధులు అల్తాఫ్, సోమ సుం దరం, విజయరామరాజు, కరణ్, సెంట్ లూయిస్ స్కూల్ ప్రధానోపాధ్యాయిని ఇ డి నవిత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

యశోద ఆస్పత్రిలో 'పల్మోనరీ ఫంక్షన్ టెస్టింగ్' ల్యాబ్ పారంభం



నవతెలంగాణ-బేగంపేట్

హైటెక్ సిటీ యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఊపిరితిత్తుల పనితీరు, వాటి సామర్థ్యలను అంచనావేసే "పల్మోనరీ ఫంక్షన్ టెస్టింగ్ సమ్మిట్ 2023" పేరిట తొలి జాతీయ పల్మోనాలజీ సదస్సు, లైవ్ వర్క్ షాప్ శనివారం ప్రారంభమై రెండు రోజులపాటు 500 మందికి పైగా దేశం నలుమూలల నుంచి వచ్చిన ప్రముఖ పల్మనాలజీ నిపుణులు హాజరై విజయవంతం చేసారు. ప్రొఫెసర్. రణదీప్ గులేరియా (న్యూఢిల్లీ), ప్రొఫెసర్. దీపక్ తల్వార్ (న్యూఢిల్లీ), ప్రొఫెసర్. ఎస్ కె ఛబ్రా (న్యూఢిల్లీ), ప్రొఫెసర్. సందీప్ సాల్వి (పూణె), డాక్టర్. రిచా గుప్తా (ఢిల్లీ), డాక్టర్. అత్రి జి (రాంచీ), డాక్టర్. అర్జున్ పి (త్రివేండ్రం) ఉన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో ప్రఖ్యాతిగాంచిన వైద్యులు ఎందరో ఉన్నా రు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ డైరెక్టర్, డాక్టర్. పవన్ గోరుకంటి మాట్లాడుతూ, ఊపిరితిత్తుల పనితీ రును, వాటి సామర్థ్యాన్ని అంచనా వేసేందు ఇప్పటికి అనేక వైద్య కేంద్రాలలో సాధారణ స్పిరోమెట్రీనే ఉపయో గిస్తున్నారని... అధునాతనమైన వైద్య విధానాలను అందించడంలో ఎల్లప్పుడూ ముందుడే యశోద హాస్పిటల్స్, ఇప్పుడు ఊపిరితిత్తుల పనితీరును, వాటి సామర్థ్యాన్ని ఖచ్చితంగా అంచనా వేసే అత్యాధునిక పీఎఫ్‌టీ (పల్మోనరీ ఫంక్షన్ టెస్టింగ్), ఓసిల్లోమెట్రీ, బాడీ బాక్స్-ప్లెథిస్మోగ్రఫీ, వంటి అధునాతన వైద్య విధానాలను అందుబాటులోకి తీసుకోస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో ఊపిరితిత్తులకు సంబంధించిన ఈ వైద్య విధానాలను ఎలా చేయాలో అర్థం చేసుకోవడంలో పల్మోనాలజిస్టులను ప్రాక్టీస్ చేయడంతోపాటు, దేశం నలు మూలల నుంచి వచ్చిన ప్రముఖ పల్మనాలజీ నిపుణులతో వారి అనుభవాలను పంచుకునే విధంగా ఈ రెండు రోజుల జాతీయ సదస్సు, లైవ్ వర్క్ షాప్ రుపొందిచడం జరిగిందని డాక్టర్. పవన్ గోరుకంటి తెలియజేసారు. పల్మనాలజీ సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్. వి. నాగార్జున మాటూరు మాట్లాడుతూ, హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్ పల్మనరీ మెడిసిన్ విభాగం అత్యాధునిక ప్రపంచస్థాయి పల్మనరీ ఫంక్షన్ టెస్టింగ్ " పీఎఫ్‌టీ సెం టర్"ను ప్రారంభించింది. తొమ్మిది విభిన్న పరికరాలతో, ఈ కేంద్రం దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద పీఎఫ్‌టీ కేంద్రం. స్పిరోమెట్రీ, ఓసిల్లోమెట్రీ (ఇంపల్స్ మరియు ఫోర్స్డ్ టెక్నిక్స్), ఎఫ్ఈఎన్ఓ, డీఎల్‌సీఓ అంచనా, బాడీ ప్లెథిస్మోగ్రఫీ, 6 నిమిషాల నడక పరీక్ష, కార్డియో పల్మనరీ ఎక్సర్‌సైజ్ టెస్టింగ్ మరియు కండరాల బలాన్ని అంచనా వేయడం వంటి అనేక అత్యాధునిక పరీక్షలు ఈ కేంద్రంలో అందు బాటులో ఉన్నాయి అని డాక్టర్.వి.నాగార్జున మాటూరు తెలిపారు. ఈ పరీక్షలను నిర్వహించడంలో బాగా శిక్షణ పొందిన పీఎఫ్‌టీ ఉత్తమ సాంకేతిక నిపుణు లను కూడా ఈ విభాగం కలిగి ఉంది. ఈ అత్యాధునిక సదుపాయాలు కలిగి ఉండడం మన రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు.



'వేసవిలో దాహాన్ని తీర్చేందుకే చలివేంద్రాలు'

నవతెలంగాణ-కాప్రా

వేసవిలో దాహాన్ని తీర్చేందుకే చలివేంద్రల ఏర్పాటు అని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చక్రిపురం చౌరస్తాలో ఫ్రిజ్ లతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఖర్చుతో సిటీలో ఎక్కడ లేని విధంగా సుమారు 2000 లీటర్ల సామర్థ్యం గల నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, ట్రస్టు ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్, హనుమంతు నాయక్, రాఘవరెడ్డి ,మహేందర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, శ్రీశైలం, వెంకటేష్ గౌడ్ ,యాదిరెడ్డి, మహిపాల్ రెడ్డి ,రమణ, కిషన్ నాయక్, నరసింహ, శ్రీనివాస్ నాయక్, ముకుంద రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ,బాలు యాదవ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 2nd SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT :: AT : HYDERABAD
OS No. 1226 of 2019

Between :
State Bank of India ...Plaintiff
And
M V L Narayana Goud ...Defendant
To
Musigumpala V L Narayana Goud
S/o. M Ramu, Age Major,Occ: Employee
R/o H.No B-2-4- M C H Colony,
Amberpet Hyderabad- 500 013.
...Defendant

NOTICE

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 20.03.2023. Hence your are hereby directed to appear before the said court on 20.03.2023 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.

//By order of the Court //
B. Sriram Kartik,
S Kishore, Advocates,
Plot No.22, Sri Sai Nagar Colony,
Road No.4, GSI Post,
Hyderabad-500 068.

IN THE COURT OF THE HON'BLE 2nd SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT :: AT : HYDERABAD
OS No. 455 of 2019

Between :
State Bank of India ...Plaintiff
And
N Uppender Reddy & another
...Defendants
To,
N Uppender Reddy S/o Narayana Reddy, Occ: Business, R/o 8-1-18/42, Kranthi Nagar Kharmanghat Ranga Reddy District.
2. N Narayana Reddy,Occ: Business, R/o 8-1-18/42, Kranthi Nagar, Kharmanghat Ranga Reddy District.
...Defendants

NOTICE

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 20.03.2023. Hence your are hereby directed to appear before the said court on 20.03.2023 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.

//By order of the Court //
B. Sriram Kartik,
S Kishore, Advocates,
Plot No.22, Sri Sai Nagar Colony,
Road No.4, GSI Post,
Hyderabad-500 068.

IN THE COURT OF THE HONORABLE DISTRICT JUDGE AT NIZAMABAD
I.A. NO 850 OF 2022
IN
C.M.A NO OF 2022

Between Mohd.Saleem s/o Late Abdul Bari @ Abdul Bahi , Aged about 32 years, Occu; Business , R/o H.No 3-52, Daryapur village , Navipet Mandal , Dist. Nizamabad Presently Residing H.No. 9-14-131, Khoji colony, Nizamabad
Appellant/ Defendant
And
Sri.J.Naggeshwar rao s/o Raghavaiah aged about 72 years occ : Retired employee R/o H.No. 2-222-307,Plot No. 69/A, Bhagyanagar colony, Opp: KPHB, Near Shiva Parwathi Theater ,Medchal.
Respondents / Plaintiff
To
Sri.J.Naggeshwar rao s/o Raghavaiah aged about 72 years occ : Retired employee R/o H.No. 2-222-307,Plot No. 69/A, Bhagyanagar colony, Opp: KPHB, Near Shiva Parwathi Theater ,Medchal.

Where as above named Petitioner / respondent has instituted CMA against the order in I.A.No. 680 of 2020 in O.S. No.216 of 2020 of the file of Honorable Junior civil judge , Nizamabad , you are hereby summoned to appear in this court in person or by Pleader duly instructed and able to answer all material question relating to the suit or who shall be accompanied by some other persons able to answer all such questions on the 13th day of March 2023 at 10.30'oclock in the forenoon to answer the claim and you are directed to produce on that day all documents on which you lead to rely in support of your defense.

Take notice that in default of your appearance on the day above mentioned the suit will be determined in your absence.

\\By the Order of the Court

J.Venkateshwar
B.com.LLM.
And
N.Santosh M.Shyam Babu
Advocates. H.No 6-14- 32
Namdevwada, Nizamabad.
Cell No. 9866228425.

బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-ఓయూ

ప్రతీ రోజు రాత్రి ఓయూ లైబ్రెరీ ముగిసిన అనంతరం పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు సెంటినరి వెళ్లే దారిలో వీధి దీపాలు అంతంత మాత్రమే వెలుగుతుండడం, ఇంకొకవైపు ఈ రహదారి వెంట కుక్కల బెడద, రాత్రి అవుటర్స్, ఇతరుల వచ్చి మద్యం,ధూమపానం చేస్తుండడంతో అమ్మాయిలు ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఆ సమయంలో ఓయూలో ఏర్పాటు చేసిన బస్సును ఒక ట్రిప్ సెంటినరి వసతి గృహానికి, ఇంకొక ట్రిప్ లేడీస్ హాస్టల్‌కు వేసేందుకు ఓయూ అధికారులు చొరవ చూపాలని విద్యార్థినిలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పూట ఏదైనా జరగరానిది జరిగితే ఓయూ ప్రతిష్టాత్మక కాస్త ఇబ్బందిగా మారుతుందని, కావున బస్సు సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

'తెలంగాణ సారస్వత పరిషత్తు పురస్కారాలకు రచనలు పంపండి'

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ సారస్వత పరిషత్తు 2023 సంవత్సరానికి ఉత్తమ గ్రంథ పురస్కారాలకు రచనలు ఆహ్వానిస్తున్నట్టు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీలోగా రచనలు పంపవచ్చు అని అన్నారు. పద్యకవిత్వం/గేయకవిత్వం, వచన కవిత్వం, కథ, విమర్శ, నవల, ఇతరాలు, యువ పురస్కారం అనే ఏడు పురస్కారాలు ఉన్నాయి. యువ పురస్కారాలకు 35 ఏండ్లలోపు యువ రచయితలు, రచయిత్రల రచనలే అర్హం. ఇతర పురస్కారాలకు రచయితల వయోపరిమితి లేదు. గ్రంథ రచయితలు జన్మత తెలంగాణ వారై వుండాలని, ఇతర ప్రాంతాలవారు అర్హులు కారని తెలిపారు. 2021, 2022 సంవత్సరాల్లో తొలిముద్రణ పొందిన పుస్తకాలు పంపాలి. కవిత్వమైతే కనీసం 60 పుటలు, కథ, విమర్శ, నవల, ఇతర ప్రక్రియలైతే 100 పుటలకు తక్కువ ఉండరాదు. పుస్తకం మూడు ప్రతులను తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్-1 చిరునామాకు పంపాలని సూచించారు

టిఫిన్, టీ సెంటర్లలో విచ్చలవిడిగా డొమెస్టిక్ సిలిండర్లు

- పట్టించుకోని విజిలెన్స్ అధికారులు.
- ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది..?

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ చౌరస్తాలో గల టిఫిన్, టీ, సెంటర్లలో ఒక్కొక్క హొటల్లో సుమారు 5 నుంచి 7 డొమెస్టిక్ సిలిండర్లను బహిరంగంగా పెట్టుకుని వాడుతున్నారని స్థానికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. కమర్షి యల్ సిలిండర్లు వాడకుండా ఇండ్లలో వాడే చిన్న సిలిండర్లు వాడుతున్న వ్యాపారస్తులు పై విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. అసలు టిఫిన్, టీ ,సెంటర్ల వాళ్లకు ఇన్ని చిన్న సిలిండర్లు ఎలా ఇస్తున్నారు, డీలర్లకు తెలియకుండా సిలిండర్లు రవాణా చేసే ఆటో డ్రైవర్లు, ఎక్కువ రేటు తీసుకొని బ్లాక్ దందా చేస్తున్నారా? లేక గ్యాస్ డీలర్ల అను మతితోనే ఈ బ్లాక్ దందా నడుస్తుందా? వచ్చిన లాభాలు విజిలెన్స్ అధికారులకు కూడా ఇస్తున్నారా అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఒక ఇంటికి ఒక కనెక్షన్ మాత్రమే ఇస్తారు, సంవత్సరానికి 8 సిలిండర్లు మాత్రమే ఇస్తారు. మరి ఇలాంటి హొటల్



నిర్వాహకులకు విచ్చలవిడిగా అడిగినన్ని సిలిండర్లు ఎవరు ఇస్తున్నారు? ఎలా వస్తున్నాయని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రమాదాలు జరిగితే ఇన్సూరెన్స్ వస్తుందా?, ఎవరు బాధ్యత వహిస్తారని కూడా ప్రశ్నలు వస్తున్నాయి. ప్రజలు, టిఫిన్ సెంటర్ల వద్ద టీ సెంటర్ ల వద్ద ఎక్కువసేపు నిలబడాలంటే భయపడు తున్నారు.బస్టాండ్‌లోనే ప్రయాణికులు నిల్చున్న ప్రదేశాలలో టీ బండ్లు ఎక్కువగా ఉన్నాయి. వెంటనే అధికారులు, గ్యాస్ డీలర్లు చర్యలు తీసుకుని డొమెస్టిక్ సిలిండర్‌లను, టిఫిన్ సెంటర్లలో వాడకుండా చూడాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభు త్వానికి ఆదాయం రాకుండా కమర్షియల్ సిలిండర్లు వాడకుండా, చిన్న సిలిండర్లు వాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి



ఇండ్లలో వాడుకునే వంట గ్యాస్ చిన్న సిలిండర్లు రహమత్ నగర్ బస్టాండ్ సెంటర్‌లో గల టిఫిన్ సెంటర్లలో, టీ, సెంటర్లలో వాడుతున్నారు. ఒక్కొక్క హొటల్లో ఐదు నుంచి ఏడు వరకు బహిరంగంగానే కనపడు తున్నాయి. ఈ విధంగా వాళ్ల ఇండ్లలో ఎన్ని సిలిం డర్లు నిల్వ ఉంచారో తెలియదు. కమర్షియల్ సిలిం డర్లు వాడకుండా ప్రభుత్వానికి నష్టం కలిగి స్తున్న వ్యాపారస్తులపై చర్యలు చిన్న సిలిండర్లు టిఫిన్ సెంటర్లలో వాడితే పేలిపోయే ప్రమాదం ఉంది. వెంటనే అధికారులు, గ్యాస్ డీలర్లు, డొమెస్టిక్ సిలిండర్లు టిఫిన్ సెంటర్లలో వాడే వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

– వరప్రసాద్, రహమత్ నగర్ నివాసి

మోడీ తిరోగమన విధానాలు
దేశాన్ని వినాశనం వైపు నెడుతున్నాయి



- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి.ప్రసాద్

నవతెలంగాణ-బంజారాహిల్స్

మోడీ తిరోగమన విధానాలు దేశాన్ని వినాశనం వైపు నెడుతున్నాయని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి.ప్రసాద్ అన్నారు. హైదరాబాద్, పంజాగుట్ట, ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. రాములు యాదవ్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి వెంకటేష్ యాదవ్, హైదరాబాద్ జిల్లా నాయకులూ ఆవుల శ్రీకాంత్ యాదవ్, సయ్యిద్ తౌఫిక్ అలీ, అజమత్ ఖాన్ లతో కలసి ఆర్.వి.ప్రసాద్ మాట్లాడారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కేవలం తన కార్పొరేట్ మిత్రులు అదానీ, అంబానీ లకోసమే పాలనా కొనసాగిస్తున్నదని మండిపడ్డారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు అనేక బాధలు పడుతున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వ రాజకీయాలు దేశానికి ప్రమాదకరంగా మారుతున్నాయని, ధరల పెరుగుదల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. పధాని మోడీ మౌనం విడి తక్షణమే పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్పొరేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్పొరేట్ కాలేజీ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని అయన విజ్ఞప్తి చేశారు. కాకతీయ మెడికల్ కళాశాల యాజమాన్యం ర్యాగింగ్ ముప్పును అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని అయన విమర్శించారు.

సావిత్రిబాయి ఫూలే సాంస్కృతికోత్సవాలు జయప్రదం చేయండి



- పోస్టర్ ఆవిష్కరణలో స్వేచ్ఛ జేఏసీ నేతలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

చదువులతల్లి సావిత్రిబాయి ఫూలే 126వ వర్ధంతి పురస్కరించుకుని స్వేచ్ఛ జేఏసీ, సాంస్కృతిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రధాన ఆడిటోరియంలో ఈనెల 10న సాయంత్రం 5 గంటలకు జరుగు 'సాంస్కృతికోత్సవాలు-ఆట,పాట' కార్యక్రమాలను జయప్రదం చేయాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. 10వ తేది కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం టీపీఎస్‌కే హాల్‌లో విడుదల చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ రమేష్, కోకన్వీనర్లు కోలాజనార్ధన్, వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్, డీబీఎఫ్ నాయకులు శంకర్, టీపీటీఎల్ఎఫ్ నాయకులు విజయ్ కుమార్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టనర్సింహా, బహుజన ధూంధాం నాయకుడు మచ్చ దేవేందర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటరమేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు పరశురామ్, టీపీఎస్‌కే నేత భూపతి వెంకటేశ్వర్లు. డీబీఎఫ్ నాయకులు పులి కల్పన, చింతయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి ఫూలే ఈ దేశంలో మహిళలు, అమ్మాయిలకు, అణగారిన వర్గాలకు చదువు కోసం మొట్ట మొదటి పాఠశాల ఏర్పాటు చేసిన మహనీయురాలు అని అన్నారు. మనువాదం వేల ఎండ్లుగా శూద్రులకు, మహిళలకు, దళితులకు చదువకుండా చట్టాలు చేసి, వారిని శాశ్వత బానిసత్వంలోకి నెట్టే కుట్ర చేసిందన్నారు. ఆ మనువాదుల అంధాకారపు, నీచమైన ఆచారాన్ని ఎడమ కాలితో తన్ని తానే చదివి, అందరి కోసం చదువని నేర్పి తానే వెలుగైందన్నారు. నేటికి మనువాదుల ఆగడాలు దేశంలో, రాష్ట్రంలో పెట్రేగి పోతున్నాయని, అందుకే మనువాదాన్ని ఎదుర్కొందాం అంటూ మతోన్మాద దాడులను నిరసిస్తూ, రాజ్యాంగం రక్షించుకోవడమే ప్రగతిశీల శక్తుల కర్తవ్యంగా భావిస్తూ 'సావిత్రి బాయి ఫూలే యాదిలో' సాంస్కృతికోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. వీటిలో 20పైగా సాంస్కృతిక సంస్థలు పాల్గొంటున్నాయని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు స్వేచ్ఛ జేఏసీ, సాంస్కృతిక సంఘాలు పిలుపునిస్తున్నాయని వారు తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

సోషల్ సైన్సెస్‌లో నేషనల్ రిసెర్చ్ ఫెలోషిప్‌నకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైస్ (ఐపీఈ) డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాసమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు .... కు మెయిల్ చేయాలని సూచించారు.



పేదలకు ఉపకరించేలా ఫంక్షన్ హాళ్లు

- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్‌లోని లాలాపేట ప్రాంతం వివిధ సదుపాయాలతో నగరంలోనే ప్రత్యేక గుర్తింపునకు నోచుకోనుందని, కొత్తగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణం పేదలకు ప్రయోజనం కలుగుతుందని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. లాలాపేటలో నిర్మిస్తున్న జీహెచ్ఎంసీ కొత్త ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులను ఆయన ఆదివారం తనిఖీ చేశారు. స్లాబ్ నిర్మిస్తున్న తీరుతెన్నులను పరిశీలించారు. రెండు ఫ్లోర్లతో రూ.6.99 కోట్లతో నిర్మించే ఫంక్షన్ హాల్‌లో వివిధ సదుపాయాలు కల్పించాలని సూచించారు. అదే విధంగా లాలాపేటలో రూ.6 కోట్లతో నిర్మిస్తున్న కొత్త స్విమ్మింగ్ పూల్ అంతర్జాతీయ ప్రమాణాలతో రూపు దిద్దుకోనుందని పేర్కొన్నారు.

తృణ ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ

- ప్రొ.ఎస్.గంగాధర్ రావు



నవతెలంగాణ-ఓయూ

సైన్స్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (టీఎస్‌కాస్ట్) సౌజన్యంతో ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కళాశాలలోని వృక్ష శాస్త్ర విభాగ సెమినార్ హాల్లో " హెల్త్ అండ్ న్యూట్రిషనల్ బెనిఫిట్స్ ఆఫ్ ఇండియన్ మిల్లెట్స్" అనే అంశంపై ప్రొ. కె. శైలజ ఆధ్వర్యంలో ఆమె అధ్యక్షతన ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఉస్మానియా యూనివర్సిటీ, అనుబంధ కళాశాలల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జాతీయ సదస్సు ప్రారంభ, ముగింపు సమావేశాలకు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. బి. వీరయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. బి. విద్యా వర్ధిని, ఓయూ యూజీసీ డీన్ ప్రొ. జి. మల్లేశం, ఓయూ వృక్ష శాస్త్ర విభాగాధిపతి ప్రొ. బి. రమాదేవి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ ప్రొ. ఇ.సుజాత, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్. గంగాధర్ రావు, జియో వెల్నెస్ సెంటర్ వ్యవస్థాపకులు డా.జి.ప్రాన్సిస్ పాల్గొని తృణ ధాన్యాల ఆవశ్యకతపై ప్రసంగించారు. అతిథులు మాట్లాడుతూ "భారత దేశంలో రోజు రోజుకీ తృణ ధాన్యాల ప్రాధాన్యత పెరుగుతుంది. ఐక్యరాజ్య సమితి 2023వ సంవత్సరాన్ని అంతర్జాతీయ తృణ ధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది అంటే తృణ ధాన్యాలకు ఉన్న ప్రాధాన్యత మనమందరం గుర్తించాలి. ప్రాచీన కాలంలో ప్రజలు తృణ ధాన్యాలను తరచుగా వాడడం వల్ల బీపీ, డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యలు లేకుండా జీవించారు. కానీ నేడు ప్రజల జీవనశైలిలో వచ్చిన మార్పులు, ఆధునికత, ఆర్థిక పురోగతి వల్ల తృణ ధాన్యాల స్థానాన్ని బియ్యం ఆక్రమించాయి. దీని వల్ల ప్రజల్లో అనారోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. ఆహారపు అలవాట్లు, సమతుల్య ఆహారం, తృణ ధాన్యాల వాడకం వల్ల మెడిసిన్ వాడడం తగ్గిపోతుంది. మిల్లెట్స్ మిరాకిల్స్ చేయగలవు". అని అన్నా రు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర అధ్యాపకులు ప్రొ. నిర్మలా బాబు రావు, ప్రొ.సబిత, డా. నాగేశ్వర రావు, డా.వెంకటరమణ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అధ్యా పకులు డా. సయేద అజీమా ఉన్నీసా, డా.శశికళ, డా.మంచాల లింగస్వామి, కె.స జన్, బి. భీమ్ రావు, డా. సుమన్, డా.రఘు, పరిశోధకులు డా.గాజుల ప్రభాకర్, నీతా కాగడ, ఎం. కవిత, బద్దేపూరి మహేష్ కుమార్, డా.శ్రీలత, కొంగల రమేష్, పీజీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలు తగ్గించాలి

- ఐద్వా నగర కార్యదర్శి కె.నాగలక్ష్మి
- ఖాళీ సిలిండర్లతో మహిళల నిరసన

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఐద్వా నగర్ కార్యదర్శి కె.నాగలక్ష్మి, సహాయ కార్యదర్శులు విమల, వరలక్ష్మిలు డిమాండ్ చేశారు. ఐద్వా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ తరఫున కవాడిగుడాలో నిరసన కార్యక్రమం జరిగింది. మహిళలందరూ తమ తమ ఇండ్ల ముందు ఖాళీ సిలిండర్ల ను పెట్టి గంటెలతో మోగిస్తూ వినూత్నంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలందరికీ అచ్చె దిన్ అని చెప్పి సచ్చేదిన్ తెచ్చారని మండిపడ్డారు. ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న ధరలకు తోడు గ్యాస్ ధరలను విపరీతంగా పెంచడంతో ఖాళీ సిలిండర్లతో సంబరాలు చేసుకోవాలా అని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 8 ఏండ్లలో 13 సార్లు గ్యాస్ ధరలు పెంచారని,



రూ. 1200 రూపాయలు సిలిండర్‌కే పోతే చాలీ చాలని వేతనాలతో తిండి ఎలా తినాలని వారు ప్రశ్నించారు. అంబానీ ఆదానీలకు దేశ సంపదను దోచి పెడుతున్న ప్రభుత్వం ప్రజలపై పెను భారాలు మోపుతోందనీ, ఇప్పటికే మహిళలు సరైన ఆహారం పొందలేక రక్త హీనత తోబాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరల భారం మహిళలపై మరింత ప్రభావం చూపుతుందని వారు చెప్పారు .ప్రభుత్వం గ్యాస్ ధరలు తగ్గించకపోతే మహిళలు మరిన్ని ఆందోళనలు చేసి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో అనసూయ, లక్ష్మి లత, రాణి తదితరులు పాల్గొన్నారు.



కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ నిరసన

నవతెలంగాణ-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) ముషీరాబాద్ జోన్ కన్వీనర్ ఎం దశరథ్ డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) భోలక్ పూర్ కమిటీ ఆధ్వర్యంలో కట్టెల పొయ్యి మీద వంట చేస్తున్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టినప్పుడు గ్యాస్ సిలిండర్ ధర రూ. 400 ఉండగా ప్రస్తుతం రూ.1200కు పెంచి ప్రజలపై ధరల భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టడానికి మోడీ ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుతున్నారని ధ్వజమెత్తారు. మధ్యతరగతి వర్గాలకు జీవనోపాధి కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు, ఎల్ఐసీ, రైల్వేలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎం కృష్ణ స్వామి, వెంకటేష్, ఎం సాయిబాబా శ్రీనివాస్ బొగ్గు రాములు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రజలను చైతన్యం చేసే బాధ్యతను కళాకారులు తీసుకోవాలి



- ప్రజానాట్యమండలి మాజీ కార్యదర్శి దేవి

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వాలను ఎండగడుతూ.. ప్రజలను చైతన్యం చేసే బాధ్యతను కళాకారులు తీసుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి మాజీ కార్యదర్శి పీపే దేవి పిలుపునిచ్చారు. ఆదివారం గోల్కొండ క్రాస్ రోడ్ లోని ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజానాట్యమండలి మాజీ నగర కార్యదర్శి నాగటి మారన్న అధ్యక్షతన 1985 నుంచి ప్రజానాట్యమండలిలో పనిచేసిన కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిపే దేవి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కట్ట నర సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వేచ్ఛ స్వాతంత్రం కోసం ప్రజానాట్యమండలి స్థాపించబడిందని, పాలకుల ప్రస్తుతం లక్ష్యాలను మరుగున పడిపోతున్నాయని ప్రజా కలలను కాపాడే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కళాకారుల ఏకదటిపై రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రజల జీవన విధానాన్ని సాంప్రదాయాలను ప్రభుత్వాలు గైడ్ చేస్తున్నాయని ఇది మంచి పద్ధతి కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర అధ్యక్షులు బి సోమన్న వాసు కుమార్ నరసయ్య సైదులు ప్రస్తుత అధ్యక్షులు పవన్ రాజు గోపి కళ్యాణ్ శశికళ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధిపత్య రాజకీయాల వల్ల సమాజానికి తీవ్ర నష్టం



- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రగతి భవన్ సీఎంఓ ఆఫీస్, రాజ్ భవన్ ల మధ్య జరిగే ఆధిపత్య రాజకీయాల వల్ల తెలంగాణ సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుందని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆరోపిం చారు. ఆదివారం హిమాయత్ నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యకలాపాలు జరగవలసిన ప్రగతి భవన్ రాజకీయ కార్యకలాపాలకు వేదికైందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఆధిపత్య రాజకీయాల వల్ల తెలంగాణ సమాజానికి తీరని శాపంగా మారిందని ఆరోపించారు. ఉభయ పార్టీలు, రాజ్ భవన్, ప్రగతి భవన్ వర్గాలు తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపకుండా ప్రధానంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, వ్యవసాయ, నీటిపారుదల, పారిశ్రామిక, విద్యా, వైద్య ఆరోగ్యం, సంక్షేమ రంగాల పట్ల, రాజ్యాంగం కల్పించిన దళిత బహుజన వర్గాలకు, రాజ్యాంగ హక్కుల పట్ల తీవ్రంగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఇరువర్గాల వైఖరి వల్ల దళిత బహుజనుల సంక్షేమం అంధకారమైందన్నారు. శాసన సభ ఆమోదించిన పలు బిల్లులను సక్రమంగా రూపొందించకపోవడం వల్ల గవర్నర్ ఆమోదం తెలపకపోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొందని చెప్పారు. రాజ్యాంగ ప్రజాస్వామిక శాసన సభ వ్యవస్థలను అగౌరపరుస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో రాజ్ భవన్, ప్రగతి భవన్ వర్గాలపై చర్యలు తీసుకోవడానికి భారత రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చొరవ చూపాలని, పాలనా సంక్షోభం నుంచి విముక్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన

నవతెలంగాణ-అడిక్‌మెట్

రోజురోజుకు పెరుగుతున్న వంటగ్యాస్ ధరలు పేదలపై పెనుభారంగా మారుతున్నాయన్నాయని సి.పి.ఐ (ఎం.ఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం. హన్మేష్ అన్నారు. పెరిగిన వంటగ్యాస్ ధరలను నిరసిస్తూ ఆదివారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్ ముందు గ్యాస్ సిలిండర్ లతో నిరసన తెలిపి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కార్పొరేట్ కంపెనీలు వేల కోట్లు ఎగవేస్తున్నా పట్టించుకోని ప్రభు త్వాలు, ఆ నష్టాలను భారాలను ప్రజలపై మోపుతున్నా యన్నారు. ఐఎఫ్‌టీయూ నగర అధ్యక్షురాలు పద్మ, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి.కిరణ్, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్, పీఓడబ్ల్యూ నగర కార్యదర్శి వరలక్ష్మి, దేవ మని, శ్యామల, పీడీఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శులు అనిల్, ప్రవీణ్, రాకేష్, కావ్య, తిరుపతి, శ్రీనివాస్, లత, భారతి, బాబాన్న, డి.వి.వి





సత్యనారాయణ, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

జూబ్లీహిల్స్ : పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని జూబ్లీహిల్స్ జోన్ రహమత్ నగర్ డివిజన్, ఎస్పిఆర్ హిల్స్ లో సీఐటీయూ జోన్ శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి సీఐటీయూ హైదరాబాద్ జిల్లా నగర నాయకురాలు కామ్రేడ్ వాణి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పై పెంచిన ధరను వెంటనే తగ్గించాలని లేని యెడల పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ సమన్వయ నాయకురాలు సమా ధానం, సువర్ణ, ఆదిలక్ష్మి, పార్వతమ్మ బుజ్జమ్మ, స్వప్న మాధ వి, తబిత ,శారద, లావణ్య ,జానకి, నాయకులు బి దేవదాస్, ఏ ఆర్ నరసింహ, బి బాలయ్య ,టీ భాగ్యరాజ్ ,రూపేష్ ,తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ సికింద్రాబాద్ మహాసభలను జయప్రదం చేయాలని ర్యాలీ

నవతెలంగాణ-ఓయూ

ఈ నెల 12న లాలాపేట్ లో జరిగే సీపీఐ సికింద్రాబాద్ 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. వారాసిగూడ చౌరస్తాలో ఆదివారం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ స్టాలిన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రారంభమైన బైక్ ర్యాలీ వారాసిగూడ చౌరస్తా, సీతాఫల్మండి, తార్నాక, లాలాపేట్, శాంతినగర్, తుకారం గేట్, మీదిగా తిరిగి అడ్డగుట్టలో ముగించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ. వచ్చేది అచ్చేదిన్ అంటూ అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రజలకు నిత్యావసరల ధరలు పెంచుతూ సామాన్య ప్రజలు బతుకులను మరింత భారం చేస్తున్నదన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గం సమస్యలకు కేరాఫ్‌గా మారిందని... నియోజక వర్గంలో తీవ్రమైన మంచినీటి సమస్య, డ్రయినేజీ సమస్య, విపరీతమైన దోమల బెడద ఉందని.. కనీస మౌలిక వసతులు లేక ఇక్కడి ప్రజలు నిత్యం అవస్థలు పడతున్నారని తెలిపారు. అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించినప్పటికీ పాలకులు స్పందించకుండా తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇలాంటి తరుణంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో పార్టీని పునర్నిర్మాణం చేసుకొని భవిష్యత్తులో ప్రజా సమస్యల పైన బలమైన పోరాటాలు నిర్మించడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయని తెలిపారు. మహాసభల జయప్రదానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఐ సికింద్రాబాద్ కన్వీనర్ కాంపల్లి శ్రీనివాస్, ఎండి ఉమర్ఖాన్, తోకల సోమయ్య, పాకాల యాదగిరి, మహమ్మద్ యూసుఫ్, ఎస్ కె. లతీఫ్, గువ్వల మల్లేష్, చారి, ఎస్.కె కాజా, శంకరయ్య, ఖదీర్, రషీద్, లెనిన్, పద్మ నారాయణ, యాదగిరి, అంజి, హనుమంతు, కళ్యాణ్, రామస్వామి, ఎల్లయ్య, జి,యాదగిరి, వినోద్, అంజలి పాల్గొన్నారు.

'ప్రభుత్వమిచ్చే స్టైఫండ్ సద్వినియోగించుకోవాలి'

నవతెలంగాణ-అంబర్‌పేట



విదేశీ విద్యకు వెళ్లే ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ/ఈ బీసీ/బ్రాహ్మణ విద్యార్థులకు చదువుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 లక్షల స్టైఫండ్ మంజూరు చేస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఆదివారం తాజ్ డక్కన్ హొటల్లో సంస్థ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విదేశాలకు వెళ్లే బీసీలకు ఏటా 300 మందికి, మైనారిటీలకు 500 మందికి, బ్రాహ్మణ కులం విద్యార్థులకు 100మందికి ఒక్కొక్కరికి రూ. 20 లక్షలు చొప్పున మంజూరు చేస్తున్నారని తెలిపారు. దాదాపు అన్ని కేటగిరీల విద్యార్థులలో ప్రతీ ఒక్కరికి స్టైఫండ్ వస్తుంది కానీ బీసీలు 2000 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 300 మందికి మాత్రమే వస్తున్నదన్నారు. సంఖ్య పెంచి అర్హులందరికీ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. విదేశీ విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికితెలుగు రాష్ట్రాల నుంచి 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 40 దేశాలలో విదేశీ విద్యకు సంబంధించిన సమాచారాన్ని నిర్వాహకులు తెలిపారు. 180 యూనివర్సిటీలలో ఏయే కోర్సులు ఉన్నాయి... విద్యార్థులకు లభించే విద్యా, బోధన, కోర్స్ వివరాలు, హాస్టల్ వసతి, స్కాలర్షిప్, స్టైఫండ్ వివరాలు తెలిపారు. అలాగే కోర్స్ పూర్తిచేసి తర్వాత లభించే విద్యా, ఉద్యోగ అవకాశాల గురించి చెప్పారు. ప్రపంచ దేశాల నుండి విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు.అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, జర్మనీ, న్యూజిలాండ్, గల్ఫ్ దేశాలు, ఆఫ్రికా దేశాలలో వేల సంఖ్యలలో ఉద్యోగాలు లభిస్తున్నాయి. అలాగే లక్ష రూపాయల వేతనాలు ఇస్తునారని వీటిని ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. గుజ్జ కృష్ణ, రామ కృష్ణ, చైర్మెన్ రమేశ్ అరసవెల్లి, జీఎం శేఖర్, నిఖిల్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలి

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-మీర్ పేట్

శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం బంజారా సేవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాల్లో భాగంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మిథుల నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని అందుకే తమ రాష్ట్రంలో గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను



ఎప్పుడూ మరవద్దని తెలిపారు. గిరిజనులకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిన కేసీఆర్‌నుగుర్తు పెట్టుకోవాలని సూచించారు. అనంతరం బంజారా భవన నిర్మాణానికి శంకుస్థాపన మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బంజారా సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
కుకుట్పల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు మరియు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజా సమస్యలపై పోరు .. 33వ రోజు పర్యటన

నవతెలంగాణ-హయత్ నగర్
గత ఎలక్షన్స్లో స్థానిక ఎల్బి నగర్ ఎమ్మెల్యే హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మరుగున పడి ఉన్న సమస్యలను కాలనీ వాసులతో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ రెడ్డి చర్చించారు.
తదనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు రాజకీయ నాయకుల మధ్య సత్సంబంధాలు, అనుబంధాలు ఉన్నప్పుడే కాలనీ అభివృద్ధి పథం లో ముందుకు వెళ్తుంది అయితే ఎల్లప్పుడు రాజకీయ కోణంలోనే కాకుండా వ్యక్తిగతంగా కూడా చూడాలని కాలనీ వాసులతో సూచించారు. అదేవిధంగా డివిజన్ అభివృద్ధి పథం లో నా హస్తం ఖచ్చితంగా ఉంటుంది, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా భావించి అందరికి అండగా ఉంటానని కాలనీవాసులకి హామీ ఇచ్చారు.
ఈ సమస్యలు అన్నింటినీ ఎంపి దృష్టికి తీసుకెళ్లి ఖచ్చితంగా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని వెల్లడించారు.

ప్రజా సమస్యలను గాలికి వదిలి
కార్పొరేట్ల సేవలో మోడీ ప్రభుత్వం

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్

నవతెలంగాణ-సిటీబ్యూరో, కుత్బుల్లాపూర్
ప్రజా సమస్యలను గాలికి వదిలి కార్పొరేట్ల సేవలో మోడీ ప్రభుత్వం ఉందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్లీనం జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండల పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అదానీ, అంబానీల సేవలో మోడీ జపం చేస్తున్నాడని.. కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో మతోన్మాదాన్ని సృష్టిస్తున్నారన్నారు. కోట్లాది రూపాయలు కొద్దిమందికి రాయితీలు ఇచ్చి బ్యాంకులను కొల్లగొడుతున్నారని తెలిపారు. ఈడీ, సీబీఐలను ఉపయోగించి ప్రతిపక్షాలను లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. న్యాయవ్యవస్థను లెక్కచేయడం లేదన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక



విధానాలను అవలంబిస్తున్నదని అన్నారు. 73 రకాల జీవోలను సవరించకుండా పెండింగ్లో పెట్టి కనీస వేతనాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలప్పుడు ప్రజలకు అనేక రకాల వాగ్దానాలు చేసి మోసం చేసిందని అన్నారు. గుడులు గోపురాల పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని వధా చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి సత్యం మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై వెంటనే సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్కు అతి సమీపంలో ఉన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అభివద్ధిలో ఇంకా వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రవి చింతల యాదయ్య, ఏ అశోక్, ఎం.వినోద, జిల్లా కమిటీ సభ్యులు కీలుకానీ లక్ష్మణ్, వరప్రసాద్ వెంకటరామయ్య, జి.శ్రీనివాసులు, సబిత, నరేష్, ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే ఉజ్వల భవిష్యత్

మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ - దుండిగల్
పట్టుదలతో చదివితే విద్యార్థులు ప్రతిభావంతులు అవుతారని వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని సెయింట్ ఆంథోనీ పాఠశాల 23వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మల్లవారపు బాలలత ఐఏఎస్, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఛైర్మెన్ ఎం.లక్ష్మీ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలన్నారు, ప్రతి రోజు తల్లిదండ్రులు వారితో కొంత సమయం గడిపి వారికి సమాజం యొక్క విలువలు, క్రమశిక్షణ, చదువు పట్ల అంకిత భావం పెంపొందించేల కృషి చేయాలన్నారు. అనంతరం బాలలత మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టం తో చదవాలని, పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించాలని, సెల్ఫోన్లకు, టీవీలకు దూరంగా విద్యార్థులను ఉంచాలని కోరారు. సెయింట్ ఆంథోనీ విద్యాసంస్థలు చైర్మెన్ నరిశెట్టి సుందర రాజు మాట్లాడుతూ తమ పాటశాల 2000వ సం.లో ప్రారంభించామని నేటి వరకు సంస్థ ఎదుగుదలలో



విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయులు కృషి మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అనేక మంది విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడ్డారని తెలిపారు. వివిధ రంగాల్లో రాణించిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు.
విద్యార్థుల సంస్కృతి కార్యక్రమంలు అద్భుతంగా అతిధులును తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల కోలాహలంతో పాఠశాల ఆవరణం ఆనందంతో కోలాహలంగా మారింది. పాఠశాల డైరెక్టర్ సుందర రాజు శివాజీ వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల అకాడమీ డైరెక్టర్ నరిశెట్టి సరిత, ప్రిన్సిపాల్ షర్మిల క్రిస్టీ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల కరెస్పాండెంట్స్ పాల్గొన్నారు.

శారీరక శ్రమ వల్ల మానసికోల్లాసం చేకూరుతుంది

శిరీష సత్తుర్ ఏర్పాటు చేసిన పెడల్ ఫ్రైడ్ సైక్లింగ్ ఈవెంట్లో ప్రభుత్వ విప్ గాంధీ

నవతెలంగాణ - కూకట్పల్లి
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి వనం వద్ద రాబోయే మహిళ దినోత్సవం సందర్భంగా, అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తుర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెడల్ ప్రైడ్ మెగా సైక్లింగ్ ఈవెంట్ను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్తో కలిసి, ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించిన సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ, మహిళ దినోత్సవం సందర్భంగా అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తుర్ ఆధ్వర్యంలో నిర్వహించిన, పెడల్ ప్రైడ్ మెగా సైక్లింగ్ ఈవెంట్ ను నిర్వహించడం చాలా అభినదించదగ్గ విషయం అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.
నిర్వాహకులు శిరీష సత్తుర్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని, సమాజ హితం కోరి ఎన్నో మంచి సేవ కార్యక్రమాలు చేపడుతున్నారని, నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో శారీరక శ్రమ ఎంతో అవసరం అని, ఈ సైక్లింగ్ ఈవెంట్ ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తుందనీ, వృద్ధులు, యువత, చిన్న పిల్లలు పాల్గొనడం ఎంతో ఆనందదాయకం



అని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ వహించాలని, శారీరక శ్రమ వలన మానసిక ఉల్లాసం ప్రశాంతత చేకూరుతుందనీ, మారిన జీవన శైలిలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యాయమం చేయాలని, ఈ సైక్లింగ్ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనీ ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ సత్తుర్, ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మారెడ్డి, మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, పోశెట్టిగౌడ్, రాములుగౌడ్, షౌకత్ అలీ మున్నా, సత్యనారాయణ, అవని స్వచ్ఛంద సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సప్తమ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
ఈనెల 8 నుండి 12వ తేదీ ఆదివారం వరకు రంగారెడ్డి నగర్ డివిజన్ ఏ.పీ.హెచ్.బి కాలనీలో గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, నాగదేవత ఆలయ సప్తమ వార్షికోత్సవ వేడుకలు జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మెన్ నాగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో వార్షికోత్సవ పోస్టర్ను దేవాలయ కమిటీ, కాలనీ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ప్రతి సంవత్సరం జరుగుతున్న వార్షికోత్సవాలకు పరిసర ప్రాంతాల నుండి కూడా అత్యధికంగా భక్తులు హాజరవుతారని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలకు కలగకుండా తగిన ఏర్పాటు చేస్తున్నామని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. 11వ తేదీన శనివారం ఉదయం 9:18 నిమిషాలకు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మెన్ పరుచూరి ప్రేమ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి పి.వెంకట సుధాకర్ రావు, కోశాధికారి కే .రమణయ్య ,ఆలయ కమిటీ సభ్యులతోపాటు ఆలయ ప్రధానార్చకులు కే .రవితేజ చార్యులు, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు ఏ.సాయికిరణ్, జీఎం. జయరావు, బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పోపూరి జగన్ మోహన్ రావు,షేక్ శ్రీను బాషా, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో స్త్రీ శక్తి ఎంతో గొప్పది

లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
సమాజంలో స్త్రీ శక్తి ఎంతో గొప్పదని ,స్త్రీ లేనిదే సృష్టి లేదని ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీ లలితా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షులు లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీ లోగల రాజ్యలక్ష్మి ఇండస్ట్రీస్ కార్యాల యంలో ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు .ఈ కార్యక్రమానికి



ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేడు పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో రాణించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. మహిళలు స్వశక్తితో ఎదిగినప్పుడే సమాజంలో ఎంతో గౌరవ వ్యాధులు దక్కుతాయన్నారు. ప్రముఖ సామాజికవేత్తలు, సంఘ సేవకులు, డాక్టర్ రత్నప్రభ, బీసీ సంఘం రాష్ట్ర మహిళ నాయకురాలు మహియా రాజ్ యాదవ్ లు మాట్లాడుతూ విద్య ,ఉద్యోగ ,ఉపాధి ,అవకాశాల్లో తమదైన శైలిలో మహిళలు ముందుకు వస్తు ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ముందుకు సాగాలని సామాజిక సేవాభావాలు అలవర్చుకొని పేదవారికి తోచినంతలో సహాయం చేయాలని సూచించారు. తాము గత కొన్నేళ్లుగా పేద వారికి పలు విధాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో కూడా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్నారు. ఆడది అబల కాదని సబల అని నిరూపించుకోవాలన్నారు. అనంతరం పలు రంగాలలో ప్రతిభ కరిచిన మహిళలకు ప్రగతి ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ ఆరిపుద్దీన్ నేతృత్వంలో శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ ప్రతినిధి కొల్లూరి శ్రీదేవి, వివిధ రంగాల మహిళ ప్రతినిధులు నిర్మల, సుష్మ కుమారి, సారా షేక్ ,శాంతి వికలాంగుల సంఘం అధ్యక్షురాలు భ్రమరాంబిక, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సమీర్, సంఘ సేవకులు ఎం వెంకటేశ్వర్ రెడ్డి,మహిళా కార్మికురాలు వెంకట లక్ష్మి, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

ఫతేనగర్ మాదిగ సంక్షేమ సంఘం ఛైర్మెన్ సతీష్ రానా

నవతెలంగాణ - బాలానగర్
బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాదిగ సంక్షేమ సంఘం చైర్మన్ సతీష్ రానా అన్నారు. మాదిగ సంక్షేమ సంఘం ఫతేనగర్ బృందం ఆధ్వర్యంలో ఆదివారం మాన్యశ్రీ కాన్సీరాం సోదరి స్వర్ణకౌర్ కాన్సిరాం ఫౌండేషన్ చైర్మన్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆమెను కలిసి అనేక విషయాల గూర్చి చర్చించారు. ముఖ్యంగా భారతదేశంలో అత్యంత వెనుక బడినటువంటి బహుజనుల అభివృద్ధి కొరకు దేశవ్యాప్తంగా కృషి చేయాలని మహానుభావులు కాన్సీరాం ఐడియాలజీని అమలు చేసి దేశ ప్రగతికి తోడ్పడాలని కోరారు. రాబోయే రోజుల్లో బహుజనుల రాజ్యాధికారం కోసం అహర్నిశలు కృషిచేసి, ఓటును అమ్ముకోకుండా మన ఓటు మనమే వేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. దేశంలో వెనుకబడిన తరగతుల ప్రజలు బాగుపడాలంటే ఉచిత విద్య వైద్యం అందించాలని పాలక ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని, అత్యంత ఓటు శాతం ఉన్న బడుగు బలహీన వర్గాల వారి



ఓటును వేయించుకుని ఉన్నత వర్గాల్లో ఉన్న బడాబాబులు ఈ దేశాన్ని పాలించడం వల్ల బహుజనులకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ దేశ ప్రగతి దిశగా అడుగులు వేయాలంటే బహుజనుల రాజ్యాధికారం తప్పనిసరి అన్నారు. అందుకు దేశం కోసం త్యాగం చేసిన మహానుభావుల అడుగుజాడల్లో వారి యొక్క ఆలోచనా విధానాన్ని అమలు చేయడంలో ప్రతి ఒక్క దళితబిడ్డ ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాదగిరి, తాడేపల్లి హరిబాబు, చిటకోరు నరేష్, ఎల్లం, ప్రమోద్ మరియు మధు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీరోజు మహిళలను గౌరవించాలి: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - సరూర్నగర్
మహిళా దినోత్సవం నాడు కాకుండా ప్రతిరోజు మహిళలని గౌరవించాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కే పురం డివిజన్ కిన్నెర గ్రాండ్ హోటల్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగ్ ప్రధమ మహిళ ఉప్పల స్వప్న గుప్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ సంబరాల కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడంలో మహిళలది ప్రముఖ పాత్ర అన్నారు. ఆడవాళ్లను గౌరవించడం కుటుంబం నుండే మొదలు కావాలన్నారు.సమాన విద్య అవకాశాలు కల్పిస్తే మహిళలు అని రంగాల్లో రాణిస్తారని తెలిపారు. పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ, జిహెచ్ఎంసి కార్మికులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మహేశ్వరము



నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, స్వప్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుక్కలపై ప్రజల్లో అవగాహన కరపత్రాల పంపిణీ

నవతెలంగాణ-దుండిగల్
కుక్కల బారిన పడకుండా అనుసరించే చర్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ నేతృత్వంలో మహిళ స్వయం సహాయక సంఘాల(మెప్మా) సభ్యులచే ఆదివారం ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వీధి కుక్కల నుండి చిన్నపిల్లలు ఎలా నడుచుకోవాలో అవగాహన కార్యక్రమంను మెప్మా (మహిళా స్వయం సహాయక సంఘాలు) వారి ద్వారా ఇంటి కరపత్రాలు ఇంటికి పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు , మహిళా స్వయం సహాయక సంఘాలు ఏరియా లెవల్ ఫెడరేషన్, టౌన్ లెవల్ ఫెడరేషన్ మహిళా సభ్యులు దుందిగల్ మున్సిపల్ పరిధిలోని ఇంటి ఇంటికి వెళ్లి కుక్కల దగ్గర ఏవిదంగా నడుచుకోవాలో, ఏవిదంగా చేయకోడదో ,వివరించారు ఈ కార్యక్రమంలో మహిళా ఆర్పిలు పాల్గొన్నారు.



శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో ఎమ్మెల్యే

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం రాజీవ్ గాంధీ నగర్ (మెట్టు కాని గూడ) శ్రీ మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. మల్లికార్జున స్వామి వారి జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ , పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమ పథకాల అందజేతలో ముందున్నాం

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్బి
కూకట్పల్లి నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో ముందున్నామని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కేపీహెచ్బి, అల్లాపూర్లో జరిగిన బూత్ స్థాయి కమిటీ సమావేశం లో ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ లు మందడి శ్రీనివాసరావు, సభియ గౌసుద్దీన్లు పాల్గొన్నారు. ఈ సంధ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లా పూర్ డివిజన్ ఒకప్పుడు ఎలా ఉంది ఇపుడు ఎలా ఉందో కళ్ళ ముందు కనపడుతుందన్నారు. మంచి నీళ్ళు, రోడ్లు , విద్యుత్ సదుపాయాలు లేక ప్రజలు అల్లాడి పోయేవారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. అల్లాపూర్ అభివృద్ధికి మారు పేరుగా ఉంది అని అన్నారు. అలాగే కేపీహెచ్బి డివిజన్లో ప్రజలకు అందించే మౌలిక సదుపాయాలు మాత్రమే కాకుండా వేల కోట్ల రూపాయలతో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం, ప్రత్యేక మహిళా పార్కులు, ఓపెన్ జిమ్లు, దేవాలయాలు, ఇండోర్ స్టేడియంలు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఐలయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆహారంపై జాగ్రత్తలు అవసరం

ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దేవిశ్రీ గురూజీ

నవతెలంగాణ- కూకట్పల్లి
సంప్రదాయ ఆహార పద్ధతుల వైపు నగరవాసులు మొగ్గు చూపుతుండటం ఆనందంగా ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దేవిశ్రీ గురూజీ అన్నారు. ఆదివారం నగరంలోని వెంకట్రావ్నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బెస్ట్ వింటేజ్ క్యాటరర్స్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కరోనాకు ముందు చాలా మంది ఆహారం విషయంలో పెద్దగా జాగ్రత్తలు తీసుకునేవారు కాదని, కానీ ప్రస్తుతం ఆహారం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. ఏది పడితే అది తినడం లేదని ఎన్నో రకాలుగా దాన్ని విచారణ చేసి తీసుకుంటున్నారని అన్నారు. పూర్వకాలంలో కంచు పాత్రలు, మట్టి పాత్రల్లో వంట చేసేవారని క్రమక్రమంగా నగరవాసులు ఆ విధానానికి కూడా అలవాటు పడుతున్నారని ఇది మంచి పరిణామమని అన్నారు. నగరవాసులకు కంచు పాత్రల్లో భోజనం పెట్టాలనే ఆలోచన రావడం అభినందనీయమని నిర్వాహకులను ఆయన అభినందించారు. నిర్వాహకులు గాండ్ల రమేష్ కుమార్ మాట్లాడుతూ... దేశంలో ఇప్పటి వరకు ఒక్క కేరళ రాష్ట్రంలో మాత్రమే కంచు పాత్రల్లో కొన్ని చోట్ల వంటలు చేస్తున్నారని కానీ తమ సంస్థ తొలిసారిగా తెలంగాణలో కంచు పాత్రల్లో వండే విధానానికి శ్రీకారం



చుట్టిందని అన్నారు. త్వరలోనే నగర వ్యాప్తంగా మరిన్ని శాఖలు విస్తరించి ఈ విధానాన్ని అందరికీ పరిచయం చేస్తామని అన్నారు. తొలుత 500మందికి వంట చేసే వీలుగా తమిళనాడు నుంచి ప్రత్యేక కంచు పాత్రలను తయారు చేయించామని అతి త్వరలోనే 5 వేల మందికి వండేలా మరిన్ని పాత్రలను తెప్పిస్తామని అన్నారు. సాధారణ పాత్రల్లో వంట చేస్తే 20 శాతం కేలరీలు మాత్రమే ఉంటాయని కంచు పాత్రల్లో వంట చేయడం వల్ల 90 శాతానికి పైగా కేలరీలు ఉంటాయని శాస్త్రీయంగా నిరూపితమైందని తెలిపారు.

భావోద్వేగ.. బైబై



భారత టెన్నిస్ సూపర్‌స్టార్, క్రీడల్లో మహిళా అథ్లెట్ల పతాకధారి, తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ సానియా మీర్జా ఆటకు వీడ్కోలు పలికింది. 20 ఏండ్ల స్వర్ణయుగ కెరీర్‌కు ముగింపు పలుకుతూ కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, సన్నిహితులు, అభిమానుల నడుమ చివరి ఆట ఆడేసింది. ఆరు గ్రాండ్‌స్లామ్స్ టైటిల్ దక్కించుకున్న దిగ్గజం.. మహిళల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో ఎగ్జిబిషన్ మ్యాచ్‌లతో ఆటకు పరిపూర్ణంగా దూరమైంది. టెన్నిస్ దిగ్గజం భావోద్వేగ వీడ్కోలుకు ఎల్బీ టెన్నిస్ స్టేడియం వేదికైంది.

మరో సానియాను తయారు చేస్తా!



కెరీర్ చివరి మ్యాచ్‌ను ఇలా మీ అందరి ముందు ఆడనుండటం ఎంతో సంతోషంగా ఉంది. 20 ఏండ్లు భారత్‌కు ప్రాతినిథ్యం వహించటమే నాకు అతి గొప్ప గౌరవం. ఇంత గొప్పగా వీడ్కోలు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు. ఇంతకంటే మంచి వీడ్కోలు ఉండదు. నా ప్రయాణం ఇక్కడే 2002 జాతీయ క్రీడల పతకంతో మొదలైంది. 2004లో డబ్ల్యూటీఏ హైదరాబాద్ ఓపెన్ టైటిల్ ఇక్కడే సాధించాను. ఎవరో చెప్పినట్టు, నాది ఒక్క చేతి ప్రయాణం. సుదీర్ఘకాలం భారత్‌కు ఆడినందుకు గర్వపడుతున్నాను. నాపై నమ్మకం ఉంచి, ప్రోత్సహించిన తల్లిదండ్రులు ఉండటం నా అదృష్టం. ఆటకు దూరం కాబోతున్నాను. కానీ నేను తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్)తో కలిసి మరో సానియా మీర్జాను తయారు చేసేందుకు కృషి చేస్తాను. నిజానికి మనకు ఒక సానియా కాదు.. ఎంతో మంది సానియాలు కావాలి. అందుకోసం కచ్చితంగా పని చేస్తాను. ఇవి ఆనందబాష్పాలు, మిమ్మల్ని (అభిమానులు) అందరికీ మిస్ అవుతాను. అందరికీ థ్యాంక్యూ

\- సానియా మీర్జా

- ఎగ్జిబిషన్ మ్యాచ్‌తో సానియా వీడ్కోలు
- సానియా నామస్మరణతో మార్మోగిన ఎల్బీ స్టేడియం

తరలివచ్చిన సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు

నవతెలంగాణ-హైదరాబాద్

20 ఏండ్ల కిందట వర్ధమాన క్రీడాకారిణిగా ఎక్కడ తన ప్రయాణం మొదలైందో..తిరుగులేని క్రీడా దిగ్గజంగా అదే చోట ఆటకు వీడ్కోలు పలికింది సానియా మీర్జా. 2002 జాతీయ క్రీడల్లో తొలి పతకం, 2004లో డబ్ల్యూటీఏ తొలి టైటిల్ (హైదరాబాద్ ఓపెన్)ను ఎల్బీ టెన్నిస్ స్టేడియంలోనే అందుకున్న సానియా మీర్జా.. రెండు దశాబ్దాల అనంతరం అదే స్టేడియంలో కెరీర్ చివరి మ్యాచ్ ఆడేసింది. ప్రొఫెషనల్ కెరీర్‌లో తన చిరకాల స్నేహితులతో కలిసి మహిళల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లు ఆడిన సానియా మీర్జా ' మరెంతో మంది సానియా మీర్జాలు తయారు చేస్తాననే' సంకల్పంతో టెన్నిస్ కెరీర్‌ను భావోద్వేగంగా ముగించింది.

వన్నె తగ్గని ఆట

గత నెల దుబాయ్ ఓపెన్‌తో ప్రొఫెషనల్ కెరీర్‌ను ముగించిన సానియా మీర్జా.. కుటుంబ సభ్యులు, అభిమానుల సమక్షంలో చివరగా ఓ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో రాకెట్ పట్టుకుంది. ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్, బెతానిలు జోడీగా.. సానియా మీర్జా, ఇవాన్ డోడిగ్‌లతో పోటీపడ్డాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రియ భాగస్వామి రోహన్ బోపన్నతో కలిసి సానియా మీర్జా అలరించింది. ఇవాన్ డోడిగ్,బెతాని జోడీతో పోటీపడింది. అభిమానుల నడుమ ఆడిన కెరీర్ చివరి రెండు మ్యాచుల్లోనూ సానియా మీర్జా విజయాలు సాధించింది. వీడ్కోలు పలికినా...సానియా మీర్జా ఆటలో పస తగ్గలేదు. తనదైన ట్రేడ్‌మార్క్ ఫోర్‌హ్యాండ్ రిటర్న్‌లు, నెట్ దగ్గర తెలివైన డ్రాప్స్, చురుకైన కదలికలతో సానియా మీర్జా కట్టిపడేసింది.

సానియా నామస్మరణ

ఎల్బీ టెన్నిస్ స్టేడియంలో ఆదివారం మరుపురాని ఘట్టం. హైదరాబాదీ, తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ సానియా మీర్జా వీడ్కోలు ఎగ్జిబిషన్ మ్యాచ్‌కు అభి.మానులు పెద్ద సంఖ్యలో వచ్చారు. సానియా మీర్జా ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో పోటీపడు తుండగా, సానియా మీర్జా మాట్లాడు తుండగా.. స్టేడియం మొత్తం సానియా.. సానియా.. సానియా అంటూ సానియా మీర్జా నామస్మరణతో మార్మోగిపోయింది. సచిన్ టెండూల్కర్ వీడ్కోలు టెస్టులో వాంఖడే కనిపించిన వాతావరణం ఆదివారం సానియా మీర్జా వీడ్కోలు మ్యాచ్ సందర్భంగా ఎల్బీ టెన్నిస్ స్టేడియంలో నెలకొంది. వీడ్కోలు మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు స్టేడియానికి వచ్చిన కొందరు మహిళా అభిమానులు దిగ్గజం యువతకు అందించిన స్ఫూర్తిని గురించి మాట్లాడుతూ.. భావోద్వేగంతో కంటతడి పెట్టడం కనిపించింది.

తరలివచ్చిన ప్రముఖులు

సానియా మీర్జా కెరీర్ చివరి మ్యాచ్‌కు సినీ, క్రీడా, రాజకీయ, వ్యాపార ప్రముఖులు ఆదివారం ఎల్బీ స్టేడియానికి తరలి వచ్చారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజుజు (గతంలో క్రీడా శాఖ మంత్రిగా పని చేశారు), తెలంగాణ రాష్ట్ర మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, వి. శ్రీనివాస్ గౌడ్, శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్, క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్‌లు వీడ్కోలు మ్యాచ్ సందర్భంగా సానియా మీర్జాకు అభినందనలు తెలిపారు. మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో రాకెట్ పట్టి సానియాను ఢీకొట్టి అభిమానులను అలరించాడు. భారత మాజీ కెప్టెన్, సానియా మీర్జా చెల్లెలు ఆనం మీర్జా మామ మహ్మద్ అజహరుద్దీన్, చాముండేశ్వరినాథ్‌లూ వీడ్కోలు మ్యాచ్‌కు హాజరయ్యారు. యువ సినీ నటుడు దుల్కర్ సల్మాన్, బాలీవుడ్ గాయకుడు కూడా ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను వీక్షించారు. సానియా మీర్జా తండ్రి ఇమ్రాన్ మీర్జా, తల్లి నసీమా, చెల్లెలు ఆనం మీర్జా, చెల్లెలు భర్త అసద్‌లు ఎగ్జిబిషన్ మ్యాచ్‌కు హాజరయ్యారు.

ఆమె కెరీర్ స్ఫూర్తిదాయకం

సానియా మీర్జా వీడ్కోలు మ్యాచ్‌కు వచ్చిన కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు.. స్పోర్ట్స్ లెజెండ్‌ను కొనియాడాడు. ' సానియా మీర్జా కెరీర్ స్ఫూర్తిదాయకం. ఆమె కెరీర్ చివరి మ్యాచ్ చూసేందుకు ఇక్కడికి వచ్చాను. స్టేడియానికి తరలి వచ్చిన అభిమానులతో ఆమె యువతలో ఎంత స్ఫూర్తి నింపిందనే విషయం అర్థమవుతుంది. గతంలో క్రీడా మంత్రిగా ఉన్నప్పుడు సానియా మీర్జాతో ఎప్పుడూ మాట్లాడేవాడిని. సానియా మీర్జా సాధించిన విజయాలు, ఘనతలు టెన్నిస్ క్రీడాకారులతో పాటు యావత్ భారత క్రీడా రంగానికే గర్వకారణం' అని కిరణ్ రిజుజు అన్నారు.



రెస్ట్‌దే ఇరానీ కప్



గ్వాలియర్ : యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ (213, 144) 357 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్‌లు నమోదు చేయటంతో ఇరానీ కప్ రెస్ట్ ఆఫ్ ఇండియా సొంతమైంది. 437 పరుగుల రికార్డు లక్ష్య ఛేదనలో మధ్యప్రదేశ్ 198 పరుగులకే కుప్పకూలింది. 238 పరుగుల భారీ తేడాతో మధ్యప్రదేశ్‌పై రెస్ట్ ఆఫ్ ఇండియా ఘన విజయం సాధించింది. ఛేదనలో ఐదో రోజు ఉదయమే మధ్యప్రదేశ్ చేతులెత్తేసింది. 81/2 ఓవర్‌నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్‌కు వచ్చిన మధ్యప్రదేశ్..58.4 ఓవర్లలో 198 పరుగులకే ఆలౌటైంది. రెస్ట్ ఆఫ్ ఇండియా బౌలర్లు సౌరభ్ కుమార్ (3/60), నారంగ్ (2/27), ముఖేశ్ కుమార్ (2/34), సేతు (2/37) సమిష్టిగా రాణించారు. కెప్టెన్ హిమాన్షు మంత్రి (51), హర్ష్ గవ్లీ (48) రాణించినా.. మధ్యప్రదేశ్‌కు ఓటమి తప్పలేదు. రెస్ట్ ఆఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 484 పరుగులు చేయగా.. యశస్వి జైస్వాల్ (213) ద్వి శతకంతో చెలరేగాడు. మధ్యప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 294 పరుగులకే కుప్పకూలింది. యశస్వి జైస్వాల్ (144) మరో శతకంతో రెస్ట్ ఆఫ్ ఇండియా రెండో ఇన్నింగ్స్‌లో 246 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. ఇరానీ కప్‌ను రెస్ట్ ఆఫ్ ఇండియా సొంతం చేసుకుంది.

ఢిల్లీ ధనాధన్



- షెఫాలీ, మెగ్ లానింగ్ అర్థ సెంచరీలు
- బెంగళూర్ 60 పరుగుల తేడాతో గెలుపు

ముంబయి : మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో పరుగుల వరద పారుతోంది. ఆరంభ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 200కు పైగా పరుగులు చేయగా.. రెండో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అదే ప్రదర్శన పునరావృతం చేసింది. షెఫాలీ వర్మ (84, 45 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లు), మెగ్ లానింగ్ (72, 43 బంతుల్లో 14 ఫోర్లు) మెరుపు అర్థ సెంచరీలతో కదం తొక్కగా తొలుత ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 2 వికెట్లకు 223 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. మరిజానె కాప్ (39 నాటౌట్,17 బంతుల్లో 3 ఫోర్లు,3 సిక్స్‌లు), జెమీమా రొడ్రిగస్ (22 నాటౌట్, 15 బంతుల్లో 3 ఫోర్లు) డెత్ ఓవర్లలో దండయాత్ర చేశారు. ఓపెనర్లు షెఫాలీ, లానింగ్ తొలి వికెట్‌కు రికార్డు 162 పరుగులు జోడించారు. ఇక ఛేదనలో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ చతికిల పడింది. 20 ఓవర్లలో 8 వికెట్లకు 163 పరుగులే చేసి 60 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ టారా నోరిస్ (5/29) ఐదు వికెట్ల ప్రదర్శనతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది. బెంగళూర్ బ్యాటర్లలో కెప్టెన్ మంధాన (35), హీథర్ నైట్ (34), మేఘన్ స్కాట్ (30 నాటౌట్), ఎలిసీ పెర్రీ (31) పోరాడినా.. ఫలితం దక్కలేదు.

భిన్న ప్రేమకథ



అభిరామ్, గీతికా తివారీ

దర్శకుడు తేజ దర్శకత్వంలో నిర్మాత సురేష్‌బాబు తనయుడు అభిరామ్ హీరోగా అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అహింస'.

ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ఫస్ట్, టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలోని 'నీతోనే నీతోనే', 'కమ్మగుంటదే' పాటలు చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి.

తాజాగా మేకర్స్ ఈ చిత్ర రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఏప్రిల్ 7న ప్రపంచంగా వ్యాప్తంగా థియేటర్స్‌లో గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సినిమాకు సంబధించిన డిఫరెంట్ యాస్పెక్ట్స్ కనిపిస్తున్నాయి.

అభిరామ్, గీతికా తివారీ, రజత్ బేడీ, సదా, రవి కాలే, కమల్ కామరాజు, మనోజ్ టైగర్, కల్పలత, దేవి ప్రసాద్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: తేజ, నిర్మాత: పి కిరణ్, సంగీతం: ఆర్పీ పట్నాయక్, డీవోపీ : సమీర్ రెడ్డి, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, డైలాగ్స్: అనిల్ అచ్చుగట్ల, సాహిత్యం: చంద్రబోస్, ఆర్ట్: సుప్రియ, యాక్షన్ డైరెక్టర్: బీవి రమణ, ఫైట్స్: రియల్ సతీష్, కొరియోగ్రఫీ: శంకర్.

కబ్జ కోసం.. గ్యాంగ్ వార్



ఉపేంద్ర, సుదీప్

బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్, రియల్ స్టార్ ఉపేంద్ర పాన్ ఇండియా మూవీ 'కబ్జ' ట్రైలర్‌ను శనివారం విడుదల చేశారు. తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ట్రైలర్‌ని అమితాబ్ రిలీజ్ చేసి, సినిమా చాలా పెద్ద సక్సెస్ కావాలని చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు.

పాన్ ఇండియా మూవీగా 'కబ్జ' కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈనెల 17న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. ఆర్.చంద్రు దర్శక నిర్మాణంలో సిద్దేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ఆనంద్ మోషన్ పిక్చర్స్, ఇన్‌వెనియో ఆరిజన్ బ్యానర్స్‌పై ఈ చిత్రం రూపొందింది. దీన్ని తెలుగులో నిర్మాత ఎస్.సుధాకర్ రెడ్డి సమర్పకుడిగా, హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎన్ సినిమాస్ పతాకాలపై రిలీజ్ చేస్తున్నారు.

'బిగ్ బీ అమితాబ్ బచ్చన్, 'కబ్జ' ట్రైలర్‌ను చూసి ఇంప్రెస్ అయిపోయారు. సినిమా డైరెక్టర్ చంద్రుని కలవానుకుంటున్నానని ఆయన అన్నారు. దీంతో దర్శకుడు ఆర్.చంద్రు ముంబై వెళ్లి అమితాబ్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఐదు భాషల్లో 'కబ్జ' ట్రైలర్‌ను అమితాబ్ బచ్చన్ రిలీజ్ చేసి మేకింగ్ గురించి అప్రిషియేట్ చేశారు. అన్ని భాషల నుంచి 'కబ్జ' ట్రైలర్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తుంది. ఆనంద్ ఆడియో వారి యూ ట్యూబ్ చానెల్‌లో కబ్జ ట్రైలర్‌ను చూడొచ్చు. 'కబ్జ' మల్టీస్టారర్ మూవీ. ఉప్రేంద్ర, సుదీప్, శివ రాజ్‌కుమార్ నటించారు. 1960 కాలంలో జరిగిన అండర్ వరల్డ్ కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇందులో ఉపేంద్ర గ్యాంగ్‌స్టర్ పాత్రలో నటించారు. ఈనెల 17న పునీత్ రాజ్ కుమార్ జయంతి సంద్భంగా ఈ సినిమా రిలీజ్ అవుతుంది' అని చిత్ర యూనిట్ తెలిపింది.

నవచిత్రం

కృష్ణ తత్వాన్ని అద్భుతంగా చెప్పిన సినిమా



మంగ్లీ

'పేపర్ బాయ్' ఫేమ్ జయశంకర్ దర్శకత్వంలో రూపొందిన కొత్త సినిమా 'అరి'. మై నేమ్ ఈజ్ నో బడీ అనేది ఉపశీర్షిక. ఆర్ వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారంరెడ్డి నిర్మిస్తున్న సినిమా ఇది.

అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, సుమన్, ఆమని, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా కోసం తాజాగా మంగ్లీ పాడిన తొలి పాటను విడుదల చేశారు. కాసర్ల శ్యామ్ రాసిన ఈ గీతాన్ని అనూప్ రూబెన్స్ స్వరపరిచారు. ఈ పాట శ్రీ కృష్ణుడుపై సాగే అద్భుతమైన మెలోడీగా ఆకట్టుకుంటోంది. ఈ గీతాన్ని తెలంగాణలోని మొదటి హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్ ప్రెసిడెంట్ శ్రీ సత్య గౌరవ్ చంద్రదాస్ చేతుల మీదుగా విడుదల చేశారు.

'ఈ చిత్రంలో శ్రీ కృష్ణ తత్వాన్ని చిన్న చిన్న పదాలతో చెప్పే అద్భుతమైన అవకాశం వచ్చింది. ఈ అవకాశం నాకు దేవుడే ఇచ్చాడు అని భావిస్తున్నాను. లక్ష్మీ నరసింహ స్వామి మా ఇలవేల్పు. ఆ దేవుని సమక్షంలో ఈ పాట విడుదల చేయడం దైవ సంకల్పంగా భావిస్తున్నాను. కృష్ణతత్వాన్ని చిన్న చిన్న పదాల్లో చెప్పే అవకాశం నాకు ఇచ్చిన మా దర్శక, నిర్మాతలకు, ఇస్కాన్ టెంపుల్ వారికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. ఈ పాటలో అనేక పద ప్రయోగాలు చేశాను. అలాంటి ఈ పాట మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని గీత రచయిత కాసర్ల శ్యామ్ చెప్పారు.

నిర్మాత శేషు మారంరెడ్డి మాట్లాడుతూ, 'ఈ పాటను శ్యామ్ చాలా గొప్పగా రాశారు. మంగ్లీ గాత్రంలో మరింత అందంగా వినిపిస్తోంది. అనూప్ రూబెన్స్ బాగా కంపోజ్ చేశారు. ఇప్పటికే యూ ట్యూబ్‌లో వైరల్ అవుతోందీ పాట. ఈ పాటే కాదు సినిమా కూడా చాలా బావుంటుంది. డైలాగ్స్, స్క్రీన్ ప్లే దర్శకుడు జయశంకర్ చాలా బాగా రాసుకున్నారు' అని తెలిపారు.

దర్శకుడు జయశంకర్ మాట్లాడుతూ.. 'కథ ప్రకారం కృష్ణుడు గురించి అందరికీ అర్థమయ్యేలా ఓ పాట కావాలని శ్యామ్ వద్దకు వెళ్లాను. ఆయన కేవలం ఒక్క వారంలోనే కృష్ణుడి ఫిలాసఫీని, గీత తత్వాన్ని అందరికీ అర్థమయ్యేలా అద్భుతంగా రాసి ఇచ్చారు. ఈ పాట ద్వారా ఓ మంచి ఫిలాసఫీని చెప్పాం. మీ అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని చెప్పారు.

'ఇందులో నేనొక మంచి పాత్ర చేశాను. కృష్ణతత్వాన్ని అద్భుతంగా చెప్పారు' అని నటుడు సాయికుమార్ చెప్పారు.

'మా' సభ్యులకు ఉచిత హెల్త్ చెకప్



మాదాల రవి, గురునాథరెడ్డి, మంచు విష్ణు

కాంటినెంటల్ హాస్పిటల్స్ సహాయంతో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) సభ్యులందరికి పూర్తి మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మా అధ్యక్షుడు విష్ణు మంచు, వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి, ట్రెజరర్ శివ బాలాజీ కాంటినెంటల్ హాస్పిటల్స్ చైర్మన్ గురునాథ రెడ్డికి, రఘునాథ రెడ్డికి, హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మా ప్రెసిడెంట్ విష్ణు మంచు మాట్లాడుతూ, 'జనరల్‌గా మాస్టర్ హెల్త్ చెకప్‌కి పదివేలు అవుతుంది. కానీ కాంటినెంటల్ హాస్పిటల్స్ మాకు ఉచితంగా చేస్తున్నారు. అంతేకాదు వాళ్ళు మాకు ఉత్తమ సేవలు అందిస్తున్నారు. కాంటినెంటల్ హాస్పిటల్స్ 'మా' అసోసియేషన్ సభ్యులందరికి ఇలాంటి సర్వీస్ చేస్తున్నందుకు చాలా సంతోషం' అని తెలిపారు. 'ఆదివారం 400 సభ్యులకు మాస్టర్ హెల్త్ చెకప్ చేశారు. ఇది 'మా' చేసిన మూడవ హెల్త్ చెకప్. అలాగే 'మా' సభ్యులందరికి 3 లక్షల విలువ చేసే హెల్త్ భీమాని ఉచితంగా అందిస్తున్నాం' అని 'మా' వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి అన్నారు. కాంటినెంటల్ హాస్పిటల్స్ చైర్మన్ గురునాథ రెడ్డి మాట్లాడుతూ, ' ఆరోగ్యమే మహా భాగ్యం. మనిషికి ఆరోగ్యం సరిగా లేకపోతే వాళ్ళు ఏమి చేయలేరు. మా హాస్పిటల్‌లో ఆరోగ్య సంరక్షణ నిజాయితీగా జరుగుతుంది. భారత దేశంలోనే కాంటినెంటల్ హాస్పిటల్స్ సురక్షితమైన హాస్పిటల్ గా బిరుదు పొందింది' అని తెలిపారు.

మహిళా సమస్యల నేపథ్యంలో..



నోయల్, దొంతు రమేష్, భానుశ్రీ

ప్రపంచంలో అన్ని వస్తువులు ఈఎంఐలలో దొరుకుతాయి. అలాగే అమ్మాయి కూడా ఈఎంఐలో దొరికితే ఎలా ఉంటుంది అనేదే మా "ఈఎంఐ ఈ అమ్మాయి ".

దొంతు బుచ్చయ్య, బమ్మిడి సంగీత సమర్పణలో శ్రీ అవదూత వెంకయ్య స్వామి ప్రొడక్షన్స్ పతాకంపై నోయల్ సీన్, భానుశ్రీ జంటగా దొంతు రమేష్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ డి. రమేష్ గౌడ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 10న విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సమర్పకులు దొంతు బుచ్చయ్య మాట్లాడుతూ, 'వివిధ దశల్లో అమ్మాయిలు ఎదుర్కొనే రకరకాల సమస్యలను కథాంశంగా తీసుకొని రూపొందించిన చిత్రమిది' అని తెలిపారు. 'మా సినిమా విడుదలకు ఈస్ట్ వెస్ట్ రాజీవ్, బుర్రా ప్రశాంత్ గౌడ్ సపోర్ట్ చేస్తున్నారు' అని దర్శకుడు దొంతు రమేష్ చెప్పారు.

కాపీ కొట్టారంటే ఎలా?



వేణు ఎల్దండి

'బలగం' సినిమా కథ నాదంటూ జర్నలిస్ట్ గడ్డం సతీష్ మీడియా ముందు ఆరోపణలు చేశారు.

ఈ వ్యవహారంపై చిత్ర దర్శకుడు వేణు ఎల్దండి మాట్లాడుతూ,'కాకులు ముట్టటం అనేది నేనేమీ కొత్తగా చెప్పలేదు. నిజం చెప్పాలంటే బలగం సినిమా కథ కాదు.. మన తెలుగు వారి జీవితాల్లో జరిగే మూమెంట్స్. మన జీవితాల్లో జరిగే ఘటనలే ఇవి. నేను సతీష్ రాసిన 'పచ్చికి' కథ చదివాను. ఆయన కథలో పర్యావరణం అనే పాయింట్‌ను టచ్ చేశారు. దానికి, మా సినిమాకి సంబంధం లేదు. ఇది తెలంగాణ సాంప్రదాయం. ఇది చరిత్ర మనకు ఇచ్చింది. ఎవరి సొత్తు కాదు. ఒక్కొక్కరికీ ఒక్కో అనుభవం ఉంటుంది. అలాంటి వాటిని ఇది నాదని అంటే ఎలా?, చావులపై భారతీయ సినిమాల్లో చాలా సినిమాలు వచ్చాయి. కాపీ కొట్టారంటే ఎలా?, నా సినిమా కథను, సతీష్ రాసిన కథను చదివి మాట్లాడండి. రైటర్ అసోసియేషన్‌కి వెళ్లి చర్చించండి. ఈ రెండింటిని చూసి, నాది తప్పు ఉందని వాళ్లు చెబితే, దానికి వాళ్ళు ఏం చెబితే అది చేస్తాను. అంతేతప్ప చిల్లర పబ్లిసిటీ కోసం ఇలా చేయటం కరెక్ట్ కాదు. ఈ కథ రాసింది నేను. మీకు ఏదైనా ఇబ్బంది ఉంటే నాతో మాట్లాడండి. నిర్మాత దిల్ రాజుని అబాసు పాలు చేయవద్దు. రైటర్స్ అసోసియేషన్ నాకు తప్పకుండా న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాను' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.